VISALAANDHRA, VIJAYAWADA 4 Phone 396 — మే డే ప్రత్యేక సంచికతోసహా * * * Regd No H 203

నేటినుండి బ్రాంచి ప్రాంగణం:
ఏలూరురోడ్డు, జిన్నాలైబ్రరీవద్ద
అరుణా స్టుడియో
1-5-65 నుండి 16-5-65 వరకు తగ్గింపురేట్లు
ప్రో॥ గరేరామారావు.

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 29 | విజయవాడ • 1-5-1965 శనివారం | 8 పేజీలు 13 పై

హోటల్ అజంతా
(అందాం ఆంధ్రరాజధాని హైద్రాబాద్ నడిబొడ్డల కోఠీసెంటరులో ఇండియన్ బ్యాంకుపైన)
పరిశుభ్రమైన మాంసాహార, శాఖాహారశాల
ఇంటిని మరపించే రుచి శుచి
ఫామిలీలకు పార్టీలకు ప్రత్యేక వసతులు ఫోన్: 46997
ప్రొప్రయిటరు: అట్లూరి నారాయణప్రసాద్ చెరుకూరి లక్ష్మయ్యచౌదరి

'పార్లమెంటు తీర్మానానికి విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించదు'

కచ్ ప్రాంతంలో కాల్పుల విరమణ ప్రయత్నాలపై లోక్ సభలో ప్రధాని శాస్త్రి ప్రకటన

ఈ ప్రయత్నం జరుపుతున్నది ప్రధానంగా బ్రిటన్ అనీ, వివరాలు వెల్లడిచేయడం తగదని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

కచ్-సింధ్ సరిహద్దువద్ద యుద్ధ విరమణ విషయంలో గత బుధవారం తాను చెప్పిన దానికి, సభ ఆమోదించిన తీర్మానానికి విరుద్ధ మయిన ప్రతిపాదనను దేనినీ ప్రభుత్వం ఆమోదించదని ప్రధాని శాస్త్రి నేడు లోక్‌సభలో స్పష్టం చేసారు.

తన మొదటి వైఖరిని విడనాడి, యథాతథస్థితి ప్రాతిపదికపై యుద్ధ విరమణకు సంప్రతింపులకు పాకిస్తాన్ సమ్మతించకపోతే భారతదేశం సాధ్యమయినంత గట్టిగాను శక్తివంతంగానూ వ్యవహరించక తప్పదని గత బుధవారం ప్రధాని శాస్త్రి లోకసభలో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

"కచ్ — సింధ్ సరిహద్దులో పాకిస్తాన్ జరుపుతున్నది, తగ్గుమైన దురాక్రమణ అని" ఆయన ఆ ప్రకటనలో తెల్పారు.

బుధవారం శాస్త్రిచేసిన ప్రకటనలో ఇంకా యిలా వుంది:

"కొన్ని మిత్ర రాజ్యాలు మనం పోరాట విరమణకు సమ్మతించాలని కోరుతున్నాయి. వాటి సలహాను పాటించడానికి మనంసిద్ధమే, అయితే యితర విధాల సంతృప్తిపరిచే అవకాశం కూడా మనం సిద్ధంగా వుండాలి.

మన దేశ ప్రాదేశిక సమగ్రతకు ఎదురైన ఈ సవాలును స్వీకరించేందుకు మనం ఎంతటి త్యాగాలు కయినా వెనుకాడబోము" పాకిస్తాన్ సరిహద్దు కేవలం 6 - 8 మైళ్ళవరకు మనదూరాగంలోకి తొరబడి వచ్చి ఈదాడులు జరిపింది.

పాకిస్తాన్ హేతువాదానికి కట్టుబాటుకత దురాక్రమణ తర్వాత కూడ సాగితే మన సైన్యం అవసరమైతే అవధులుగా వ్యవహరించడం తప్పనిసరి."

శాస్త్రి నేడు లోకసభలో చేసిన ప్రకటనలో యింకా ఇలా వుంది.

యుద్ధ విరమణ విషయమై ప్రధానమైన ప్రతిపాదన, బ్రిటిష్ ప్రధాని విల్సన్‌నుండి వచ్చింది. అయిన భారత ప్రభుత్వానికి ఈ విషయమై సందేశం పంపడంలోపాటు, పాకిస్తాన్‌కుకూడా అదేమాట సందేశాన్ని పంపారు.

కచ్ సరిహద్దులో పోరాటవిరమణకై కొన్ని మిత్రదేశాలు ప్రయత్నిస్తున్నాయని నేడు గత బుధవారం చెప్పిన మాటలు స్థానికం వుండేవుంటాయి.

బ్రిటన్‌కు, భారత, పాకిస్తాన్‌లకు మధ్య ఈవిషయమై సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బ్రిటిష్ ప్రతిపాదన వివరాలను వెల్లడించడం సంచితమౌతుంది. అయితే సభవారికి ఈ సందర్భంలో నేనొక హామీ యివ్వగలను. "గత బుధవారం నేను చేసిన ప్రకటనకు, సభ ఆమోదించిన తీర్మానానికి విరుద్ధమయిన ప్రతిపాదనను దేనినీ

(మిగతా 7 వ పేజీలో)

సెలవు

మే 1 వ తేదీన మా కార్యాలయానికి సెలవు. మే 2 వ తేదీన వెలువడే ఆదివారం సంచికను 'మే దినోత్సవ' సంచికగా నేడే వెలువరిస్తున్నాము.

పునర్దర్శనం మే 3 వ తేదీన.

మేనేజర్:
'విశాలాంధ్ర'

అమెరికా నిరసన వార్త అబద్ధం

కరాచీ ఖండన

కరాచీ, ఏప్రిల్ 30

కచ్ సరిహద్దు పోరాటంలో అమెరికన్ ఆయుధాలను, టాంకులను వినియోగించినందుకు పాకిస్తాన్‌కు అమెరికా విదేశాంగ శాఖ నిరసన తెలిపిందని భారత దేశ పత్రికలు కొన్నింటిలో వచ్చిన వార్త "పూర్తిగా అబద్ధమనీ" పాకిస్తాన్ ప్రభుత్వ వర్గాలు నేడు ఖండించాయి.

అమెరికా ప్రభుత్వం ఈ విషయమైనిరసన మంపినట్లు తమ కసలు తెలియదని ఈ వర్గాల వారన్నారు.

కచ్‌ప్రాంతంలో భారతీయ సైనికుల నుండి ప్రోద్బలం చేసుకున్న ఆయుధాలంటూ, పాకిస్తాన్ కొన్ని ఫోటోలను విడుదల చేసింది.

ఈ ఆయుధాలపై గల గుర్తులు అమెరికా సైనిక సహాయం క్రింద అందే ఆయుధాలపై ఉండే గుర్తులు ఒకటిగానే గలవని పాకిస్తాన్ ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, కార్యవర్గ,సమావేశాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 30

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం మేనెల 24 నుండి 28 వరకు, కార్యవర్గ సమావేశం మే 22, 23 తేదీలలోను జరుగుతాయి. పై తేదీలు దృష్టిలో ఉంచుకొని సమితి కార్యవర్గ సభ్యులు తమ కార్యక్రమాలను నిర్ణయించుకోవలసి ఉంటుందనీ సమావేశ స్థలం తరువాత తెలియజేస్తామనీ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం ప్రకటించింది

కంజర్ వద్ద పాక్ వెనక్కు తగ్గుతుందా?

కరాచీ, ఏప్రిల్ 29

కంజర్‌కోట వద్ద (కచ్ సరిహద్దు రంగంలో) పాకిస్తాన్ ఆక్రమించుకున్న భూభాగాన్ని ఖాళీ చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు దౌత్యవర్గాలద్వారా విశ్వసనీయంగా తెలుస్తోంది.

కచ్ పరిస్థితిపై పాక్ మంత్రి వర్గం నేటి సమావేశంలో చర్చలు జరిపింది.

బ్రిటిష్ ప్రధాని విల్సన్‌వద్దనుండి సందేశంతో పాకిస్తాన్‌లోని బ్రిటిష్ హైకమిషనర్ నేడు పాకిస్తాన్ రాజధానికి చేరాడు.

కచ్ ప్రాంతంలో పోరాటాన్ని విరమింపజేయవలసిందిగా మిత్ర దేశాలనుండి విజ్ఞప్తులు వచ్చాయని, ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే మొదటి నుంచీ తాము కోరుతున్నామని, గౌరవ ప్రదమయిన షరతులపై సంప్రదింపులకు సిద్ధమనేని పాకిస్తాన్ తన మిత్రులకు తెల్పిందని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు.

కచ్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే బ్రిటిష్ ప్రతిపాదనపై భారత పాకిస్తాన్ దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయని బ్రిటిష్ ప్రభుత్వాధికారులు నేడు లండన్‌లో తెలిపారు.

బ్రిటిష్ ప్రతిపాదనలకు భారత ప్రభుత్వం సుముఖంగానే ఉన్నదని వార్తా సంస్థలు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించడానికి కామన్‌వెల్త్ సంబంధాల కార్యాలయం ప్రతినిధి నిరాకరించాడు.

"సంప్రదింపులు జరుగుతున్నాయి. వివరాలు రహస్యమైనవి" అని ఆయన అన్నారు.



కచ్ సరిహద్దుపై దాడిలో పాక్ సేనలు వినియోగించిన అమెరికన్ టాంకులు

"జాతిమత భేదం లేకుండా ప్రజలందరూ ఏకం కండి"

పాక్ దురాక్రమణదారులను తిప్పికొట్టడానికి కమ్యూనిస్టుపార్టి

ఛైర్మన్ శ్రీ డాంగే ఉద్బోధ

దర్భాంగా, ఏప్రిల్ 30

భారత భూభాగం నుండి పాకిస్తానీయులను తరిమివేయడానికి హిందువులు, ముస్లిములు, ఇతర అన్నిజాతులవారు ఐక్యంగానాలని భారత కమ్యూనిస్టుపార్టి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడిక్కడ పిలుపునిచ్చారు. భారతదేశం అమెరికా ఆయుధాలమీదనే ఆధారపడి ఉండకుండా, దురాక్రమణ దారులను పారద్రోలడానికి యితర మిత్రదేశాల నుండి ఆయుధాలను సంపాదించాలనీ ఆయన అన్నారు.

బీహారులోని కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ డాంగే పై విధంగా అన్నారు.

ఉత్తర వియత్నామ్ పైనికులకు సహాయార్థంగా భారతదేశంలోని ఒక్కొక్క ట్రేడ్ యూనియన్ నుండి 10 మంది వాలంటీర్లను పంపడానికి అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నిర్ణయించిందని తెలిపారు.

మన దేశంలో సోవియట్‌మీద ఆధారపడి సహకారాన్ని నిర్మించడానికి పార్టీ [illegible] సభ్యులందరి శ్రీ డాంగే ఉద్బోధించారు.

బహిరంగసభకు బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కార్యానందశర్మ అధ్యక్షత వహించారు.

కచ్ ఘర్షణలకు పాక్ చర్యలే కారణం

సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' ఖండన

మాస్కో, ఏప్రిల్ 29

"వివాదగ్రస్త ప్రాంతమని" చెబుతూ అదే ప్రాంతానికి పాకిస్తాన్ తన సైన్యాలను పంపటంవల్లనే కచ్ సరిహద్దు ఘర్షణలు ప్రారంభమయిం[illegible] సోవియట్ ప్రభుత్వ [illegible] ఇజ్వెస్తియా [illegible]

ఈ ఘర్షణ వెనుకగల గాఢ సంగతిని సోవియట్ పత్రికలు ప్రచురించాయి. పాకిస్తాన్ వాదనను భారత వాదనమూడా పేర్కొన్నాయి. పెంటో, సీటో కూటమి సభ్య దేశమయిన పాకిస్తాన్ అమెరికా టాంకుల్ని ఉపయోగిస్తున్నదని ఇజ్వెస్తియా తెలిపింది.

శాంతి ఎరిసిరుతున్న ప్రాంతంలో ఈ ఘర్షణ ప్రారంభం కావటంవల్ల సోవియట్ ప్రభుత్వ వర్గాలు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

పశ్చిమ రాజ్యాల జోక్యం లేకుండా ఉభయ దేశాలు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోగలవనే ఆశాభావాన్ని దాదు వ్యక్తపరుస్తున్నారు.

ఇటువంటి పరిణామ వియత్నాంలో అమెరికా దురాక్రమణదర్యాప్తుండి వ్రసంద దృష్టిని ప్రక్కకు మళ్ళించడానికి దోహదం చేస్తాయని ఇజ్వెస్తియా వ్యాఖ్యానించింది.

మాస్కోలోని భారత రాయబారి కార్యాలయం కచ్ పరిణామ పూర్వాపరాలను సోవియట్ ప్రభుత్వానికి వివరంగా తెలిపింది.

పాకిస్తాన్ దాడి విషయమై భారత ప్రధాని శాస్త్రి చేసిన ప్రకటనల తాలూకు సోవియట్ పత్రికలు విరివిగా ప్రచురించాయి. అయూబ్ ప్రకటననుకూడా క్లుప్తంగా యిచ్చాయి.

ఈ పరిణామ ఆధారంగా తీసుకొని లాభం పొందటానికి పశ్చిమరాజ్యాలు ప్రయత్నిస్తున్నాయని ఇజ్వెస్తియా ఖండించింది.

ఈ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపటానికి బ్రిటన్ ప్రయత్నాలు ప్రారంభించిందనే భారత ఎత్తికల వార్తలను ఇజ్వెస్తియా ప్రస్తావించి, "ఈ మధ్యవర్తిత్వంవల్ల వనగూడే సత్ఫలితం ఏమిటో, భరతఖండ, భారత - పాకిస్తాన్ దేశాలుగా విభజన జరిగినవాటి బ్రిటన్ పాత్రను గుర్తుకు తెచ్చుకుంటే దాదు, భారత - పాకిస్తాన్ దేశాల మధ్య వివదాలు వేసిందే బ్రిటన్ అన్న సంగతి మరువలేని విషయం."

ఇజ్వెస్తియా ఇంకా ఇలా వ్రాసింది.

"బెర్‌బెట్ వద్దగల 20 మైళ్ళ పెడబ్రగల టూలాగాన్నికను సాయుధ బలాలు ఆక్రమించుకున్నాయని పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రకటించాడు.

వివాదగ్రస్త ప్రాంతమనే విషయాన్నిరుజువు చేయడానికి అవసరమయినంత మేరకు ఈ ఆక్రమణ జరుగుతుందని ఆ ప్రతినిధి అన్నాడు.

పాక్ దళాల దాడిని భారత సైనికులు ప్రతిఘటించారు. బెర్‌బెట్ గస్తీ కేంద్రందగ్గర తీవ్ర పోరాటం జరిగింది. ఈ స్థావరం భారత-పాక్ సరిహద్దు ప్రాంతంలోని భారత భూభాగంలో సరిహద్దు కేవలం 6 మైళ్ళ దూరంలో వుంది.

పాకిస్తాన్ టాంకులను అరికట్టిన భారత సైనికులు ధ్వంసంచేశారని భారత రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

డొమినికన్ రిపబ్లిక్‌లో అమెరికా సైనికుల కాల్పులు: సంఘర్షణల్లో 400 మృతి 1200 మందికి గాయాలు

వాషింగ్టన్ ఏప్రిల్ 29

డొమినికన్ రిపబ్లిక్ రాజధాని నగరమైన సాంటో డొమినిగోలో అమెరికా నౌకా సైనికులు కాల్పులు ప్రారంభించారు. అమెరికా దౌత్య కార్యాలయంపై విప్లవకారులు దాడిచేయగా తమ నావికాసైన్యం కాల్పులు ప్రారంభించిందంటూ అమెరికా ప్రభుత్వం ప్రకటన కావించింది.

డొమినికన్ రిపబ్లిక్‌లో తమ నావికా సైన్యం ప్రవేశించిందని, అమెరికా ప్రభుత్వం అధికారయుతంగా భద్రతా సంఘానికి తెలియజేసింది.

డొమినికన్ రిపబ్లిక్‌లోని అమెరికన్లను రక్షించేందుకు నావికా సైన్యం తరలించాలని అధ్యక్షుడు జాన్సన్ తత్త్వ విద్వారని బారాసలో అమెరికా శాశ్వత ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ భద్రతా సంఘానికి లేఖ ద్వారా తెలియజేశారు.

తీవ్ర పోరాటం

ప్రభుత్వ అనుయాయులు, తిరుగుబాటు దారుల మధ్య నేటికాలి పొద్దుపోయేవరకు తీవ్రపోరాటం కొనసాగుతూనే వుందని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు.

ఇంతవరకు దాదాపు 1400 మంది అమెరికన్, స్పెయిన్, జర్మన్, ఇటాలియన్ జాతీయులను అమెరికా నౌకలు సురక్షిత ప్రదేశాలకు చేర్చాయని ఆయన అన్నారు.

ఈ తిరుగుబాటులో కాస్ట్రో అనుకూల సంస్థ, రెండు పక్షాల కమ్యూనిస్టులు పాల్గొంటున్నారని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. అయితే ఈ తిరుగుబాటుకు వారు నాయకత్వం వహిస్తున్నారా, లేదా అనేది ఇంకా తేలలేదని ఆయన అన్నారు.

400 మంది మృతి 1200 మందికి గాయాలు

ప్రభుత్వ అనుకూలుర, తిరుగుబాటు దార్ల మధ్య జరిగిన ఘర్షణల ఫలితంగా దాదాపు 400 మంది చనిపోయారనీ, 1200 మంది గాయపడ్డారని అమెరికా ప్రభుత్వ ప్రతినిధే ఒక ప్రకటన కావించాడు.

గత 5 రోజులనుండి పడమటిప్రాంతాలలో తిరుగుబాటు దార్లు సాయుధులై తిరుగుబాటు చేస్తున్నారు.

(మిగతా 2 వ పేజీలో)

'దేశాన్ని రక్షించుకోవడంలో మేము ఎవరికి తీసిపోము'

శ్రీ నంబూద్రిపాద్ స్పష్టీకరణ

త్రిచూర్, ఏప్రిల్ 29

"దేశాన్ని రక్షించడంలో తమపార్టి ఎవరికి తీసిపోదనీ పాకిస్తాన్ జరుపుతున్న అతిక్రమణలు దేశంలోని ప్రజలందరినీ కలవరపరుస్తున్నాయనీ మన దేశంపై పాకిస్తాన్‌గాని, చైనాగాని ఏ యితర దేశంగాని దాడి జరిపినా తాము నిలదీయగలమ"నీ సోషలిస్టు కమ్యూనిస్టుపార్టీ పర్యవేక్షక కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

"చైనా - పాకిస్తాన్‌లు ఒకదానితో ఒకటి చేతులు కలిపి ఉండవచ్చు. కాని ఈవేళ ముఖ్యమైన విషయం ఏమంటే, మనదేశంపై జరిగే ఏ దాడినైనా ప్రభుత్వం తిప్పికొట్టి గలదా? అప్పుడే, కాంగ్రెస్ అనుసరించుతున్న ప్రస్తుత విధానం దురాక్రమణదారులను ఓడించ దానికి సహాయకారికాకూడదు" అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

"ప్రజలను సమీకరించనిదే ఏ టు వంటి

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ గొరికపూడి జోసెప్

వేమూరు నియోజకవర్గం కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి

వ్యవసాయ కూలీసంఘంలో పుట్టాడు. వ్యవసాయ కూలీ ఉద్యమ నిర్మాణంలో తీవ్ర కృషిసల్పాడు. 1947 గాజుల లంక జమీందారీ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నాడు. 1949 నుండి 50 మార్చి వరకు రహస్య జీవితం. అరెస్టు చేశాక పోలీసులు వీరిని రహస్యాలు బయటపెట్టమని విపరీతమైన హింసాకాండకు గురిచేశారు. బహిరంగ దృష్టిలో నిలబడ్డారు. తోటి సభ్యులు మొదటిసారి ఎన్నికయినవారే మండలిలో వరకూ వ్యవసాయ కార్మికులు, రైతుల మధ్య తరగతి ప్రజలు, దేశాభివృద్ధిని కాంక్షించే వారందరి ప్రయోజనాలకు కంకణం గట్టుకొన్న కమ్యూనిస్టుపార్టీలో ఉండి ప్రజాసేవ చేస్తున్నారు.



యన్. టి. సి. కార్మికుల సత్యాగ్రహం

గుంటూరులో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కోట వెంకటేశ్వర్లుతో సహా 60 మంది కార్మికుల అరెస్టు

నేషనల్ టుబాకో కంపెనీ కార్మికుల సత్యాగ్రహ సందర్భంగా

గుంటూరు, ఏప్రిల్ 30

గుంటూరులోని నేషనల్ టుబాకో కంపెనీవద్ద సత్యాగ్రహం ప్రారంభించిన 60 మందిని పోలీసులు నేడు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో గుంటూరు పురపాలకసంఘ సభ్యుడు, పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యుడూ అయిన శ్రీ కోట వెంకటేశ్వర్లు ఉన్నారు.

మంగళగిరి, చిలకలూరిపేటలోని నేషనల్ టుబాకో కంపెనీ బ్రాంచిలవద్దకూడా నేడు సత్యాగ్రహం ప్రారంభమైంది. ఐతే అక్కడ అరెస్టులు ఏమీ జరగలేదని తెలుస్తున్నది.

నేషనల్ టుబాకోకంపెనీ ఫ్యాక్టరీలోనూ, బ్రాంచీలలోనూ సమ్మె విర్వహిస్తున్న పంయుక్త కార్యాచరణసమితి ఇచ్చినపిలుపు మేరకు నేడుగుంటూరులో నేషనల్‌టుకాకో కంపెనీవద్ద 60 మంది కి దళాలుగా ఏర్పడి సత్యాగ్రహం ప్రారంభించారు.

సత్యాగ్రహం ఉదయం 10 గంటల సమయంలో ప్రారంభమైంది. పోలీసులు వెంటనే సత్యాగ్రహులు వందరినీ అరెస్టు కావించారు. అరెస్టయిన వారిలో గుంటూరు పట్టణ సమితి సభ్యులు, పురపాలక సంఘ సభ్యులూ ఐన శ్రీ కోట వెంకటేశ్వర్లుగారు ఉన్నారు. మిగతా 10మంది ఆకంపెనీలో పనిచేస్తున్న కార్మికులు.

నేషనల్ టుబాకో కంపెనీకిచెందిన మిగతా బ్రాంచీలవద్దకూడా నేడుసత్యాగ్రహం ప్రారంభమైనట్లు వార్తలు వస్తున్నాయి. చిలకలూరిపేట, మంగళగిరి పట్టణాలలో సత్యాగ్రహం ప్రశాంతంగా సాగుతున్నది.

సత్యాగ్రహం కొనసాగించ బడుతుందని సంయుక్త కార్యాచరణ సమితి తెల్పుతున్నది

గత నెలరోజులకు పైగా గుంటూరు జిల్లాలోని నేషనల్ టుబాకో కంపెనీకి చెందిన కార్మికులు బోనస్ పెంపుదల, తదితర న్యాయమైన కోర్కెల సాధనకు సమ్మెచేస్తున్నారు.

మేనేజిమెంటు కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించకపోగా, పోలీసుల అండతో కార్మిక ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నది.

యన్. టి. సి. కార్మికుల సమ్మె పోరాటం వల్ల వేలాది పొగాకు కార్మికులు, ఇతర వర్గాలలోని కార్మికులు, ప్రజలు పాలుపంచుకుని వ్రదర్శిస్తూ, పోరాటాన్ని బలపరుస్తున్నారు.

నిరశనవ్రతం చేస్తున్న కార్మిక నాయకునికి భూపేష్ పరామర్శ

ఏప్రిల్, మంగళగిరి 29

38 రోజులుగా సాగుతున్న యన్. టి. సి. కార్మికుల సమ్మెసందర్భంగా మంగళగిరి బ్రాంచిముందు నిన్నటి నుండి కార్మిక నాయకులు శ్రీ ఆకుల శివరామకృష్ణయ్యగారు నిరాహారవ్రతం చేస్తున్నారు.

రాజ్యసభలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ భూపేష్‌గుప్తాగారు ఈ రోజు విజయవాడ నుండి వేమూరు నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారానికి వెళ్తూ దారిలో మంగళగిరి యన్. టి. సి. కంపెనీవద్ద జరిగి నిరాహారవ్రతం చేస్తున్న శ్రీ శివరామకృష్ణయ్యగారిని పరామర్శించారు.

మంగళగిరి కమ్యూనిస్టు నాయకులు శ్రీ చిమ్మన నాగభూషణంగారు కార్మికులు పోరాటానికి ఎందుకు తలవడవలసి వచ్చిందో శ్రీ భూపేష్‌గుప్తాగారికి వివరించారు. (పి.పి.)

మంగళగిరి యన్. టి. సి. కార్మికుల 38 వ రోజు సమ్మె

నేషనల్ టుబాకో కంపెనీ కార్మికుల ఐక్య కార్యాచరణ సంఘం పిలుపునందుకొని నేటి ఉదయం నుండి మంగళగిరి యన్. టి. సి. వద్ద కార్మికులు దళాలుగా ఏర్పడి సత్యాగ్రహం చేస్తున్నారు. సమ్మె సత్యాగ్రహం జయప్రదంగా జరుగుతున్నది. (పి. పి.)

పాక్ ప్రయోగించిన అమెరికా ఆయుధాలవిషయంలో ఇంకా అమెరికా తటపటాయింపు

వాషింగ్టన్, ఏప్రిల్ 29

అమెరికా సప్లయిచేసిన ఆయుధాలను, పరికరాలను కచ్ పోరాటంలో పాకిస్తాన్ భారతదేశంపై ప్రయోగించిందీ లేనిదీ యింకా నిర్ణయించటం జరగలేదనీ, అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.

ఆత్మరక్షణకే అమెరికా ఆయుధాల్ని వినియోగించాలని భారత, పాకిస్తాన్ దేశాలు రెండింటికీ అమెరికా ప్రభుత్వం చెప్పిందని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నాడు.

కచ్ పోరాటంలో పాకిస్తాన్ అమెరికా టాంకుల్ని వినియోగించినందుకు, ఇంతవరకు అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్‌కు విరమన తెల్పలేదు. అధికారసమాచారం కోసం ఎదురు చూస్తున్నామని వా రంటున్నారు.

అధికార వర్గం బుధ నిర్లక్ష్యంగా ఉంటుకుంటే అమెరికన్ పత్రికల వార్తలు మాత్రం ఇందుకు విరుద్ధంగా వున్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వానికి అమెరికా తన తీవ్ర అసమ్మతిని తెలిపినదంటూ న్యూయార్క్‌టైమ్స్, వాషింగ్టన్ పోస్టు పత్రికలు వ్రాసాయి.

ఈ సమాచారం అధికారవర్గాలవారి ద్వారా వచ్చిందంటూ కూడా పేర్కొన్నాయి.

సైనిక సహాయ కార్యక్రమం క్రింద అమెరికా, పాకిస్తాన్ లాంటి దేశాలకిచ్చిన ఆయుధాలు కమ్యూనిస్టేతర దేశాలకు వ్యతిరేకంగా వినియోగించకపోవనే హామీని ఇంత

(మిగతా 2 వ పేజీలో)

విశాలాంధ్ర

గుత్త పెట్టుబడిదారీ వర్గాల జాతీయ వ్యతిరేక ధోరణి

నేడు మే దినోత్సవం. ప్రపంచ వ్యాపితంగా కార్మికవర్గం. పేద, మధ్య తరగతి ప్రజానీకం. పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగానూ, సోషలిస్టు సమాజ స్థాపన సాధనకు సమైక్యంగా ఆందోళన, పోరాటాలు జరిపే రోజు.

భారత కార్మికవర్గం ప్రత్యేక పరిస్థితులలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నది.

భారత సరిహద్దులపై పాకిస్తాన్ సైనిక దాడులను సాగిస్తున్నది. ఈ సైనిక దాడులలో అమెరికా ఆయుధాలను పాకిస్తాన్ బాహాటంగా వాడుతున్నది. ఐనా, ఈ వాస్తవాన్ని సూటిగా అంగీకరించక, పాకిస్తాన్ వాడుతున్నవి అమెరికన్ ఆయుధాలు కావా అని అమెరికన్ వర్గాలు మీమాంస చేస్తున్నారు. ఇదొక మోసం. భారత భూభాగంపై పాకిస్తాన్‌ను రెచ్చగొట్టి, సరిహద్దు ఘర్షణలను సృష్టించి, భారత ప్రభుత్వాన్ని అతిక్రమించి మళ్ళించాలనే దుష్ట యత్నంతో అమెరికా సాగిస్తున్న తంతు ఇది.

వియత్నాంపై అమెరికా దారుణమైన దురాక్రమణ యుద్ధాన్ని సాగిస్తున్నది. దక్షిణ అమెరికాకు చెందిన డొమినికన్ రిపబ్లిక్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకొంటూ, అమెరికా పౌరుల రక్షణ కంటూ, ఆ దేశంలో తన సైనికులను దింపుతున్నది.

ప్రపంచ వ్యాపితంగా అమెరికా సామ్రాజ్యవాదులు సాగిస్తున్న దురాక్రమణ చర్యలలో భాగంగానే పాకిస్తాన్‌ను భారతదేశంపై అమెరికా రెచ్చగొడుతున్నది.

భారత ప్రధాని శాస్త్రి పర్యటనను దురంతారపూరిత వైఖరితో అమెరికా అధ్యక్షుడు వాయిదా వేశాడు. అంతటితో ఆగక భారతదేశానికి అమెరికా తలపెట్టిన ఆర్థిక సహాయం బిల్లు నిరాదరం [illegible] వాయిదా వేసినట్లు ప్రకటన చేశారు.

మా సహాయం మీకు కావాలంటే మేము పెట్టే అవమానాలకు తలఒగ్గి పడివుండాలి సుమా' అని చెప్పటమే జాన్సన్ ప్రకటన అంతర్యం.

అగ్నికి ఆజ్యంపోసినట్లు అమెరికా అనునిత్యమూ భారతదేశంపట్ల అవమానకరంగా ప్రవర్తిస్తున్నది. భారత జాతి యావత్తూ ఈ అవమానంతో ఘూర్ణిల్లిపోతున్నది.

అమెరికా ఇంతటి అవమానకరమైన ధోరణిని అవలంబిస్తున్నా, భారత ప్రభుత్వంలోని అమెరికా అనుకూలవర్గాలు ఈనాటికీ అమెరికా అడుగులకు మడుగులొత్తే ధోరణినే ప్రదర్శిస్తున్నాయి.

మూడో ప్రణాళికా ఆఖరు సంవత్సరమైన 1965-66 కుగాను సుమారు 126 కోట్లడాలర్ల సహాయం కావాలని భారత ప్రభుత్వం, అమెరికా అధ్యక్షుడు సమర్పించిన బిల్లు ప్రవేశపెట్టకుండుటకు చేస్తున్నది.

ఆహార ధాన్యాల కార్పొరేషన్ ఏర్పడినప్పటికీ, సక్రమమైన, సమగ్రమైన ధాన్య సేకరణను కొనసాగించటంలేదు. ఆహార ధాన్యాల ధరలు ఈ నాటికీ ధాన్య వ్యాపారుల, మిల్లు యజమానుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి వుంటున్నాయి.

ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక ధోరణులకు వ్యతిరేకంగా కార్మిక, మధ్యతరగతి ప్రజానీకం దేశవ్యాపితంగా కార్యరంగంలోకి కదులుతున్నారు. ఇటీవలనే ఢిల్లీలో సమావేశమైన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ దేశవ్యాపితంగా కార్మికవర్గ పోరాటాలకై పిలుపిచ్చింది.

సరిహద్దులలో పాకిస్తాన్ దాడులు చేస్తున్నప్పుడు కార్మిక, తదితర పేద మధ్యతరగతుల ప్రజానీకం ఆర్థిక హక్కులకై ఆందోళన చేయటమా? అని గుత్తవర్గాలవారు, వారి మిత్రులు ప్రశ్నించటం మామూలు.

దేశ రక్షణ సమర్థవంతంగా జరగాలంటే, అందుకు తొలి చర్యగా కార్మిక, మధ్యతరగతి, తదితర పేద ప్రజానీకంయొక్క హృదయ పూర్వక సహకారాన్ని ప్రభుత్వం పొందటం అవసరం. అట్టి సహకారం ఇవ్వటానికి కార్మిక మధ్యతరగతి ప్రజానీకం ఎల్లప్పుడూ సిద్ధమే. కాగా ప్రజలసహకారాన్ని పొందేందుకు వీలైన విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నదా? లేక గుత్తవర్గాల లాభాపేక్షను సంతృప్తిపరచే విధానాలను అనుసరిస్తున్నదా అనేదే ప్రశ్న.

అందుకు ఒకే సమాధానం వుంది. విదేశీ, స్వదేశ - గుత్త పెట్టుబడిదారీ వర్గాలపట్ల లొంగుబాటు విధానాన్నే భారత ప్రభుత్వం అవలంబిస్తున్నది.

ఈ వర్గాలు అవమానకరమైన జారీయ వ్యతిరేక ధోరణిని ప్రదర్శిస్తున్నా చూసీ చూడనట్లు ఊరుకుంటున్నది.

కమిటీ తెలిపిన ప్రజల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఎట్టి చర్యలూ తీసుకోవటంలేదు

ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.

ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారమే 1963 మార్చి నుండి, 1965 జనవరి నెలలమధ్య ఆహార ధాన్యాల ధరలు 35 శాతం పెరిగాయి. టోకు ధరలసూచి 24శాతం పెరిగింది.

ధరల పెరుగుదల ఫలితంగా కార్మికవర్గం నిజ వేతన సూచి పడిపోయింది. 1962 లో 116.3 కాగా 1963 కల్లా 98.9కు, 1964 లో ఇంకా తగ్గిపోయింది.

ఆర్థిక రంగంలో ప్రభుత్వం తనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనగా 1964 సంవత్సరంలో దేశ వ్యాపితంగా కార్మికవర్గం మాత్రమే కాక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వోద్యోగులు, డాక్టర్లు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు జీతాల పెంపుదలకొరకు, సక్రమమైన కరువుభత్యంకొరకు దేశ వ్యాపిత ఆందోళనలు సాగించారు.

1963 లో దాదాపు 5½ లక్షల మంది కార్మికులు సమ్మెలలో పాల్గొనగా, 1964లో ఈసంఖ్య 9 లక్షలకు మించిపోయింది. సమ్మెల ఫలితంగా 1963 లో 93 లక్షల పనిరోజులు నష్టపడగా, 1964 లో 73 లక్షల పనిరోజులు నష్టపడ్డాయి.

1965 సంవత్సరంలో ఈ పోరాటాలు మరింత తీవ్రతరమై తీరుతాయి.

కొన్ని పరిక్రమలలో ప్రభుత్వ కనీస వేతన నిర్ణాయక సంఘాలనైతే యియమించింది. కాని ఈ సంఘాల సూచనలను ఆయాపరిక్రమలుఅమలు జరిపిన ఉదంతాలు అతిస్వల్పం.

బోనస్ సమస్యపై 1963-64 సంవత్సరాలలో దేశ వ్యాపిత పోరాటాలు సాగాయి. కాని బోనస్ కమిషన్ మాదనలను ప్రభుత్వం ఆమోదించక యజమానులకు లాభకరంగా ఉండే విధంగా, అందులో మార్పులు చేయటానికి పూనుకుంటున్నది ఈపార్లమెంటు సమావేశంలో బోనస్ బిల్లు ప్రవేశపెడతా మంటూ మొదట్లో మాట యిచ్చిన ప్రభుత్వం, ఆ వాగ్దానాన్ని వమ్ముచేసి పార్లమెంటు వచ్చే సమావేశంలో మాత్రమే ఈ బిల్లు ప్రవేశ పెట్టబడుతుందనే ప్రకటనలు చేస్తున్నది.

అహార ధాన్యాల కార్పొరేషన్ ఏర్పడినప్పటికీ, సక్రమమైన, సమగ్రమైన ధాన్య సేకరణను కొనసాగించటంలేదు. ఆహార ధాన్యాల ధరలు ఈ నాటికీ ధాన్య వ్యాపారుల, మిల్లు యజమానుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి వుంటున్నాయి.

ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక ధోరణులకు వ్యతిరేకంగా కార్మిక, మధ్యతరగతి ప్రజానీకం దేశవ్యాపితంగా కార్యరంగంలోకి కదులుతున్నారు. ఇటీవలనే ఢిల్లీలో సమావేశమైన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ దేశవ్యాపితంగా కార్మికవర్గ పోరాటాలకై పిలుపిచ్చింది.

సరిహద్దులలో పాకిస్తాన్ దాడులు చేస్తున్నప్పుడు కార్మిక, తదితర పేద మధ్యతరగతుల ప్రజానీకం ఆర్థిక హక్కులకై ఆందోళన చేయటమా? అని గుత్తవర్గాలవారు, వారి మిత్రులు ప్రశ్నించటం మామూలు.

దేశ రక్షణ సమర్థవంతంగా జరగాలంటే, అందుకు తొలి చర్యగా కార్మిక, మధ్యతరగతి, తదితర పేద ప్రజానీకంయొక్క హృదయ పూర్వక సహకారాన్ని ప్రభుత్వం పొందటం అవసరం. అట్టి సహకారం ఇవ్వటానికి కార్మిక మధ్యతరగతి ప్రజానీకం ఎల్లప్పుడూ సిద్ధమే. కాగా ప్రజలసహకారాన్ని పొందేందుకు వీలైన విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నదా? లేక గుత్తవర్గాల లాభాపేక్షను సంతృప్తిపరచే విధానాలను అనుసరిస్తున్నదా అనేదే ప్రశ్న.

అందుకు ఒకే సమాధానం వుంది. విదేశీ, స్వదేశ - గుత్త పెట్టుబడిదారీ వర్గాలపట్ల లొంగుబాటు విధానాన్నే భారత ప్రభుత్వం అవలంబిస్తున్నది.

ఈ వర్గాలు అవమానకరమైన జారీయ వ్యతిరేక ధోరణిని ప్రదర్శిస్తున్నా చూసీ చూడనట్లు ఊరుకుంటున్నది.

కమిటీ తెలిపిన ప్రజల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఎట్టి చర్యలూ తీసుకోవటంలేదు

ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.

ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారమే 1963 మార్చి నుండి, 1965 జనవరి నెలలమధ్య ఆహార ధాన్యాల ధరలు 35 శాతం పెరిగాయి. టోకు ధరలసూచి 24శాతం పెరిగింది.

ధరల పెరుగుదల ఫలితంగా కార్మికవర్గం నిజ వేతన సూచి పడిపోయింది. 1962 లో 116.3 కాగా 1963 కల్లా 98.9కు, 1964 లో ఇంకా తగ్గిపోయింది.

ఆర్థిక రంగంలో ప్రభుత్వం తనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనగా 1964 సంవత్సరంలో దేశ వ్యాపితంగా కార్మికవర్గం మాత్రమే కాక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వోద్యోగులు, డాక్టర్లు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు జీతాల పెంపుదలకొరకు, సక్రమమైన కరువుభత్యంకొరకు దేశ వ్యాపిత ఆందోళనలు సాగించారు.

1963 లో దాదాపు 5½ లక్షల మంది కార్మికులు సమ్మెలలో పాల్గొనగా, 1964లో ఈసంఖ్య 9 లక్షలకు మించిపోయింది. సమ్మెల ఫలితంగా 1963 లో 93 లక్షల పనిరోజులు నష్టపడగా, 1964 లో 73 లక్షల పనిరోజులు నష్టపడ్డాయి.

1965 సంవత్సరంలో ఈ పోరాటాలు మరింత తీవ్రతరమై తీరుతాయి.

కొన్ని పరిక్రమలలో ప్రభుత్వ కనీస వేతన నిర్ణాయక సంఘాలనైతే యియమించింది. కాని ఈ సంఘాల సూచనలను ఆయాపరిక్రమలుఅమలు జరిపిన ఉదంతాలు అతిస్వల్పం.

బోనస్ సమస్యపై 1963-64 సంవత్సరాలలో దేశ వ్యాపిత పోరాటాలు సాగాయి. కాని బోనస్ కమిషన్ మాదనలను ప్రభుత్వం ఆమోదించక యజమానులకు లాభకరంగా ఉండే విధంగా, అందులో మార్పులు చేయటానికి పూనుకుంటున్నది ఈపార్లమెంటు సమావేశంలో బోనస్ బిల్లు ప్రవేశపెడతా మంటూ మొదట్లో మాట యిచ్చిన ప్రభుత్వం, ఆ వాగ్దానాన్ని వమ్ముచేసి పార్లమెంటు వచ్చే సమావేశంలో మాత్రమే ఈ బిల్లు ప్రవేశ పెట్టబడుతుందనే ప్రకటనలు చేస్తున్నది.

అహార ధాన్యాల కార్పొరేషన్ ఏర్పడినప్పటికీ, సక్రమమైన, సమగ్రమైన ధాన్య సేకరణను కొనసాగించటంలేదు. ఆహార ధాన్యాల ధరలు ఈ నాటికీ ధాన్య వ్యాపారుల, మిల్లు యజమానుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి వుంటున్నాయి.

ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక ధోరణులకు వ్యతిరేకంగా కార్మిక, మధ్యతరగతి ప్రజానీకం దేశవ్యాపితంగా కార్యరంగంలోకి కదులుతున్నారు. ఇటీవలనే ఢిల్లీలో సమావేశమైన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ దేశవ్యాపితంగా కార్మికవర్గ పోరాటాలకై పిలుపిచ్చింది.

సరిహద్దులలో పాకిస్తాన్ దాడులు చేస్తున్నప్పుడు కార్మిక, తదితర పేద మధ్యతరగతుల ప్రజానీకం ఆర్థిక హక్కులకై ఆందోళన చేయటమా? అని గుత్తవర్గాలవారు, వారి మిత్రులు ప్రశ్నించటం మామూలు.

దేశ రక్షణ సమర్థవంతంగా జరగాలంటే, అందుకు తొలి చర్యగా కార్మిక, మధ్యతరగతి, తదితర పేద ప్రజానీకంయొక్క హృదయ పూర్వక సహకారాన్ని ప్రభుత్వం పొందటం అవసరం. అట్టి సహకారం ఇవ్వటానికి కార్మిక మధ్యతరగతి ప్రజానీకం ఎల్లప్పుడూ సిద్ధమే. కాగా

రాజమండ్రి రైలు - రోడ్డు వంతెన :

ప్రస్తుతం నిర్మిస్తున్న రైల్వేవంతెన పెండర్లు నిలుపుదల చేయాలి

అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆధ్వర్యాన జరిగిన సభలో ఏకగ్రీవ తీర్మానం

రాజమండ్రి, ఏప్రిల్ 29

రాజమండ్రివద్ద గోదావరిపైన రైలు రోడ్డు బ్రిడ్జి నిర్మాణం వెంటనే కొనసాగిందాలని కోరుతూ రాజమండ్రి పట్టణ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యాన ప్రారంభించిన ఆందోళనలో భాగంగా నిన్న హర్తాల్ మద్రాసు - హౌరా మెయిల్, కాకినాడ - తాడేపల్లిగూడెం రైలు కోచీని అపు చేయడం జరిగింది. (తొలి వార్తలు లోగడ ఇచ్చాము. మరికొన్ని వివరాలను నేడిస్తున్నాం)

రాజమండ్రి పౌరులు తమ ప్రాణాలను సైతం రోడ్లు-రైలు బ్రిడ్జి నిర్మాణానికి బలిదానం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారనేది నిన్న ప్రదర్శనను బట్టి వ్యక్తమైంది.

ప్రస్తుతం నిర్మిస్తున్న రైల్వేబ్రిడ్జి పెండర్లను నిలుపుచేసి, రైలురోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రైల్వే మంత్రిత్వశాఖను కోరుతూ తరువాత జరిగిన బహిరంగ సభలో తీర్మానించారు.

మధ్యాహ్నం 4 గంటలకు వీరేశలింగం పుర మందిరంనుండి పట్టణఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యాన టి. టి. కె. రాజీనామా చేయాలి" "రోడ్డు బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి" అనే నినాదాలతో ఆర్భాటంగా, నినాదాలతో పట్టణ ముఖ్య వీధులలో వూరేగి, సబ్‌కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్‌గారికి రోడ్డు రైలు బ్రిడ్జి నిర్మాణం వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఒక మెమోరాండాన్ని సమర్పించారు.

కార్యాచరణసమితి కన్వీనరు శ్రీయుట్నూరి వెంకటసోమసుందరం, సబ్ కలెక్టరుకి ఈ మెమోరాండం సమర్పిస్తూ రైలు-రోడ్డు బ్రిడ్జి నిర్మాణావశ్యకతను వివరించి, ప్రభుత్వము బ్రిడ్జి నిర్మాణం కొనసాగించకపోతే ఏ త్యాగానికైనా బ్రిడ్జిని సాధించడానికి కృత నిశ్చయులై వున్నారని, ఇది అందరి పార్టీల, ప్రజల సమస్యకాని ఏ ఒక్క రాజకీయపార్టీ సమస్య కాదని, ప్రభుత్వానికి ప్రజల నిశ్చయాన్ని స్పష్టంగా తెలియచేయాలని" చెప్పారు.

సబ్ కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ "బ్రిడ్జి నిర్మాణంపట్ల ప్రజలు ప్రదర్శిస్తున్న ప్రగాఢ వాంఛను, పట్టుదలను ప్రభుత్వానికి తెలియ చేయగలనని" చెప్పారు.

అనంతరం కార్యాచరణసమితి అధ్యర్యాన వీరేశలింగం పురమందిరంలో సాయంత్రం 5గంటలకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వల్వాయి కృష్ణం రాజబహద్దర్ అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

ఈ సభలో కానసత్యులు శ్రీ పోతులు వీరభద్రరావు, కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ముట్నూరి వెంకటసోమసుందరం, శ్రీ జఱుగూరి బాపిసెట్టి (కానసత్యులు కొవ్వూరు) శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి (కమ్యూనిస్టు) శ్రీ నడింపల్లి రామభద్రరాజు (కానసమండలి కాంగ్రెసు సభ్యుడు) శ్రీ పునులూరి కోదండరామయ్య, శ్రీ తులసి గంగాధర రామారావు (ఎస్. ఎస్. పి.) కానసత్యులు శ్రీ బత్తిన సుబ్బారావు, డాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి, శ్రీ కాకరపు సత్యానందం శ్రీ ఓలేటి జగన్నాథదాస్యుడు, శ్రీ మారిన పాపాటి, కాంగ్రెసు కానసత్యులు శ్రీ తోలేటి కనకరాజు, శ్రీ శ్రీపాద పట్టాభి (ప్రజా పార్టీ) శ్రీ దామెర్ల వెంకటరావు, శ్రీ ఏలూరి సీతారాం (సోషలిస్టు పార్టీ), శ్రీ నార శ్రీరాములు, శ్రీ దాసరి సుబ్బారావు, శ్రీ సత్యారావు చెల్లారావు (యువ జనసంఘం), శ్రీ పాలాటి అప్పారావు, శ్రీ యామన వెంకటస్వామి, శ్రీ పసలేటి భాస్కరరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఏ త్యాగాన్ని చేస్తేనా బ్రిడ్జిని ఐక్యంగా సాధించాలని ఈ ఐక్యత అన్ని వివరాలలోను ప్రదర్శించాలని వక్తలు కోరారు.

శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి వందన సమర్పణ చేశారు.

గమనిక

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయ టెలిగ్రాఫ్ అడ్రసు

హైదరాబాద్, ఏప్రిల్ 29

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యాలయం వారిలా ప్రకటిస్తున్నారు:

హైదరాబాద్‌లోని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ అధికారిక టెలిగ్రాఫు ఎంపూరు పూర్తి అడ్రసు ప్రాస్తున్నారు. దీని వలన బార్టీ ఎక్కువ అగును. కనుక "కమ్యూనిస్టు హైదరాబాద్-29" (Communist, Hyderabad 29)అని వ్రాసిన అధికారిక చేరుతుంది. రెండుమాటలకు మాత్రమే బార్టీ చేయబడుతుంది కనుక ఈ విషయాన్ని టెలిగ్రాంలు ఎంపువారు గమనించగోరుతాము.

'విశ్వభారతి'లో 'గాంధీ భవన్'

అంచనాల కమిటీచే పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

విశ్వభారతి విశ్వవిద్యాలయంలో 'గాంధీ భవన్'ను నెలకొల్పే విషయాన్ని గురించి అంచనాల కమిటీ పరిశీలిస్తున్నది.

గాంధి తాత్విక ధోరణులను, జీవితం పట్ల ఆయనకుగల అభిప్రాయాన్ని బోధనలను ప్రచారంలో పెట్టే దుకు ఈ గాంధిభవన్‌ను నెలకొల్పాలని అభిప్రాయ పడుతున్నారు.

గాంధీ కొన్ని మాసాలు శాంతినికేతన్‌లో ఉండి రవీంద్రనాథ్ ఠాకూర్‌తో సన్నిహిత సంబంధాలు కల్పివున్నారు.

విశాఖ ఎరువుల ఫ్యాక్టరీ

1966 నాటికి పనిచేస్తుందని వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 29

విశాఖలో నెలకొల్పుతున్న కోరమండల్ ఎరువుల కంపెనీ 1966 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించుతుందని ఆ కంపెనీ చైర్మన్ అయిన శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ నే దిక్కడ అన్నారు. ఈ ఫ్యాక్టరీ విశాఖ పట్నానికి, పరిసర ప్రాంతాలకు ఎంతో సంపదచేకూర్చుతుందని అన్నారు. నిర్మాణ దశలో ఫ్యాక్టరీకై నాల్గువేలమంది కావలసి ఉంటారనీ అన్నారు. ఫ్యాక్టరీ ప్రాంతంలో కొత్తమార్కెట్టు, కొత్తమ్యూనిసిపాలిటీలు ఏర్పడతాయనీ, ఆ ప్రాంతపట్టణం ఆర్థిక వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందగలదని అన్నారు.

విశాఖ పట్నానికి గల నైసర్గిక వనరులు, సహజ సిద్ధంగాఉన్న దక్కన్ ఓడరేవు, తీరప్రాంతానే అనుకొనిఉన్న సారవంతమైన భూమి-వీటన్నిటిని ఎంతగానో అభివృద్ధి చేయడానికి వీలుందని శ్రీ అయ్యంగార్ అన్నారు. వ్యవసాయక ఉత్పత్తిని పెంచడానికి గూడా ఎంతో వీలుందని అన్నారు.

అయితే 1966 డిసెంబరునాటికి మంచినీరు, విద్యుచ్ఛక్తి ఫ్యాక్టరీ ప్రారంభమయ్యేనాటికి లభ్యంకావలసి వుంటుందనీ, లేనిపక్షంలో ఫ్యాక్టరీ అనుకున్న ప్రకారం పని ప్రారంభించలేదనీ అన్నారు. విద్యుచ్ఛక్తి నీరు అనుకున్న సమయానికి అందిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు. రేపు అదిగాదుకు వార్ తదితర పారిశ్రామికులను పూర్తి చేయడానికి సహకరిస్తున్నారు.

ఒక టన్ను అమ్మోనియం సల్ఫేట్ 29 మంది మనుషులకు వంటత్వరానికి సరిపడే ఆహారాన్ని ఉత్పత్తిచేయడానికి ఉపకరిస్తుందని ఒక అమెరికా వ్యవసాయశాస్త్రజ్ఞుడు చెప్పాడని కోరమండల్ ఎరువుల కంపెనీ ఏడాదికి 8 లక్షల 65 వేల టన్నుల అమోనియం సల్ఫేటును 18,500 టన్నుల యూరియాను తయారు చేస్తుందనీ, దీని వలన 1 కోటి 10 లక్షల మందికి ఏడాదికి సరిపడే ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి వీలవుతుందనీ అన్నారు.

ఆంధ్రలోని రైతాంగం కష్టించి పనిచేసేవారనీ, ఎరువులను ఇతర రాష్ట్రాలలోవారికంటె బాగా వాడటానికి అలవాటు పడినవారనీ ఈ విషయంలో ఎరువుల వాడకం గురించిన సమాచారాన్ని నూతనంగ అదితంగా అందించడానికి కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీ ఒకవలలో సంచారాన్ని ఏర్పరుస్తుందని అన్నారు.

ఎరువులు తయారైన తరువాత విక్రయించడానికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో అధునిక పద్ధతిపై ఎరువుల గిడ్డంగులను నిర్మించనున్నట్లు శ్రీ అయ్యంగార్ తెలియచేశారు.

80 వేల టన్నుల నైట్రోజన్, 73 వేల టన్నుల ఫాస్ఫేటులను కూడా ఈ ఫాక్టరీ తయారు చేస్తుందనీ, భారతదేశంలో తయారయ్యే మొత్తం నైట్రోజన్‌లో ఇది 15% మొత్తం ఫాస్ఫేట్‌లో కి భాగం తయారు చేయగలదని అన్నారు.

స్కాలర్ షిప్పులు

ఆంధ్రలోని వ్యవసాయ కళాశాలల్లో చదువుకొనుచున్న ఉత్తమశ్రేణికి చెందిన నలుగురు విద్యార్థులకు కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీ నాలుగు స్కాలర్ షిప్పులను యిస్తుందనీ ఈ వరకాన్ని ఇంకా ఎక్కువ విస్తృతం చేయడానికి స్కాలర్‌షిప్పుల సంఖ్య పెంచడానికి ప్రతిపాదన ఉందన్నారు.

జెనీవా ఒప్పందం ప్రాతిపదికపై వియత్నామ్ సమస్యకు పరిష్కృతి

ఫ్రాన్సు, సోవియట్ విదేశాంగ మంత్రుల సంయుక్త ప్రకటన

పారిస్, ఏప్రిల్ 29

ఇండో చైనా రాజ్యాలకు స్వాతంత్ర్యము, వాని వ్యవహారాలలో ఇతరుల జోక్యం వుండక పోవడము - ప్రాతిపదిక మీద వియత్నామ్ సమస్య పరిష్కారం కావాలని ఫ్రాన్సు సోవియట్ యూనియనులు నేడు కోరాయి

ఫ్రాన్సుకు వచ్చిన సోవియట్ విదేశాంగ మంత్రి అండ్రీ గ్రోమికో, ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ మర్విల్లేలు సంయుక్తంగాచేసిన ఈ ప్రకటనలో వియత్నాం పరిస్థితులు విషమించడం వలన ప్రపంచ శాంతికి ప్రమాదం వాటిల్లుతున్నదనీ, ఇండోచైనా సమస్యపై జెనీవాలో జరిగిన ఒప్పందాన్ని అమోదించాలనీ విజ్ఞప్తి చేయబడింది.

అమెరికా కాలంలో ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ మర్విల్లే సోవియట్‌లో పర్యటిస్తారని ఆ ప్రకటన తెలుపుతుంది.

వియత్నాం, కాంబోడియా, లావోస్‌లమీద 1954 లో జెనీవాలో జరిగిన ఒప్పందాన్నీ, లావోస్ సమస్య మీద 1962 లో జరిగిన ఒప్పందాన్నీ, అమోదించినప్పుడే అగ్నేయాసియాలో ఏర్పడిన క్లిష్టతర సమస్య పరిష్కారం కాగలదని ఆ మంత్రులిద్దరూ అన్నారు.

ఈ రాజ్యాల స్వాతంత్ర్యాన్నీ, సర్వ సమగ్రాధికారాన్నీ, ఆ రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో కలగచేసుకోవడాన్నీ అంగీకరించడం మీద ఆ ఒప్పందాలు జరిగాయని ఆ ప్రకటన తెలుపుతుంది.

యూరపు భద్రతగురించి ప్రకటన ఈ విధంగా తెలుపుతుంది.

"ఈ సమస్య సమస్యయ పూర్వకంగా పరిష్కరించడంలో యూరపు రాజ్యాలుగా సోవియట్ ఫ్రాన్సులు రెండికీ ముఖ్య ప్రయోజనం వుంది."

ఉత్తర వియత్నామ్‌కు బ్రిటన్ ఇటలీల విజ్ఞప్తి

రోమ్, ఏప్రిల్ 29

వియత్నాం సంపూర్ణతకు శాంతియుత పరిష్కారం లభించగలదనీ, ఇందుకోసం ఇటీవల చేయబడుతున్న ప్రయత్నాలకు ఉత్తర వియత్నామూ, దాని సహచరులూ సమ్మతి తెలుపగలరని బ్రిటన్, ఇటలీలు చేసిన సంయుక్త ప్రకటనలో జరాదానం తెలుపబడింది.

బ్రిటన్ ప్రధాని విల్సన్, ఇటలీ ప్రధాని సినార్ అల్డో మోరోలు రెండు రోజులుగా ప్రసంగించిన వివిధ సమస్యలపై చర్చలు జరిపిన ఒక సంయుక్త ప్రకటన చేశారు. కాంబోడియా గురించి సమావేశం జరగడానికి గల అవకాశాలను వారు హర్షించారు. ఆ ప్రాంతాలలో స్థిరత్వం ఏర్పడడానికి తోడ్పడగలదన్నారు.

అల్జాంటికి కూటమి బలాన్నీ, దాని ఐక్యతనూ కాపాడడం దాలా ముఖ్యమని ఉభయ దేశాలు ప్రధానులూ అంగీకరించారు.

1964 డిసెంబరులో అట్లాంటిక్ అణ్వస్త్ర బలాన్ని నిర్మించాలని బ్రిటన్ చేసిన ప్రతిపాదనలూ, అట్లాంటిక్ కూటమిలో పరస్పర సంబంధాలతో అణ్వాయుధ సేనలను నిర్మించే బందుకు వచ్చిన సూచనలనూ ఈ ప్రభుత్వాలు రెండూ ఇతర రాజ్యాలతో సంప్రదించగలవని ఆ ప్రకటన తెలుపుతుంది.

నిర్మాణాత్మకమైన దృక్పథంచూపమని చైనాకు విల్సన్ విజ్ఞప్తి

రోమ్, ఏప్రిల్ 29

అగ్నేయాసియాలో ఏర్పడిన క్లిష్టసమస్యల మీద చైనా నిర్మాణాత్మకమైన దృక్పథం కనబరచాలని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నే దిక్కడ పత్రికా విలేకరులు సభలో ప్రసంగించారు.

యూరోపు ఆర్థిక వ్యవస్థలోవచ్చిన పేచీలు దాని ఉత్పత్తి పీ, వ్యాపారాన్నీ కుంటు పడుతున్నదనీ యూరపు స్వేచ్ఛావ్యాపార సంస్థ ఉన్నతస్థాయి సమావేశం వచ్చే నెలలో జరుగుతుందనీ, తమ కండరకు పోటీగాపున్న ఉమ్మడి మార్కెటుయొక్క ఈనంస్థ అసమరింపబడలేని సాధారణవిధానం ఆ సమావేశంలో రూపొందించబడాలనీ అయన అన్నారు.

రెండురోజులపాటు ఇటాలియను మంత్రులతో సమావేశాలూ, చర్చలూ జరిపి బ్రిటిష్ ప్రధాని స్వదేశం తిరిగి వెడుతూ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ప్రసంగించారు.

యుద్ధంలో శిథిలమయిపోతున్న వియత్నాంకు ప్రక్కనేవున్న కాంబోడియా యొక్క తటస్థత హామీకై సమావేశం జరగడానికై చైనా ఒప్పుకోవాలని కోరారు.

యూరపు రెండు వ్యాపార కేంద్రాలుగా విడిపోవడం వలన ఎక్కువ నష్టం కలుగుతున్న దన్నారు.

ఉమ్మడి మార్కెట్టునూ, యూరపు స్వేచ్ఛా వ్యాపార సంస్థలు రెండిటి సమిష్టి [illegible] దానికి బ్రి[illegible] వియత్నా[illegible] వ్యాపార సంస్థ సమావేశ[illegible]యని ఆయన అన్నారు.

డొమినికన్ రిపబ్లిక్

(1 వ పేజీ తరువాయి)

తరువాయి. ఇంతకరకు పోరాటంలో ఒక్క అమెరికన్ జాతీయుడు కూడా గాయ పడలేదని ప్రభుత్వ ప్రతినిధి తెలియ జేశారు.

సైనికాధికారుల బెదరింపు

తిరుగుబాటుదార్లు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్న ప్రాంతాలపై బాంబు దాడి చేస్తామంటూ కొత్తపై నికారాయలు ప్రకటించారు.

అమెరికన్లను రామ రక్షించగల స్థితిలో లేమని డొమినికన్ అధికారులు తెలియజేశారని అందువల్ల రాజధాని నగరంలోని నీడ్ హోటల్‌కు సమీపంలో నావికా సైన్యాన్ని ఉంచి, అమెరికన్లను మరికొన్ని ప్రదేశాలకు చేరుస్తున్నామని అమెరికన్ అధికారులు ప్రకటించారు.

రాజధాని నగరమంతటా ఉద్రిక్త పరిస్థితి ఉంది. స్థానిక తదితర వ్యాపారులల్లో కూడా రాజధాని నగరంలో నివసు పరిస్థితులు ఏర్పడ్డాయి. నగరంలోని అన్నప్రజలన్నీ [illegible] పడిన వారితో నిండి పోయాయి. న

కష్టజీవుల మహోపర్వదినం మేడే

మే డే

మే

నేడే మేడే పేరుక
నేడే వెల్గుల కూడిక
నేడే మేడే పేరుక,
ప్రపంచ కార్మికలోకం
పీడిత మానవలోకం
ఒకే గొంతుతో
ఒక బంతిగా
గనిలో పనిలో
కార్ఖానాలో
పల్లె పల్లెలా
వాడవాడలా
ఉత్సాహం
ఉద్వేగం
తరలి తరలి
పొరలి పొరలి
వెల్లువలై కరుళ్కెత్తి
ఉప్పెనలై పరుపులెత్తి
ఎగసిపడే నిమ్నగనై
ఘూర్ణమాన జలనిధులై
మిత్రునిపలె నిల్చెనోయ్
శత్రుని నిర్జించనోయ్
అదే రోజు
అదే రోజు
అదే రోజు మేడే
తరతరాల
పీడనలో
తలపట్టిన జీవితేచ్ఛ -
కండలొడిసి
కష్టించిన
తిండికిచాలని బత్తెం -
ఆకటితో
అలసటతో
జీవన యమయాతనలో -
అదోజగత్
సహోదరుల
అణగద్రొక్కు దారిద్ర్యం -
గత చరిత్ర
ప్రతి పుటలో
కలచే అశ్రుల తీరులు -
ఎన్నెన్నో
దుణపాశా
లెన్నో చదివింది జనత -
అదే వ్యవస్థ
[illegible] మూలా
అధికారం చేయకుండ
ఎదురు నిల్చి
పోరాడగ
ఎడదల నాహుతి జేయగ
నిజం తెలిసి
భుజం కలిపి
నిజం నిజం తెలిసి తెలిసి
భుజం భుజం కలిపి కలిపి
శోకాలకు స్వస్తి జెప్పి
లోకానికి వెలుగుజూప -
సుఖ కాంతులు వర్షిల్లే
నవజగాన్ని సృష్టించగ
గురిలగించి
బరితెగించి
ఫెళఫెళమని
ధనధనమని
ధరాతలం దద్దరిల్ల
పీడితాళి తల్లడిల్ల
ఉజ్వలించి
ప్రజ్వలించి
గ్రామికులంతా
ఒకటై
శక్తి జూపినట్టి రోజు
అదే రోజు అదే రోజు
అదే రోజు మేడే
అదే రోజు
ఇదే రోజు
ఇదే రోజు మేడే.

— ము రా రి

ఎనిమిది దశాబ్దాలు జైత్రయాత్ర సాగించిన అంతర్జాతీయ కార్మిక ఐక్యతాచిహ్న పర్వదినం

1886 మే మొదటి తేదీన అమెరికాలో తొలిసారి మే దినోత్సవం జరిగింది. 8 గంటలపని దినం నిర్ణయించడమనేకోర్కెపై నాడు ఆ దేశమంతటా అన్ని నగరాల్లోనూ అభ్రహ్మాండమైనసమ్మెదు. బృహత్ప్రదర్శనలు జరిగాయి.

చికాగో సమ్మె

ఆ దశలో చికాగోనగరం విప్లవ కార్మికోద్యమానికి ఆలవట్టు. 8 గంటల పని ఉద్యమానికి అదే కేంద్రమైంది.

1886 మే దినోత్సవానికి వన్నాహరూపంలో అంతకుక్రితం ఆదివారంనాడు ఆ నగరంలో 25 వేల మంది కార్మికులు ప్రదర్శన జరిపారు.

మే మొదటి తేదీన జనరల్ సమ్మె జరిగింది. వరుసగా ప్రదర్శనలు జరగ నారంభించాయి.

ఇది చూచి పెట్టుబడిదారీవర్గానికి, వాళ్ళ ప్రభుత్వానికి గంగ వెర్రులెత్తాయి. మూడో తేదీన సమ్మె చేస్తున్న కార్మికులపై కాల్పులు జరిపించారు. ఆరు నిండు ప్రాణాల్ని బలిగొన్నారు.

4 వ తేదీన నగరం మధ్యలో వున్న హేమార్కెట్‌లో కార్మికులు పెద్ద విరసన సభ జరిపారు. ప్రశాంతంగా జరుగుతున్న ఆసభ మీద పోలీసులు దాడి చేశారు. మధ్యలో ఒక బాంబు ప్రయోగం జరిగింది. ఒకపోలీసుసార్జెంట్ చనిపోయాడు. అదిపాపుగా పోలీసులు నిరాయుధులైన ప్రజలపై తుపాకులతో, పన్నీలతో బ్రైరవవిహారం ప్రారంభించారు. నిరాయుధులైనా కార్మికులు కార్మికులే. కండలు కరిగించి, రక్తాన్ని నీటి నిర్జీవయంత్రాలకు దంనం కల్పించేది వారే. పోలీసులతో దాహోదాహి తలపడ్డారు. ఏడుగురు పోలీసులూ, నలుగురు కార్మికులూ నేలకొరిగారు. పాలకవర్గం ఆదనపు బలగాలను రంగంలోకి దించి, వీధుల్లో రక్తపుటేరులు పారించింది.

8 గంటల ఉద్యమం ఒక్క చికాగో నగరానికి పరిమితమేమీ కాలేదు. అమెరికా అంతటా ఆ నాడు ప్రదర్శనలు జరిగాయి. అయినా ఆ ఉద్యమానికి అయుపునట్టు అయిన చికాగో నగరాన్నే పాలకవర్గం ఎంచుకొన్నది. చికాగో కార్మికవర్గాన్ని విస్తే, తనదాటికి యిక అడ్డు వుండదని అనవరించింది.

హే మార్కెట్ ఉదంతాన్ని పురస్కరించుకొని కార్మికోద్యమ నాయకుల పిట్టపేర ప్రారంభించింది.

న్యాయస్థానాలముందు విచారణ తతంగం జరిపి కొందర్ని ఉరితీయించింది. మరికొందరిని దీర్ఘకారాగారవాస శిక్షలకు గురిచేసింది.

దేశమంతటా యితర కేంద్రాలలోనూ దమనకాండ సాగించింది.

అయినా ఉద్యమం నిలిచిపోలేదు. అనాడు, అమెరికన్ కార్మికోద్యమానికి పారత్యం వహించిన అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ అధ్వర్యాన తిరిగి 1888 లో 8 గంటల పనిఉద్యమం పునరావిష్కరణ జరిగింది. 1890 లో తిరిగి దేశమంతటా మే దినోత్సవం జరిగింది.

1889 జూలై 14వ తేదీన పారిస్‌లో అంతర్జాతీయ కార్మిక సంస్థనభ జరిగింది. పనిగంటల తగ్గింపు ఉద్యమాన్ని అన్నిదేశాలకూ విస్తరింపచాలనీ, మే దినోత్సవాన్ని అంతర్జాతీయ కార్మికవర్గ సంఘీభావ దినంగా జరపాలని నిర్ణయించింది.

ఆ మయవటి సంవత్సరం యూరప్ ఖండంలోని పలు దేశాల్లో మే దినోత్సవం జరిగింది.

మే దినోత్సవం; ఏంగెల్స్

కార్మికవర్గ ఉద్యమానికి శాస్త్రీయసోషలిజం అనే సిద్ధాంత కరదీపికను ప్రసాదించిన కమ్యూనిస్టు ఉద్యమప్రవక్త ఫ్రెడరిక్ ఏంగిల్స్ "కమ్యూనిస్టు మానిఫెస్టో" వాలుగో జర్మన్ భాషా ముద్రణకు ఉపోద్ఘాతం రాస్తూ, 1890 మే మొదటితేదీన మేదినోత్సవం అంతర్జాతీయ ప్రాముఖ్యతను ప్రస్తావించి యీ క్రింది విధంగా రాశారు:

"నేను యీ వంక్తులు రాస్తున్న యిదే సమయంలో యూరప్, అమెరికాలోని గ్రామికులు తమ శక్తిని మొదటి సారిగా ప్రపంచానికి చాటుతున్నారు. మొట్టమొదటి సారిగా యావత్తు ప్రపంచ గ్రామిక వర్గం ఒకే సైన్యంగా, ఒకే పతాకం క్రింద, 8 గంటల పని దినం అనే ఒకే కోర్కెమీద సమీకృత మౌతున్నది. ఈ దృశ్యం ప్రపంచ గ్రామికులందరు ఏకమై ఉన్నారన్న విషయాన్ని ఎనిదేళ్లాక పెట్టుబడిదారులకూ, భూస్వాములకు తెలియజేస్తుంది. ఈ దృశ్యాన్ని చూడడానికి మార్క్స్ జీవించివుంటే ఎంత బాగుండేది!"

మే దినం : లెనిన్

రష్యన్ విప్లవోద్యమ రథసారథి, తొలి సోషలిస్టు రాజ్యనిర్మాత లెనిన్ మహాశయుడు తమ విప్లవ కార్యక్రమాలలో మే దినోత్సవానికి చాలా ప్రాముఖ్యత యిస్తుండేవాడు.

1890 లో జైలు నుంచే మే దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆయన ఒక కరపత్రాన్ని రాశారు. బోల్షివిక్కులు ఆ కరపత్రాన్ని వేల సంఖ్యలో ముద్రించి, దేశమంతటా విస్తారంగా పంచారు.

మే దినోత్సవ ప్రదర్శనలకూ అందుకు జరిపే సన్నాహాలకూ సోషియల్ కమ్యూనిస్టు పార్టీ విప్లవ కార్యక్రమాలపాల్లో చాలాకీలకమైన స్థానం వుండేది.

"రష్యాలో మే దినోత్సవాలు" అనే కరపత్రాన్ని ఉపోద్ఘాతం రాస్తూ లెనిన్ అరు మహాపాలకు ముందుగానే మే దినోత్సవ సన్నాహాలు పెద్ద ఎత్తున జరపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

మే దినోత్సవం నాటి ప్రదర్శనలో ఎంతమంది కార్మికులు పాల్గొంటారన్నదే గాక, ఎంతటి సంపుటిత శిక్షణతో పాల్గొంటారన్నదికూడా చాలా ముఖ్యమని, ఆయన నొక్కి చెప్పారు. వర్గవిభేదాల విద్యూలనను కార్మికవర్గం మనో నిశ్చయాన్ని ఆ దినం ప్రస్ఫుటం చేయాలి, అని ఆయన హెచ్చరించారు.

కార్మికవర్గ రాజకీయ విముక్తికోసం, సోషలిజం సాధనకోసం జరిపే పోరాటానికి మే దినోత్సవం సమీకరణ వేదికగా వుండాలని ఆయన నొక్కి చెప్పేవారు.

నేడు

ఎనిమిది దశాబ్దాలనాడు మేదినోత్సవ పతాక హేమార్కెట్ వీధుల్లో గ్రామికప్రజల రక్తంలో తడిసి, పునీతమై, యావత్తు ప్రపంచ కార్మికవర్గానికి ఆరాధ్యోత్తేజిగా అవిర్భావం చెందింది.

నలుగంటల పరిమితి, హేమార్కెట్ చేతనాలు మొదలైన పరిమిత ఆర్థిక కోర్కెల కోసం పోరాడే వారినుండి కార్మికవర్గం, పెట్టుబడిదారీ వ్యవస్థతోసహా అన్నిరకాల శోషణనూ రూపుమాపి, వర్గరహిత సోషలిస్టు సమాజ వ్యవస్థకోసం పోరాడే దశకు పరివర్తన చెందింది.

మార్క్స్-ఎంగెల్స్‌లు కార్మిక వర్గానికి శాస్త్రీయ సోషలిజమనే విప్లవకర సిద్ధాంతాన్ని ప్రసాదించారు. తదాధారంగానే కార్మికవర్గం తన లక్ష్యసాధనకు అవసరమైన విప్లవకర పార్టీని నిర్మించుకొన్నది.

నాలుగున్నర దశాబ్దాల క్రితమే (1917లో) ప్రపంచంలోని అరవవంతు భూభాగంలో లెనిన్ నాయకత్వాన తొలి సోషలిస్టు రాజ్యాన్ని యేర్పాటు చేసుకొన్నది.

పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దాడులనూ, ఫాసిజాన్నైతం నిర్జించి ఆ సోషలిస్టు రాజ్యం అజేయంగా, యావత్తు విశ్వశ్రామిక మానవాళికి ఆశాజ్యోతిగా నిలిచింది.

కార్మికవర్గం సర్వశ్రామిక, అభ్యుదయ మానవాళినీ తన పతాకధ్వాయన సమీకరించుకుంటున్నది. మిత్రులనుసంతరించుకుంటున్నది

ప్రపంచంలోని మూడోవంతు భాగం తన పలుకుబడిలోకి తెచ్చుకుంది.

8 దశాబ్దాలనాడు జయలుదేరిన మే దినోత్సవ పతాక, శ్రామిక ప్రజల జగన్నాథ రథం అజేయంగా ముందుకు సాగుతున్నది



మే దినోత్సవం

ఎగురుచున్నది జగతి నిండి
ఎర్రనీ నిగనిగల జెండా
కష్ట జీవుల రక్తధారలో
కదిలి లేచిన దెర్రదావుటా!

పేగుమాడిన పేదకూలి
బ్రతుకు సాగని బక్కచైతు
సుత్తి కొడవళ్లెత్తి నడువగ
ఎత్తరా ధగధగల జెండా!

క్రూర జారును కూలద్రోసి
కూలి రైతులు కలసి మెలసి
దాని నీడనె తరతరాల
దాస్య బంధము త్రెంచినారోయ్!

ఎనుబదేళ్ళ వెనకా
ఎర్రజెండా నీడ బారి
వందలాదీ కష్టజీవులు
మ్రంది నారా కథను వినలోయ్....

— శ్రీ నార్ల చిరంజీవి

బాండుంగ్ నుండి ఆల్జీర్స్ వరకూ పదేండ్లలో భారత విదేశాంగ విధానం

పోయినప్రతిష్ఠను తిరిగి సంపాదించాలంటే ప్రభుత్వం నేర్చుకోవలసిన గుణపాఠాలు

ఈ ప్రశ్నలకు సమాధానం సహజంగానే కాదు అనేగట్టిగా కాదనే. ఆఫ్రో-ఆసియా ప్రదుత్వాధినేతలు బాండుంగ్ మహాసభ జరిపిన నాటినుండి ఈ పదేండ్ల లోను భారత విదేశాంగ విధానం ఏ పంథాను నడిచిందో ఈ సమాధానం సూత్రప్రాయంగా తెలియచేస్తుంది.

1955 లో భారత దేశ ప్రతిష్ఠ ప్రపంచంలో ఎంత ఉన్నత స్థానంలో ఉన్నదంటే, భారత ప్రధాని అమెరికా సందర్శన, విషయంలో అధ్యక్షుడు ఐన్‌హవర్ వ్యవహరించిన రీతిగా ఏ అమెరికా అధ్యక్షుడూ అనాడు వ్యవహరించ సాహసించ గలిగి యుండేవాడు కాడు.

1955 లో బాండుంగ్ మహాసభలో ఆఫ్రో-ఆసియా ప్రదుత్వాధి నేతలలో ఎవరైనా భారత దేశం సామ్రాజ్యవాద ప్రయోజనాలకు దాసోహం అని పని చేస్తుందని అంటే, అతనిని ఎగతాళిచేసి, మొదటిరకం పిచ్చివాణ్ణిగా అతన్ని చిత్రించేవారు.

ప్రధానిశాస్త్రి అమెరికా సందర్శనాన్ని ఏక పక్షంగా రద్దుచేసి అవమాన పరచి భారతదేశంపై చెంపదెబ్బ కొట్టే సాహసం 1955 లో ఆ తర్వాత సరిగ్గా పదేండ్ల తర్వాతవలె - అమెరికా ప్రభుత్వానికి ఉన్నదా?

సామ్రాజ్యవాద ఆజ్ఞ ననుసరించి భారతదేశం వ్యవహరించుతున్నదనీ, దక్షిణ వియత్‌నామ్, దక్షిణ కొరియా, తైవాన్‌లోని చాంగ్ - కై - షేక్ కీలుబొమ్మ ప్రభుత్వాలతో భారతదేశ ప్రభుత్వాన్ని జమకట్టి ప్రత్యక్షంగానో పరోక్షంగానో నేడు అన్నట్లుగా ఆఫ్రో-ఆసియా దేశాలలోని ఏదేశ అధిపతియైనా 1955 లో సూచించ సాహసించేవాడా?

కాని 1965 లో పరిస్థితి అదికాదు, నేడు అమెరికా ప్రభుత్వం మనదేశాన్ని అవమానం చేయగల్గింది. భారత దేశంపై కొందరు ఆఫ్రో-ఆసియా నాయకులు చేసిన "హేళనలకు అసమ్మతి తెలియచేయడబలలేదు, అలాంటి హేళన పది సంవత్సరాల క్రితం చేసి వుంటే ఎలాంటి అసమ్మతి వచ్చేదో (బహుశా ఎలా సవ్విపారేసేవారో) అలాంటి అసమ్మతి ఇపుడు రాలేదు.

కళంకిత చిత్రం

ఈ వాస్తవాలను ఆధారంగా చేసుకొని సమయానుగా విస్తరణకుదారవడం పొరపాటు. విదేశాంగ విధానంలో బలహీనతలు, ఊగిసలాటలు, ప్రపంచ వ్యవహారాలను రూపొందించడంలో పెద్దలాగస్వామిగా ఉండే భారతదేశ చిత్రం తత్ఫలితంగా కళంకితమౌటం, ఈనాడు అధికసంఖ్యాకులు అంగీకరించిన విషయాలే.

ప్రత్యేకంగా తమ రాజకీయ దృక్పథం ఏమైనప్పటికీ, అంతర్జాతీయ వ్యవహారాలపై వ్యాఖ్యాతలు ఒక విషయంలో దాదాపు ఏకాభిప్రాయాన్నే వెలిబుచ్చుతున్నారు. అది: ప్రపంచ సమావేశాలలో పూర్వం భారతదేశానికున్న స్థానం ఈనాడు లేదని.

అలీన విధానం, సామ్రాజ్యవాద వ్యతిరేక, శాంతియుత సహజీవనంపై ఆధారపడిన భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా తిరుగుముఖం పట్టిందనీ భారతదేశంలో వెల్గినజ్యోతి, జవహర్‌లాల్ నెహ్రూ పేరుతో సన్నిహితంగా వెల్గిన జ్యోతి కలకాలం కాంతి విహీన మయిందనీ ఈ అంచనానుబట్టి మనం నిర్ధయానికి రావచ్చా?

ఈ సందర్భంలో కూడా సమాధానం కాదనే, అలీన విధానంనుండి, సామ్రాజ్యవాదులతో కలిసే విధానానికి భారతదేశం మారిందని అనడం పూర్తిగా మతిలేనిమాట.

తక్కిన విషయాలలా ఉంది, పాలక పార్టీయైన కాంగ్రెస్ ప్రభుత్వర్గ ప్రయోజనాలు నేడున్న స్థితిలో, పూర్తిగా సామ్రాజ్యవాదంతో కలిసే విధానంలో పొసగవు

ఇటీవల కొన్ని పుటనలను వాస్తవ దృష్టితో చూద్దాం.

కైరో సమావేశం

1964 లో కైరోలో జరిగిన అలీన రాజ్యాల సమావేశంలో భారతదేశం పాల్గొన్నది. ఈ సమావేశం సామ్రాజ్యవాదం వలస విధానం నయా వలస విధానాలకు వ్యతిరేకంగా తీవ్రమైన రాజీలేని ధోరణి అవలంబించింది. బెల్గ్రేడ్ లో జరిగిన మొదటి అలీన రాజ్యాల మహాసభలో అవలంబించిన వైఖరికంటే కైరోలో తీసుకొన్న వైఖరి చాలా సవ్యమైంది. దృఢమైన సామ్రాజ్య వ్యతిరేక స్వభావంకలది.

కైరోలో తీసుకొన్న నిర్ణయాలను భారతదేశం ఆమోదించింది. కైరో ప్రకటనపై భారతదేశం సంతకం చేసింది. సామ్రాజ్య వ్యతిరేక ముసాయిదాలను కొన్నిటిని భారతదేశమే రూపొందించింది.

కైరో సమావేశంలో పండిట్ నెహ్రూ లేవి లోటు బాగా కనిపించిన మాట నిజమే. భారత ప్రతినిధివర్గం అత్యంత అదంచల సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రతినిధి వర్గాలలో ఒకటిగా ఏ మాత్రమూ కైరో సభలో భారతదేశ ప్రతినిధి వర్గం నిలబడలేదని మాటకూడా నిజమే.

ఘోరమైన తప్పిదాలను భారతదేశం ఈ సమావేశంలో చేసింది. కైరో మహాసభలో సామ్రాజ్యవాదుల తొత్తు షోంబే పాల్గొనే సమస్యమైన భారతదేశ ప్రతినిధివర్గం తటస్థత వహించడం ముఖ్యంగా ఘోరమైన తప్పిదం.

ప్రమాదకరమైన ఊగిసలాటలు, సంశయాలు ఉన్నప్పటికీ అలీన విధానాన్ని అవలంబించి సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాన్ని ఆచరణలో ఆచరించే ప్రభుత్వం మాత్రమే, కైరో మహాసభలో అనేక సమస్యలలో పెక్కింటిపైన భారతదేశం తీసుకున్న వైఖరిని తీసుకోగలదు.

విరాయుధీకరణ విషయంలో భారతదేశ దేశవైఖరి నిర్మాణాత్మకంగా ఉన్నదనే విషయంలో మనం పొరపడరూడదు. మాస్కో అణ్యస్త్ర నిషేధ ఒడంబడికపై సంతకం చేసిన అణ్యాయుధాలు లేని దేశాలలో భారతదేశమే మొదటిది.

భారతదేశం స్వతంత్రంగా అటుదాంటు లనుతయారు చేయాలనే సమస్యపైన; ఊగిసలాటలు, సంశయాలు, అణు 'చత్రం" సమస్యపైన అది ప్రదర్శించిన తెలివితక్కువ తనాలూ భారతదేశ మూర్తిని కళంకితం చేయడానికి దోహదం చేశాయి.

అణ్యాయుధాలను తయారు చేయరాదనీ, సామ్రాజ్యవాదుల "అణుచత్రాన్ని" అంగీకరించరాదనే స్థూలవిధానం అలాగేవుంది. అలీన విధానం తిరోముఖం పట్టించిన దేశ విధానం కాదిది.

నేడు వియత్నామ్ విషయమై భారత ప్రభుత్వ వైఖరిని పర్యంచే పక్షంలో ఈ అంశం బహుశా బాగా స్పష్టం కాగలదు. వియత్నాంలో అమెరికా దూర్రాక్రమణపై ప్రభుత్వ విధానం తీసుకొంటే, మితవాదం వైపు విదేశాంగ విధానం ఎంతగా మొగ్గిందో పై సమస్యలాగా మరో సమస్య ఏదీ చూపలేదు.

అమెరికా దూర్రాక్రమణను ఖండించడలోను, దక్షిణ వియత్‌నాం నుండి అమెరికా సేనలు ఉపసంహరించ బడాలని కోరటంలోనూ ప్రభుత్వ వైఖల్యాన్ని దేశంలోని ప్రజాతంత్ర శక్తులు సరిగానే విమర్శించాయి.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ "బేషరతు" చర్చలకు సిద్ధమని చేసిన ప్రకటనను అతి లొందరపాటుతో ప్రభుత్వం స్వాగతించడం, అలీన రాజ్యాల విజ్ఞప్తి విషయమై జరిగిన బెల్గ్రేడ్ చర్చలో భారతదేశం తీసుకొన్న బలహీన వైఖరి సామ్రాజ్యవాద అభివృద్ధివిరోధకులకు తత్తిదికి లొంగి పోవడానికి తార్కాణ మని పరిగానే పేర్కొనబడింది.

ఇదే సమయంలో, భారత ప్రభుత్వం వియత్నామ్ విషయమై అమెరికా అవలంబించుతున్న విధానాన్ని బలపరచడంలేదనేది స్పష్టం. భారతదేశంవల్ల అమెరికా ప్రభుత్వ రాజకీయ ప్రాముఖ్యానికి - అమెరికాకు భారత ప్రధాని అధికార యాత్రను హఠాత్తుగా రద్దుచేయడానికి కారణంఏమిటి వియత్నామ్ ప్రజలపైబాంబుల్ని వేయడాన్ని అవలంబించిన అమెరికాప్రభుత్వాన్ని బహిరంగంగా ఆడగసాహసించిన వేరానికికనీసం పాక్షికంగా "శిక్ష" కోసమే ఉద్దేశించబడింది.

అమెరికా విమానదాడుల్ని బాంబుదాడుల్ని ఇలా కోరడమే భారతదేశం లొంగిపోలేదనడానికి సాక్ష్యం. భారతదేశ విదేశాంగ విధానం స్వతంత్రమైనదనడం అనేక లోపాలున్నప్పటికీ అది ఇంకా నశించలేదనీ అమెరికాను ఇలా కోరడం [illegible] చేస్తూవుంది.

ఈ రోజుల్లో పత్రికలలో పతాక[illegible] ఎక్కుతున్న విదేశాంగ విధానంలోని ఊగిసలాటలకు బలహీనతలకు నిజమైన అర్థాన్ని సరిగా అవగాహన చేసుకోడం ముఖ్యం.

పైన చూపించిన వాస్తవాలనుబట్టి యీ బలహీనతలూ, ఊగిసలాటలూ - అలీన విధానం తిరోముఖం పట్టిందని నిరూపించలేవు.

ప్రజాందోళన కార్యాచరణ

విదేశాంగ విధానంలోని బలహీనతలవు ఊగిసలాటలను ఎదిరించి పోరాడటానికీ, భారతదేశ మూర్తిపై ఆవరించిన చీకటిపొరల్ని దాని ప్రకాశవంతం చేయడానికీ, ప్రజాతంత్ర శక్తులు తమ శక్తినీ బలాన్నీ వినియోగించాలి. అలాచేయగా

(మిగతా 6 వ పేజీలో)

శాంతి, ప్రజాస్వామ్యం అభ్యుదయాలకోసం ఐక్య పోరాటం

కార్మికవర్గానికి ప్రపంచ కార్మిక సమాఖ్య విజ్ఞప్తి

సామ్రాజ్యవాదంపైనా, గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థపైనా, వలసవాద అవశేషాలకు వ్యతిరేకంగా, శాంతి ప్రజాస్వామ్యం, అభ్యుదయాల సాధనకోసం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న శ్రామికప్రజల మహోద్యమానికి నూతన ఉత్తేజాన్ని ప్రసాదించేలా మే దినోత్సవాన్ని నిర్వహించాలంటూ ప్రపంచ కార్మిక సమాఖ్య కార్మికవర్గానికి విజ్ఞప్తి గావించింది.

ప్రపంచ శ్రామికప్రజ పర్వదినమైన యీ మే దినోత్సవ సందర్భంగా ప్రపంచ కార్మిక సమాఖ్య అన్ని దేశాల కార్మికులకూ, కార్మికోద్యమ కార్యకర్తలకూ సౌభ్రాతృత్వపూర్వక శుభాకాంక్షలను అందజేస్తున్నది.

విజయవంతంగా సోషలిస్టు సమాజ నిర్మాణ కృషిని కొనసాగిస్తున్న సోషలిస్టు దేశాల కార్మికులను అభినందిస్తున్నాం. తమ జీవిత పరిస్థితులను మెరుగుపరచుకునేటందుకు పోరాడుతున్న పెట్టుబడిదారీ దేశాల కార్మికులకూ, వలసవాద అవశేషాల నిర్మూలనకోసం పాటుపడుతున్న వర్తమాన దేశాల కార్మికులకూ వేజేలు చెబుతున్నాం.

ఈ నాటికీ వలస బంధనాలలో చిక్కివుంది, స్వీయ విముక్తికై పోరాడుతున్న దేశాల కార్మికవర్గంవల్ల సమాఖ్య తన సంఘీభావాన్ని ప్రకటిస్తూ వుంది.

అంతర్జాతీయ సంఘీభావం, సమైక్యతా ప్రముఖ మయ్యేలా, యీ సంవత్సరపు మే దినోత్సవాన్ని జరప వలసిందిగా సమాఖ్య వారందరికీ విజ్ఞప్తి చేస్తూ వుంది.

గుత్త పెట్టుబడిదారీ సంస్థలను వ్యతిరేకంగా జరుగుతున్న ఉధృతమైన, గట్టి పోరాటానికి, వివిధ రూపాలలోవున్న వలస వ్యవస్థ అవశేషాలనిర్మూలన కృషికీ, జాతీయ స్వాతంత్ర్య పోరాటాలకూ, శాశ్వత శాంతి, ప్రజాస్వామ్యం, సాంఘిక అభ్యుదయ లక్ష్యంసాధనకోసం జరుగుతున్న పోరాటాలకు అంతర్జాతీయ సంఘీభావం తెలియచేస్తూ ప్రసాదించేలా యీ

(మిగతా 6 వ పేజీలో)

మే దినోత్సవ సందర్భంలో హంగరీలో ట్రేడ్ యూనియన్ల ప్రధాన కార్యాలయం దాటిపోతున్న గ్రామిక ప్రజావాహిని

శ్రీ రమేశ్ చంద్ర

తెలుసుకోతగ్గ విశేషాలు

కాంగోలో విముక్తి సేనల విజృంభణ

కాంగోలో సామ్రాజ్యవాదులబంటు అయిన షోంబే ప్రభుత్వానికి కోటలు మూడుతున్న సూచనలు కన్పిస్తున్నాయి.

కాంగోలో ఎన్నికలను వలానా శీఘ్రంలో జరుపుతానని ఉత్తర కుమార ప్రజలు వలికిన షోంబే, ఆ ఎన్నికలను జరపలేకపోయాడు.

సోదర ఆఫ్రికా రాజ్యాల ఆదరణలను పొందుతున్న కాంగో విముక్తివైన్యం అత్యంత ఆధునికమైన ఆయుధాలతో ఎదురు దండయాత్ర ప్రారంభించి, దేశంలో పలుచోట్ల విజయాలను సాధిస్తున్నది.

కాంగోలో కాలుపెడితే ఇక ప్రాణాలు దక్కడం కష్టమని భీకరిల్లిన శ్వేతకిరాయి సైనికులు వెమ్మది నెమ్మదిగా తాడుకొంటున్నారని విమోచన పాక్షాలనుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నాయి.

జోర్డాన్‌లో కమ్యూనిస్టుల విడుదల

జోర్డాన్ దేశంలో పాలా కాలంగా జైళ్ళలో నిర్బంధించబడిన కమ్యూనిస్టులందరినీ హుస్సేన్ రాజు తుదముగనే విడుదల చేశాడు.

జోర్డాన్‌లో రాజకీయ ఖైదీలందరినీ విడుదలచేయటం, దేశఆర్థికవ్యవస్థలో ప్రభుత్వ రంగాన్ని ఏర్పాటు చేయడం అనే రెండు ముఖ్యమైన డిమాండ్లను జోర్డాన్ కమ్యూనిస్టు పార్టీ జోర్డాన్ ప్రభుత్వం ముందుంచింది. ఆ రెండింటిలో ఒక దానిని ప్రభుత్వం ఇప్పుడు అమలు జరిపింది.

వర్గీకృత ప్రకటనలు

ACCOUNT TEST
"For Headmasters (Andhra Pradesh) Postal Tution offered for Papers I & II. Prospectus Free Apply Account Test Institute – Madras–8."

Lex
మోహన్ మూకంపెన (రిజి)
గాంధీనగరం విజయవాడ 3

బ్యూటీ రేట్
పాంటెన్ పెన్సు
తయారు చేయువారు:
ప్రసాద్ పెన్ వర్క్సు,
తెనాలి.. (ఆం. ప్ర.)

నారసింహతేజ్యాత
బంగారు వంటిది, మేహము, నిద్రాక్షి విస్తర్తువను హరించి బలమును, రక్తవృద్ధిని కలిగించును. 20 తు. డబ్బీ రు. 3-50
రోజాపుష్ప లేహ్యము
క్షయం, గర్భవాతం, మలబద్ధతం హరించి దక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-25, పోస్టేజి రు. 1-25.
మా కాటాలాగు కావలందరు ఉచితం.
పి.సి.పి. అండ్ కో., ఆయుర్వేదనిలయం
పెరిదేపి. నెల్లూరుజిల్లా.

ఉత్తమ చికిత్స

ఏ కారణము చేత నైనా దాంపత్య సౌఖ్యము అనుభవించలేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్మలను సంప్రతించండి.
డాక్టరు A. పూర్ణచంద్రరావు,
N.D., F.N.F.U. (Ceylon) R.A.M.P
నెక్సు స్పెషలిస్టు, (పూర్వం సిక్సు వద్ద)
గాంధీనగరం – విజయవాడ – 3.

ఉచితం
కాశ్మీరు ప్రయాణం
గుంటూరు ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లోని స్టాలు నెం 201 లో నేడే
చాంపియన్ పెన్
కొనండి, ప్రతి ఒక్క చాంపియన్ పెన్‌తో ఒక ఉచిత బహుమతి కూపను ఉంటుంది, ఎగ్జిబిషను అయిన రోజున డ్రా తీయబడును. విజేతలు తక్కింది బహుమతులు పొందుతారు.
మొదటి బహుమతి
హైదరాబాదునుండి కాశ్మీరుకు పోను, రాను 1 వ తరగతి రైలుచార్జీ ఇవ్వబడును.
రెండవ బహుమతి
హైదరాబాదునుండి కాశ్మీరుకు పోను, రాను 2 వ తరగతి రైలుచార్జీ ఇవ్వబడును.
మూడవ బహుమతి
హైదరాబాదునుండి కాశ్మీరుకు పోను, రాను 3 వ తరగతి రైలుచార్జీ ఇవ్వబడును.
కాశ్మీరు వెళ్ళదలచిన వారికి పై బహుమతులు కొఖ్ఖ రూపముగా ఇవ్వబడును.
ఈ సదవకాశాన్ని జారవిడువకండి!
KIRON

కనిపించుట లేదు
త్రిమూర్తి 14 సంలో వయస్సు, చామన ఛాయ, కోలముఖం, 3 వ ఫారం వరకు చదివాడు. ప్రస్తుతం 27 వ తేదీనుండి కనిపించుట లేదు. ఆచూకీ తెలిసినను, లేక అప్పగించిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.
నిరాశ్రయ తల్లి, చెల్లెలు దొంగపెట్టుకున్నారు. జ్వరంకూడా తగులుతున్నది, కనుక వెంటనే ఇంటికి రాగోర్తాను.
నీ తండ్రి
యామల గంగరాజు,
C/o 'విశాలాంధ్ర' విజయవాడ – 4

ACCOUNT TEST
(Andhra Pradesh) Questions nswers & Summaries are Available for Parts. I, II, Executive Officers P. W. D., & Zilla Parishad Tests Apply to Account Test Institute - Madras – 8

ఉచితంగా పొందండి
కి గజముల నిక్కు వర్కింగ్ లేదా కోటింగ్ గుడ్డ పూర్తి ఉచితంగా పొందండి. వివరములకు వ్రాయండి.
Kanwalphool, Textile Co.. (Regd)
LUDH ANA (P O.)

డబ్బు సంపాదించండి
వయసు పై పొట్టబడి లేకుండా రూ. 7856-90 సైనికు సంపాదించండి, వివరములకు దిగువ అడ్రసుకు 15 నం. పైస్టాంపు ఇతవరి) కాలు వ్రాయండి. ఇవి లాటరీ జూదం వంటివికావు.
మహేశ్వరి మనీ డిస్ట్రిబ్యూషన్స్
ప్రభుత్వ రిజిస్టర్డు నెం. 1204
విజయవాడ-2.

తప్పిపోయినాడు
పెద్ది పెంటయ్య (దివిలాలూకా, కోడూరు) వయస్సు 35 వ॥ నలుపు ఛాయ, కోలముఖం, కొంచెం అమాయకంగా వుంటాడు. 10-4-65 సోమవారం ఇందులుతో తిరుపతి వెళ్ళి అర్జున తప్పిపోయినాడు. ఇందులుకు ఇంతవరకు ఆయన ఎక్కడ వున్నది తెలియక అందోళన పడుతున్నారు. ఆచూకీ యిచ్చిన వారికి వాకయ్యే అర్చరిచ్చుకోగలరు.
ఇట్లు,
కొంచేటి లక్ష్మయ్య)
మోపిదేవి, దివిలాలూకా (కృష్ణా.)

యస్. వి. శిల్పకళ శిక్షణా కేంద్రం
టి.టి.దేవస్థానములు, తిరుపతి
యస్. వి. శిల్పకళ శిక్షణా కేంద్రం తిరుపతిలో 4 సంవత్సరముల కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తులు ఈ దిగువ సంతకందారునికి 23-6-1965 తేదీలోపు చేరునట్లు కోరబడుచున్నవి.
అర్హతలు: అభ్యర్థులు కనీసం IV ఫారం స్థాయి తెలుగు, తమిళం, డ్రాయింగులలో 40% మార్కులకు తక్కువ కాకుండా వచ్చి వుండాలి, పంస్కృతం చదివిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 23-6-65 నాటికి;
వయస్సు:- 14 సంవత్సరములు పూర్తి అయివుండి, 20 సంవత్సరములు పూర్తిగా కుండా వున్నవారు మాత్రమే దరఖాస్తు చేయవలయును. శిల్పి కుటుంబములకు చెందినవారు నిగ్రహములు తయారు చేయుటలో ప్రత్యేకత కల వున్నవారి విషయములో వయఃపరిమితిలో 2 సంవత్సరములు సడలించబడును.
శిక్షణా కాలములో మొదటి సంవత్సరము నెలకు రు 41 (నలుబది రూపాయలు) స్టయిపండు ఇవ్వబడును. దరిమిలా ప్రతి సంవత్సరం శిక్షణపొందేవారందరికి రు 5 (అను రూపాయలు) ఇంక్రిమెంటు ఇవ్వబడును. వసతి అందరికీ సమకూర్చబడును.
దరఖాస్తు ఫారములకు వ్యంత చిరునామా కల్గిన 15 పైసల స్టాంపు అంటించిన కవరు పంపినచో పంపెంటు: యస్. వి. శిల్పకళ శిక్షణ కేంద్రం, తిరుపతి. నుండి పొందవచ్చును.
వి నరసింగరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరుపతి
14-4-1965.

నేటి ప్రపంచం

వియత్నాంలో దురాక్రమణదార్లకు సమీపిస్తున్న ఆఖరి పుడియలు

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా సైనిక వ్యూహానికి అంతటికీ ఆయువు పటులనదగిన కేంద్రాలు రెండే రెండు వున్నాయి.

ఉత్తర వియత్నామ్‌కు సమీపంలోవున్న దానాంగ్ విమాన స్థావరం అందులో ఒకటి దక్షిణ వియత్నామ్ రాజధాని నగరం సైగాన్ రెండవది. ఈ రెండింటిలో ఏ ఒక్కటి పతనమైనా, దక్షిణ వియత్నామ్‌లో అమెరికా సైనిక పరాజయం తథ్యమని సైనిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

దక్షిణ వియత్నామ్ దేశపటాన్ని ఒక సారి జాగ్రత్తగా పరిశీలించండి. జాతీయ విమోచన సంఘటన విముక్తి చేసిన ప్రాంతం ఎంతో, అమెరికా స్థావరాలతో బ్రతుకుతున్న సైగాన్ ప్రభుత్వాధీనంలో గల ప్రదేశాలేవో పరిశీలించండి.

దక్షిణ వియత్నామ్ సముద్రతీరం పొడవునా గల పీఠిక లాంటి ప్రదేశమూ, దానికితోడు పెద్ద పెద్ద పట్టణాలూ, వాటియట్టూ గల ప్రాంతాలూ మాత్రమే సైగాన్ ప్రభుత్వాధీనంలో వున్నవి.

ఇంతవరకు వియత్‌కాంగ్ సేనలు దక్షిణ వియత్నాంలో గెరిల్లా పోరాటాలను మాత్రమే సాగిస్తూ గ్రామీణప్రాంతాన్ని పూర్తిగా విముక్తం చేశాయి. దక్షిణ వియత్నాంలోని నాల్గింట మూడువంతుల ప్రాంతంలో ఇప్పుడు జాతీయ విమోచన సంఘటన పరిపాలన సాగుతున్నది. దక్షిణ వియత్నాం జనాభా కోటి 40 లక్షలలో మూడింట రెండు వంతుల జన విముక్తప్రాంతాలలో నివసిస్తున్నారు.

ఇంతవరకు గెరిల్లా పోరాటపద్ధతులను అవలంబిస్తూ వస్తున్న వియత్‌కాంగ్ బలాలు ఇప్పుడు పెద్ద పెద్ద సైనికదళాలుగా సమీకృతమవుతున్నాయి. పెద్ద పెద్ద పట్టణాలపై దాడులు ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్నాయని తెలుస్తున్నది. ఈ పరిణామం అమెరికన్ సైనిక వర్గాలలో విపరీతమైన ఆందోళన పుట్టిస్తున్నది.

అదనపు వచ్చిన దళాల ప్రకారం దక్షిణ వియత్నాంలోని మధ్య ప్రాంతమైన ప్లీకూ – క్వినాన్ పట్టణాలకు, మెకాంగ్-నార్త్‌కాంగ్ నదీ తీరాలకు మధ్యగల ప్రదేశంలో ఎక్కడో ఒకచోట వియత్‌కాంగ్ సైన్యం శత్రుదళ శ్రేణులను విచ్ఛేదనచేసి, తద్వారా దక్షిణ వియత్నామ్ దేశాన్ని రాకోకలు లేని రెండుభాగాలుగా ఇద్దరుచేయాలన్న వ్యూహంతో యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది. ఈ ప్రయత్నంలో వియత్‌కాంగ్ సైన్యం ఎవరెస్టు శిఖరసమానమైన సాహసం కావడానికి పరిస్థితి అన్నివిధాల అనుకూలంగానే వున్నది – సైగాన్ ప్రభుత్వ బలగాల పరిస్థితి, అమెరికా పరిస్థితి హూనాకూలితి తొట్టిలోపడిన ఎలుక దందంకాక తప్పదు.

దక్షిణ వియత్నామ్‌లోతన్నుకుతున్న పోరాటమయ్యే సమయం ఇదే వచ్చాకాలం ప్రారంభమైనదంటే. అమెరికా సైనిక బలాలు, సైగాన్ ప్రభుత్వ బలగం చెప్పినలని కాని తప్పులకు లోనుకావలసివస్తుంది వియత్‌కాంగ్ సైన్యం విజృంభణకు వర్షపుతుపు అత్యంత అనుకూలమైన తరుణం.

దక్షిణ వియత్నాంలో సైనికతంత్ర రీత్యా అమెరికా చాలా దుర్బలమైన స్థానంలో వున్నదని గ్రహించబట్టే వాల్ లిప్‌మన్ వంటి సుప్రసిద్ధ పత్రికా వ్యాఖ్యాతలు, 'న్యూయార్క్ హెరాల్డ్' వంటి పత్రికలు, అమెరికా కాంగ్రెసు సభ్యులు ఇప్పటికైనా అమెరికా పదుపుకు కాపాడడానికి వియత్నామ్‌లో మర్యాదగా రాజీపడడం మంచిదని జాన్సన్ ప్రభుత్వానికి సలహా చెబుతున్నారు.

అత్యంత అమానుషమైన అయుధసంపత్తి తమ ఆధీనంలో వుండిగూడ అని నిర్బలమవుతున్న అమెరికన్ సైనికాధికార వర్గం మాత్రం తన వైఖరిని ప్రకటించింది. ప్రమాదాన్ని బెరిచిదాలన్న దృష్టితో, దక్షిణ రాజీకి ఒప్పుకోవడం అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌పైన ఒత్తిడిని తెస్తున్నారు.

అవసరమైతే, అణ్వస్త్రాలనైనా ప్రయోగించి, వియత్నామ్‌లో సైనిక విజయం సాధించాలని, లేకపోతే ప్రమాదంలో అమెరికా పదువు ఏ మాత్రం నిలవదని, వియత్నామ్‌లో వెనుకడుగువేస్తే ప్రపంచంలోని మిగిలిన దేశాలలో కూడా జాతీయ విమోచన శక్తులు అమెరికాను తరిమి తరిమి కొడతాయని అమెరికన్ సైనికాధికారులు హెచ్చరిస్తున్నారు.

అమెరికాలోని రాజకీయజ్ఞులు సలహాలు జాన్సన్ తీసుకుంటూ, మన మరొక పైన సైనికాధికారుల సలహాలనే జాన్సన్ శిరసావహిస్తున్నారు. అమెరికన్ సైనికాధికారుల సలహాలు అమెరికా దేశాన్ని, ప్రపంచాన్ని ఎక్కడికి తీసుకుపోతాయో ఊహించడం కూడా కష్టమే!

సైగాన్ నగరంలో కథలూ - గాథలూ

సైగాన్ – బోలన్-గిరియార్ అనే మూడు నగరాలు కలిసి, సైగాన్ నగరంగా రూపొందాయి. దీని జనాభా 20 లక్షలు.

అమెరికా సైనికాధికారులు సైగాన్ నగరాన్ని 400 వ్యూహాత్మక శిబిరాలుగా విభాగించారు.

సైగాన్‌లోని ప్రతి కుటుంబం తమ యింటిలోని వారి పేర పట్టికలను తమతలుపులపై అతికించాలని, ఒకవేళ తమ కుటుంబంలోని వారు బయటపూరికి వెళితే ఆ విషయాన్ని వెంటనే స్థానిక అధికారులకు తెలియజేయాలని ఆదేశాలు జారీచేసి, వాటిని అమలుజరుపుతున్నారు. ఈ విధంగా గెరిల్లాలను పట్టివేయడానికి కుంటి పథకం రూపొందించాడాగడా అని అమెరికన్ సామ్రాజ్యవాదులు సంబరపడ్డారు.

కాని సైగాన్ నగరంలోని అమెరికన్ ప్రాణరక్షణకు భద్రత లేకపోయింది. అక్కడి సంఖ్యలో వున్న సైగాన్ ప్రభుత్వ సైనికులూగాని, పోలీసులూగాని అమెరికన్ ప్రాణాలను కాపాడలేకపోవడంతో సైగాన్‌లోని పోలీసు బాధ్యతలను కొన్నింటిని అమెరికా సైన్యమే స్వీకరించింది.

ఇలా, ఏడు అంతస్తుల అమెరికా రాయబార కార్యాలయ భవనం వియత్‌కాంగ్ బాంబుకు తూమధ్య కుప్పకూలిపోకతప్పింది కాదు అనేక అమెరికన్ ప్రాణాలు అక్కడి కక్కడే 'హరీ' అన్నాయి 1964 మే 1వ తేదీన సైగాన్ హార్బరులో 16 000 టన్నుల అమెరికా రవాణా నౌకను గెరిల్లాలు నీటముంచివేశారు. ఇది ఎలా జరిగిందో దర్యాప్తుజరపడానికి అమెరికానుంచి వచ్చిన రహస్య పరిశోధకులా బృందంలోని వారంతా మందుపాతర ప్రేలుడుకు బలియై పోయారు.

సైగాన్‌లోని అమెరికన్‌లకు ప్రత్యేకమైన 'నైట్ క్లబ్బులు', సినిమాహాళ్ళు ఏర్పాటు చేశారు వియత్‌కాంగ్ గెరిలాలు పిస్తోలు చేతి బాంబుల నుంచి వాటికి ప్రత్యేకమైన రక్షణకవచాలు నిర్మించారు. వాటిలో పని చేయడానికి వియత్నామ్ దేశస్థులను నియమించే సందర్భంలో ఇటు ఏమి తరాలు అటు ఏడుతరాలు 'ఏవం' రక్త సంబంధం ఏకోలాన లేకుండా జాగ్రత్త తీసుకుంటారు అంటుకు నియమిస్తున్నారు. అలా వారి వాటిలో ప్రేలుళ్లు సంభవిస్తూనే వున్నాయి.

అమెరికా రహస్యాల ఉన్నతాధికారులకు సైగాన్‌లో ఒక ప్రత్యేక స్థలంలో ప్రత్యేకంగా ఇళ్ళను నిర్మించారు. ఆ పేటలోకి పరిమితులు తొలగడానికి సామాన్యంగా సాధ్యంకాదు. అయినా యూనిటీ విద్యార్థి ఒకరు ఆ పేటలోకి ప్రవేశించి, ఒక యింటి కప్పుమీద కూర్చుని రహస్యాల సైనికాధికారులు కాపురాన్ని వెళ్ళిపోతున్న సమయంలో చేతిబాంబు విసిరాడు. ఆ బాంబు ఆకాశంలోనిగా తుత్తునకలై పోయాడు. వెంటనే పోలీసుల వద్దకు ఆ పేటను దుష్ట ముట్టాడు ఇల్లంతా గాలించారు. ఇంటి కప్పులను గాలించడం వాడు మరిచిపోయారు. ఆ విద్యార్థిని వాడు పట్టుకోలేక పోయారు. పోలీసులు వెళ్ళిపోయారు అంతా సర్దుమణిగాక, ఆ విద్యార్థి యింటి కప్పుపై నుంచి పొగ గొట్టం ద్వారా కిందికి దిగి దుస్తులు మార్చుకొని దక్కని మూడితో తీరిగా బయట పడ్డాడు.

సైగాన్ ప్రభుత్వానికి అంగబలం కరువైపోతున్నది. గ్రామీణప్రాంతాలన్నీ వియత్‌కాంగ్ సేనల ఆధీనం కావడంతో, సైగాన్ ప్రభుత్వ సైన్యంలోకి రిక్రూట్ చేయడానికి గ్రామీణ యువకులు లేకుండా పోయారు. అందువేత సైగాన్ తరిగల నగరాలలోని యువకులను సైగాన్ ప్రభుత్వాధికారులు వేటాడి, పట్టుకొని బలవంతాన సైన్యంలో చేర్చుతున్నారు. ఇలా సైన్యంలో చేర్చబడే యువకులు వీలు చిక్కగానే పలాయనపుతున్నారు. విముక్త ప్రాంతాలకు చేరుకొన్నారు. విముక్త ప్రాంతాలకు చేరుకొన్నారు.

ఈ నిర్బంధ సైనిక సమీకరణనుంచి తమ బిడ్డలను కాపాడడానికి ధనికులు తమ కుమారులను దక్షుల పేరుతో విదేశాలకు పొగనంపుతున్నారు. ఇలాంటి ధనికులు "దేశభక్తి రాహిత్యాన్ని" సైగాన్ పత్రికలు దీర్చి చెండాడుతున్నాయి.

దానంగ్, సైగాన్‌ల ప్రమాదావస్థ

దక్షిణ వియత్నాంలోని అమెరికా సైనిక వ్యూహానికి ఆయువుపట్టులైన దానంగ్, సైగాన్ కేంద్రాలలో పరిస్థితి ఎలా వున్నదో పరిశీలిద్దాం

సైగాన్‌కు ఉత్తరంగా 500 మైళ్ల దూరంలో వున్న దానంగ్ అమెరికా సైనిక బలానికి పెద్దస్థావరంగా వుంది.

ఉత్తర వియత్నాంపైన, దక్షిణవియత్నాంలోని వియత్‌కాంగ్ స్థావరాలపైన విమానాలతో బాంబులు, రాకెట్లు వర్షించ చేయడానికి ఈ స్థావరాన్ని అమెరికా ప్రధానంగా వినియోగిస్తున్నది.

అర్మందాలక, దానంగ్ కనుక వశమైతే, అమెరికా కంటున్న సైనిక కలలన్నీ కల్లలుగా మారిపోకతప్పదు. కనుకనే అమెరికా కాల్బలంలో కాకలుతీరిన సైన్యంగా పేరొందిన నౌకా సైన్యానికి చెందిన 8500 మంది సైనికులను శేవలం ఈ స్థావరం రక్షణ కోసం వినియోగించారు, దీనినిబట్టే, ఈ సైనిక స్థావరాన్ని అమెరికా ఎంత ప్రాణప్రదంగా ఎంచుకొంటున్నదో గ్రహించవచ్చు.

ఇక కాకలు తీరిన యోధులుగా పేరొందిన అమెరికా నౌకా సైన్యం నైతిక పాటవం ఎలా వున్నదో చూడండి: అమెరికన్ పత్రికా విలేకరుల కథనం ప్రకారమే దానంగ్ రక్షణకు నియమించబడిన నౌకాసైనికుల గుండెల్లో అనుక్షణం దాలా హెచ్చుగా వున్నదని, ఉరికి పాటుకొట్టే, చీమ చిటుక్కుమంటే అదురు పాటుతో తోటి సైనికులపైననే కాల్పులు సాగిస్తున్నారని, తత్పర్యవసానంగా ఇరి అయిపోతున్న నౌకా సైనికుల సంఖ్య గెరిల్లాల చేతిలో హతమవుతున్నవారి సంఖ్యకు సరిసాటిగా వున్నదని స్పష్టమవుతున్నది.

దక్షిణ వియత్నామ్‌లో వర్షఋతువు ఏ క్షణంలోనైనా ప్రారంభంకావచ్చు, వర్షాలు ప్రారంభమైతే, అమెరికా, సైగాన్ ప్రభుత్వ సాయుధశక్తులు కదలవు. ఆ సాయుధ శక్తులు కదలకపోతే, అమెరికా, సైగాన్ ప్రభుత్వ సైనికబలాలు కాలుదువలేవు.

పోనీ, ముట్టడించే వియత్‌కాంగ్ బలాలపై విమానాలద్వారా బాంబులు, రాకెట్లు తీసివేద్దామంటే, ఆకాశం మేఘావృతమై వుంటుంది కనుక, అదీ సాధ్యంకాదు.

కనుక వర్షఋతువు సమీపిస్తున్న కొంది అమెరికా సైనికాధికారుల గుండెల్లో రైళ్ల వేగంగా పరుగెత్తుతున్నాయి.

దానంగ్ స్థావరాన్ని కాపాడుకోగలమా అన్న భయ ఇప్పుడు అమెరికన్ సైనికాధికారులను పట్టుకు పీడిస్తున్నట్లు అమెరికన్ విలేకరులు బయట పెడుతున్నారు.

సైగాన్‌లో అస్థిరత

అమెరికా సైనిక వ్యూహంలో రెండవ కీలక స్థావరమైన నగరం సైగాన్.

ఈ నగరం వశమైన పుడుకణం వియత్నామ్ యుద్ధం సమాప్తమైనట్లే లెక్క వేసుకోవచ్చు.

ఎందుకంటే, అమెరికా నుంచి ఎగుమతి అయిన మందుగుండు సామాగ్రి, ఆయుధాలు అన్నీ సైగాన్‌లోనే వున్నాయి దక్షిణ వియత్నాం ప్రభుత్వం పంచప్రాణాలు ఈ నగరంలోనే కేంద్రీకృతమైవున్నాయి. జాతీయ విమోచన సంఘటన సైగాన్ ప్రాంతీయాలు అన్నీటిని హస్తగతం చేసుకొన్నాక సైగాన్ నగరమే కేంద్రం." ఇలాంటి సైగాన్ నగరంలోనే వియత్‌కాంగ్ గెరిల్లాలు, వీళ్ళల్లో చేసల్లాగా, అమెరికా బలగం కళ్ళుకప్పి, తిరగగడుగుతున్నారు. ఇటుమీదట ప్రతిరాత్రి ఎక్కడో ఒకచోట గెరిల్లా తుపాకుల ప్రేలుడు ధ్వని వినిపిస్తూనే వున్నది.

అమెరికా సైనికాధికారులు తమకు పరాజయం తప్పదేమోనన్న భీకరాగ్ని తమ పెళ్ళాం బిడ్డలను అమెరికాకు పంపించివేశారు. తాము మాత్రం ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని, అహర్నిశం జీవిస్తున్నారు.

సైగాన్‌లోని దనికవర్గాలు తమ సంపదనంతా నెమ్మదిగా విదేశాలకు తరలించివేస్తున్నారు, చివరకు అమెరికా సైనిక యంత్రాంగానికి కొంతభాగాన్ని అప్పుడే, సైగాన్ నుంచి తీర దూరతీర ప్రాంతానికి తరలించారు.

ఈ పరిణామాలన్నీ దేనినిసూచిస్తున్నాయి?



ప్రపంచ కార్మిక సమాఖ్య విజ్ఞప్తి

[శివ పేజీ తరువాయి]

గ్రామిక దినోత్సవాన్ని నిర్వహించమని కోరుతున్నాం.

యూరపు ఖండాన్నీ, యావత్తు ప్రపంచాన్నీ అపారమైన వేదనలకూ, విషాదానికీ, విధ్వంసానికీ గురిచేసిన జర్మన్ ఫాసిజం సైనిక తత్వాలపై మానవజాతి సాధించిన మన విజయం 20వ వార్షికోత్సవం ఈ మాసంనే జరుగుతూవుంది.

ఫాసిజం నిర్జించబడినా, తత్సంబంధిత సామ్రాజ్యవాదం కొనసాగుతూనే వుంది. అది ఏశ్యాఖండంలో కాంగో, వియత్నామ్, క్యూబాలలో వలె యీనాటికి వివిధ దేశాల ప్రజల స్వాతంత్ర్యానికి ముప్పుగానే నిలిచివుంది

అమెరికన్ సామ్రాజ్యవాదం వియత్నాంలో తన దురాక్రమణను తీవ్రతరపరుస్తున్నది. విషవాయువు ప్రయోగాలు జరుపుతున్నది. అమాయక ప్రజలపై మరణ బాంబులను విసురుతున్నది. అనేక అమానుష పద్ధతులను అనుసరిస్తున్నది.

అగ్నేయాసియాలో, యావత్తు మానవాళి మృత్యు ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నది. పశ్చిమ జర్మనీ ప్రభుత్వంలోనూ, వైన్యంలోనూ కీలక స్థానాలలో తిష్టవేసివున్న యుద్ధ నేరస్థులైన సామ్రాజ్యవాద వాణిజ్య విస్తరణనే వాంఛిస్తున్నారు. తద్వారా నిరుద్యోగ నిర్మూలన జరుగుతుంది. అందరికీ చేతినిండా పని లభిస్తుంది. కార్మిక ప్రజల జీవన స్థాయి పెరుగుతుంది. అడుగు, మొలాంటి వివక్షలూ లేకుండా వివిధ దేశాల మధ్య వాణిజ్య సంబంధాల పునరుద్ధరణ కోసం, వాటి విస్తరణ కోసం మనం డిమాండు చేయాలి

విశ్వ సామాజిక వ్యవస్థలుకల దేశాలలో జీవిస్తున్నప్పటికీ కార్మికులందరికీ ఉమ్మడి ప్రయోజనాలున్నాయి వివిధ జాతుల స్వాతంత్ర్యాన్ని హరించడంలో సామ్రాజ్యవాదులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ప్రజల స్వాతంత్ర్యం, శాంతి అనే లక్ష్యాలను మన సమాఖ్య స్వీకరించింది. తిరిగి యీ నాడూ వానినే పురస్కరిస్తూ వుంది

ఉదాత్తమైన ఆ ఆశయాలే ప్రపంచ కార్మిక సంఘాల రేవ మహాసభల కార్యాచరణ ప్రణాళికలో తిరిగివిర్యచించబడ్డాయి ఆ తత్వం లక్ష్యం సాధన కోసం సమాఖ్య తన కృషిని కొనసాగిస్తుంది.

ఐక్యతలోనే మనబలం యిమిడి వుంది ద్వితీయ ప్రపంచ పంగ్రాసు నిర్వరిచిన కటు గుణపాఠాలను విస్మరించరాదు. కార్మికవర్గ అవైక్యతే ఫాసిజం అవిష్కరణకూ, యుద్ధ ప్రళయానికూ దారితీసిందని మరచిపోకండి!

శాంతి, ప్రజాస్వామ్యం, సామాజిక అభ్యుదయాల సాధనకోసం కార్మికవర్గ అవ్యాప్తమైన స్థాయిలో ఐక్యం కావాలి

యావత్తు కార్మికవర్గానికి సంబంధించిన మన తక్షణ కోర్కెల సాధనకోసం జరిగే కృషిలో అన్యోన్యతకు ఎలాంటి అస్కారమూ లేదు.

* సమగ్రమైన ఉపాధుల కల్పన (నిరుద్యోగ నిర్మూలన)
* హెచ్చు వేతనాలు, జీవన ప్రమాణాల పెంపుదలను సాధించడం;
* వేతనాల్లో కోతలేకుండా పని గంటల తగ్గింపు;
* సాంఘిక భద్రతాపథకాల ఏర్పాటు, వాటిని అభివృద్ధి పరచడం;
* వేతనాలతో హెచ్చు శలవులను సాధించడం;
* ఉమ్మడి ఒప్పందాల వ్యవస్థను విస్తరింపజేయడం
* దేశం, జాతి, వర్ణం యిత్యాది ఆధారాలపై కార్మికవర్గాన్ని విభజించే వివక్షతలను రూపుమాపడం.
* గ్రామిక మహిళల యువకార్మికుల ప్రత్యేక కోర్కెలసాధన;
* ప్రపంచ శాంతి సాధనకృషి.

ఈ ఉమ్మడి కోర్కెల సాధనకృషిలో సమస్త దేశాల ఐక్యత మాత్రమే అవ్యవస్థితమైనదిగా పుడుగలదు. కార్మికులందరూ ప్రపంచ వాణిజ్య విస్తరణనే వాంఛిస్తున్నారు. తద్వారా నిరుద్యోగ నిర్మూలన జరుగుతుంది. అందరికీ చేతినిండా పని లభిస్తుంది. కార్మిక ప్రజల జీవన స్థాయి పెరుగుతుంది. అడుగు, మొలాంటి వివక్షలూ లేకుండా వివిధ దేశాల మధ్య వాణిజ్య సంబంధాల పునరుద్ధరణ కోసం, వాటి విస్తరణ కోసం మనం డిమాండు చేయాలి

వివిధ సామాజిక వ్యవస్థలుకల దేశాలలో జీవిస్తున్నప్పటికీ కార్మికులందరికీ ఉమ్మడి ప్రయోజనాలున్నాయి వివిధ జాతుల స్వాతంత్ర్యాన్ని హరించడంలో సామ్రాజ్యవాదులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ప్రజల స్వాతంత్ర్యం, శాంతి అనే లక్ష్యాలను మన సమాఖ్య స్వీకరించింది. తిరిగి యీ నాడూ వానినే పురస్కరిస్తూ వుంది

కార్మికవర్గ అంతర్జాతీయతా సూత్రానికి అనుగుణంగా, వివిధ దేశాల కార్మికోద్యమాల మధ్య సౌహార్ద (సరిపిది వర్గాల రాజకీయాలు పెంపొందించుకోవాలి; పరస్పర సంబంధాలను పెంచుకోవాలి, ఒప్పందాలు కుదుర్చుకోవాలి. రెండు దశాబ్దాలక్రితం ప్రపంచ కార్మిక సమాఖ్య వ్యవస్థాపనకు ఆధారమైన కార్మికోద్యమ ఐక్యత సాధన కృషిలో మరో అడుగు ముందుకు సాగాలి

ఈ సంవత్సరం అక్టోబర్ 5-23 తేదీల మధ్య వార్సాలో జరగనున్న ప్రపంచకార్మిక సంఘాల అరవ మహాసభ, కార్మికోద్యమ ఐక్యతకూ, సంఘీభావానికీ జరిపేందుగానూ, వ్యక్తం చేయడంలో అక్షిస్తున్నాం. వివిధ ప్రపంచ కార్మిక సంస్థలతో అనుబంధం కలిగివున్న అన్ని దేశాల కార్మికులు యీ మహాసభలో కలుసుకుంటారు. పరస్పరం తమ అనుభవాలను తెలియజేసుకుంటారు స్వేచ్ఛగానూ నిర్మొహమాటంగానూ తమ అభిప్రాయాలను పరస్పరం వ్యక్తం చేసుకుంటారు.

కార్మికోద్యమ అంతర్జాతీయ ఐక్యత పతాకముందుకు సాగిపోతాడు

* కార్మికవర్గ అంతర్జాతీయ సౌభ్రాతృత్వం వర్ధిల్లాలి.
* మేదినోత్సవం చిరస్థాయి అగుగాక!
* ప్రపంచ కార్మికులారా ఏకంకండి!

భారత విదేశాంగ విధానం

(శివ పేజీ తరువాయి)

గించినపుడు ప్రజాతంత్ర శక్తులకు బలమూ శక్తి ఉన్నవని పైపటలను సూచిస్తాయి.

వియత్‌నామ్ సమస్యపై ప్రభుత్వపు నిర్లక్ష్యమూలిన వైఖరిపై ప్రజల నిరంతర కార్యాచరణలవల్ల పరిణతి కల్గించి, అమెరికా సేనలు నమనమోగ్రవడంపై ప్రభుత్వం ఆందోళన తెలిపింది. ఆ తర్వాత వాయువు బాంబులు వేయడం మానివేయ వలసిందని అమెరికాను కోరింది. ప్రజల కార్యాచరణల పరితంగా ప్రభుత్వం అలా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది.

అణ్వాయుధాల సమస్య లేక "అణు చక్రం" అనబడే సమస్య మీదనగూడా పైన కూడా ప్రజాతంత్ర శక్తులు ఐక్య విధానాన్ని ప్రదర్శించి ప్రభుత్వం తన అవివేకమైనతదబాటును వదులుకొనేటట్లు చేయగలిగాయి. ఈ ముఖ్య సమస్యలపైన మన వదిశన్న

భారత శ్రామిక ప్రజా ఉద్యమంలో ఆవిర్భవించిన నూతనదశ

తమ ఆర్థిక కోర్కెలకు జతపరచి జాతీయ ప్రయోజనాలకోసం కార్మికవర్గం సాగిస్తున్న మహత్తర పోరాటాలు

భారత్ బంద్ లక్ష్యంతో సంగ్రామ్ సమితి ఆధ్వర్యాన ప్రాథమిక రూపంలో ఉద్యమ ఐక్యత

1964వ సంవత్సరంలోనూ, 1965 తొలి నాలుగు మాసాలూ మనదేశ శ్రామికప్రజల నిత్యజీవితంలో చాలా గడ్డురోజులు. ప్రభుత్వం దేశసంపద, ఉత్పత్తి, తదభివృద్ధికి బాధ్యులైన శ్రామికప్రజలపట్ల (పారిశ్రామిక కార్మికుల విషయంలోనేగాక స్వయంగా తన ఉద్యోగులవిషయంలో కూడా) తన బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించలేకపోయింది. పైగా పెట్టుబడిదారీ, దోపిడీవర్గాలపట్ల తన పక్షపాతాన్ని, తన ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక నైజాన్ని పదేపదే రుజువు పరచుకుంది. శ్రామిక ప్రజలు ప్రభుత్వ విధానాలను ఎక్కడి కక్కడ ప్రతిఘటించ బూనుతున్నారు పారిశ్రామిక సంబంధాల రంగంలో సమ్మెలు, పోరాటాలు, పని నిలుపుదలలు బంద్‌లు మొదలైన వివిధ రూపాల్లో ఈ ప్రతిఘటన యీ పదహారుమాసాల కాలంలో బాగా ప్రస్ఫుటమైంది శ్రామిక ప్రజల ముందున్న అత్యవసర సమస్యల పరిష్కారాని కోసం అఖిలభారత సంగ్రామ్ సమితి నాయకత్వాన, దేశవ్యాపిత ఉద్యమానికి సన్నాహాలు జరుగుతున్న తరుణంలో మే దినోత్సవం సందర్భంగా యీ పోరాటాలనూ, ఉద్యమాలనూ, తత్సంబంధమైన నిర్మాణ సమస్యలనూ యీ వ్యాసంలో దిఙ్మాత్రంగా రచయిత సమీక్షిస్తారు.

నానాటికీ అధ్వాన్నమౌతున్న తమ నిత్యజీవిత పరిస్థితులవల్ల, అందుకు మూలమైన ప్రభుత్వ విధానాలపట్ల శ్రామిక ప్రజల అగ్రహావేశమూ, దాని కార్యాచరణా 1964 పారిశ్రామిక సంబంధాలలో స్పష్టంగా వ్యక్తమయినది. 1964 సంవత్సరంలో పారిశ్రామిక వివాదాల సంఖ్య 2035 కు పెరిగింది. ఈ వివాదాల కారణంగా నష్టమయిన పని దినాల సంఖ్య 1957 దరిమిలా 3 సంవత్సరాలలో 1958 నాటి గరిష్ట స్థాయికి చేరింది.

1957-1964 సంవత్సరాల మధ్య పారిశ్రామిక సంబంధాల స్థితిని ఈ క్రింది పట్టిక తెలియజేస్తుంది :

సంవత్సరం	వివాదాల సం॥	కార్మికుల సంఖ్య	పని దినాల నష్టం
1957	1630	8, 33 371	64 29, 319
1958	1524	9, 28. 566	77, 07. 565
1959	1531	8, 93. 816	58, 38, 146
1960	1583	9. 36. 265	65, 36, 517
1961	1357	5, 11, 860	49, 18, 755
1962	1491	7, 05. 659	61, 20 578
1963	1471	5, 63, 121	32, 66, 524
1964	2035	9. 36. 456	72, 66, 298

మనదేశంపై చైనా దాడి జరిగిన దరిమిలా పారిశ్రామిక శాంతి తీర్మానంఅమల్లోకి వచ్చింది. పెట్టుబడిదారీవర్గమూ, ప్రభుత్వమూ తన వక్ర విధానాలద్వారా ఆ తీర్మానం అమలుకు అనేక అవరోధాలు కల్పించినా, కార్మికవర్గం దేశ ప్రయోజనాలపట్ల తన బాధ్యతను నిర్వర్తించడంలో యెంతో అత్మసంయమనం చూపింది. 1963 లో పారిశ్రామిక వివాదాల కారణంగా నష్టమైన పనిదినాల సంఖ్యక్రితం సంవత్సరం కంటే సగానికిపైగా తగ్గడానికి కారణమిదే. తరిగి 1964 లో పరిస్థితి పూర్తిగా విపమించడం కార్మిక ప్రజల తీవ్ర ఆగ్రహంగానీ, వారిలో పెల్లుబికిన తీవ్ర ఆశాంతిని వ్యక్తం చేస్తున్నది.

ఈ ఆందోళన శ్రామిక ప్రజలలోని అన్ని వర్గాలనూ వ్యాపించింది. పారిశ్రామిక కార్మికులతోబాటే కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగులూ, బ్యాంకులు, జీవితబీమా సంస్థల సిబ్బందీ పని చేసే ఉద్యోగులూ, ఉపాధ్యాయులూ, వైద్య సర్వీసుల పనివారు సైతం తమ్మే పోరాటాలకూ, వివిధ రూపాల్లో ఆందోళనలకు ఉపక్రమించారు.

ప్రణాళికలంటూ అమలు జరుపుతున్న ధరల వ్యవస్థమీద ప్రభుత్వానికి పూర్తిగా కంట్రోలులేదు. పరిణామంగా వస్తువులన్నింటి ధరలు పెరిగిపోతున్నవి. అందువల్ల ప్రణాళికా లక్ష్యాలు తారుమారుకావడం అలావుంచి జీవితావసర వస్తువులకు సంబంధించినంత వరకు స్థిరాదాయం కలిగిన శ్రామిక ప్రజల జీవితం నానాటికీ దుర్భరమైపోతూంది.

ప్రభుత్వం తయారు చేయించే సూచికల మేరకు చూచినా (వాటిలో జరిగే దగా, తారుమారు తతంగాలపంగతి అలావుంచి) 1964వ సంవత్సరం జనవరి, డిసెంబరు మాసాలమధ్య అఖిల భారత వినిమయ వస్తువుల ధరల సూచికలో 1949 సంవత్సరం వంద పాయింట్లనే ప్రాతిపదికపై 24 పాయింట్ల పెరుగుదల కనిపించింది.

1964	జనవరి	140 పాయింట్లు
	ఫిబ్రవరి	142 ,,
	మార్చి	143 ,,
	ఏప్రిల్	144 ,,
	మే	147 ,,
	జూన్	150 ,,
	జూలై	154 ,,
	ఆగస్టు	156 ,,
	సెప్టెంబరు	159 ,,
	అక్టోబరు	162 ,,
	నవంబరు	163 ,,
	డిసెంబరు	164 ,,
1965	జనవరి	165 ,,

1964 వ సంవత్సర కాలంలో ప్రత్యేకించి ఆహారవస్తువుల చోటు ధరల్లోకూడా విపరీతమైన పెరుగుదల కన్పించింది.

(1952-1953 సంవత్సరం 100 పాయింట్లు ప్రాతిపదికపై ఆహార వస్తువుల చోటుధరల సూచిక యీ క్రింది విధంగా వుంది :)

1964	జనవరి	154 7
	ఫిబ్రవరి	140,5
	మార్చి	142.0
	ఏప్రిల్	142 6
	మే	147.8
	జూన్	153 5
	జూలై	159.3
	ఆగస్టు	165.1
	సెప్టెంబరు	169.5
	అక్టోబరు	168.8
	నవంబరు	163.5
	డిసెంబరు	166.0
1965	జనవరి	167.9
	ఫిబ్రవరి	160.5

శ్రామిక ప్రజలు ఎప్పటి కప్పుడు తమ నిజ వేతనాల స్థాయి పరిపోతుండా కాపాడుకోవేలుండుకు పోరాడాల్సి వస్తున్నది. గత 16 మాసాలలో హెచ్చు వేతనాల కోసం, కరువు భత్యం రేట్ల పెంపుదల కోసం జరిగిన పోరాటాల తీవ్రత యీ విషయాన్నే సూచిస్తున్నది.

నిజ వేతనాలు

వివిధ పరిశ్రమల్లో నెలకు 200 రూపాయల ఆదాయం పొందే పనివారి నిజవేతనాల స్థితిని యీ క్రింది పట్టిక తెలియజేస్తుంది :

(ప్రాతిపదిక సంవత్సరం 1951=100 పాయింట్లు)

సంవత్సరం	ద్రవ్య రూపంలో వేతనాల సూచి	ఆహార వినియోగ ధరల సూచి (1951=100)	నిజ వేతనాల సూచి 2 కా × 100 / కా
1952	107,1	93.1	109.2
1953	107,7	101.0	106.6
1954	107.7	96.2	112.0
1955	113.1	91.4	123.7
1956	115.4	100.0	115.4
1957	120.8	105.7	114.8
1958	122.3	110.5	110.7
1959	126 4	115.2	109.7
1960	134.4	118.1	113.8
1961	138.8	120.0	115.5
1962	144.0	123.8	116.3
1963	139.0	127.6	108.9

వేతన సంఘాలు

కార్మికవర్గం ఎక్కడికక్కడ తన వేతనాలను పెంచుకొనేటందుకు పోరాడటంతోపాటు అఖిలభారత స్థాయిలోనూ, కనీస ప్రాంతాల వారిగానైనా వేతన వ్యవస్థలోనిజ రాదక స్థితి తొలగింప బడాలని ఆందోళన చేస్తూ వుంది. అందుకు పరిణామంగా 1957 దరిమిలా ఈ సంవత్సరం ఏప్రిల్ 6 నాటికి మొత్తం 18 వేజ్ బోర్డులు యేర్పడ్డవి.

వాటిలో కార్మికుల సంఖ్య పని దినాల నష్టం యేర్పాటైన 5 సంవత్సరాలలోనూ యింతవరకు అది ఎలాంటి నిదేశికా రూపొందించలేక పోయింది.

మరికొన్ని బోర్డులు తమ నివేదిక సమర్పణలో జరుగుతున్న జాగు కారణంగా వెనకటి దపాలుగా కార్మికుల తృప్తి ఏర్పాటు చేశాయి.

జూట్ (కాటన్), సిమెంట్ పరిశ్రమల్లో మొదటిసారి ఏర్పాటు చేసిన బోర్డుల కాలం యేర్పాటై 5 సంవత్సరాలయినా యింతవరకు అది ఎలాంటి నివేదికా రూపొందించలేక పోయింది.

పరిశ్రమలు తమ నివేదిక సమర్పణలో జరుగుతున్న జాగు కారణంగా వెనకటి దపాలుగా కార్మికుల తృప్తి ఏర్పాటు చేశాయి.

జూట్ (కాటన్), సిమెంట్ పరిశ్రమల్లో మొదటిసారి ఏర్పాటు చేసిన బోర్డుల కాలం

శ్రీ టి. యల్. నరసింహారావు

పరిమితి తీసివేయడంవల్ల రెండవసారి బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది.

వేజ్ బోర్డులు త్రైపాక్షిక సంస్థలు. వాటిలో కార్మికుల ప్రతినిధులు యజమానుల ప్రతినిధులూ గూడా వుంటారు. కాగా వాటి నిర్ణయాలు చాలా సమితులకు లోనై, రాజీ రూపంలో వుంటూ వుంటాయి. అలాంటి యేకగ్రీవమైన నిర్ణయాలను పైకం అమలు జరిపించుకోనేటందుకు కార్మికులు విర్యరాహిత్యంగా పోరాడాల్సి వస్తున్నది. యజమానులు వాటి అమలుకు అడుగడుగునా ప్రతి బంధకాలు కల్పిస్తున్నారు. ప్రభుత్వం కార్మికుల తృప్తి లక్ష్యంగా కలిగి వుంది.

ఈ దశలో కొన్ని చోట్ల కార్మికులు సగటు రూపంలో సౌకర్యాలకోసంగాక హక్కుదాన్యం సరవరాకోసం గూడా ఆందోళన చేశారు. బార్బిల్‌లోని ఎన్నాయక్ గనుల కార్మికులు, కొచ్చిన్‌లోని కార్మికులు అలాంటి సౌకర్యాలు పొందించుకున్నారు.

కనీస వేతనాలు

స్వతంత్రంవచ్చి 17 సంవత్సరాలు గడిచినా మనదేశంలో అన్నివర్గాలమధ్యనూ కనీస, కనిష్ఠవేతన రైతా అమలుజరగడంలేదు. వివిధ రాష్ట్రాలలో కార్మికులు కనీస వేతన సంఘాలనియాసు కొన్ని సాధించుకొనేటందుకూ, అవి యేర్పడినదోట వాటి సిఫార్సుల మేరకు ఆ వేతనాలను అమలు జరిపించుకొనేటందుకూ పోరాడుతూ వున్నారు.

కేంద్ర ప్రభుత్వం తెలియజేస్తున్న కనీస వేతనం మేరకే, కనీస వేతనం కలిగిన రాష్ట్రాలలో కొన్ని పరిశ్రమలకు నిర్ణయించబడిన కనీస వేతనాలు రోజుకు ఒకరూపాయి నుండి తక్కువగా వున్నాయి.

సి. పి. డబ్ల్యు. డి. పనివారికి కేంద్ర ప్రభుత్వమే స్వయంగా మద్రాసు, మధ్యప్రదేశ్‌లలో రోజుకు రూపాయికంటే తక్కువ వేతనాలను నిర్ణయించింది. అనేక పరిశ్రమల యజమానులు కనీస వేతనాలను సైతం అమలు జరపకుండా, కోర్టుల కెక్కడం, తమ పరిశ్రమలకు అపాదితస్థోమత గూడా లేదని వాదించుతున్నారు.

ఈ రంగం పట్ల సంఘటిత కార్మికోద్యమం, ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరంవుంది.

కరువు భత్యం

వినిమయ వస్తువుల ధరలు, సాధారణ సర్వేసూత్రంలో జీవనవ్యయం నానాటికీ పెరుగుతూ వున్నందువల్ల స్థిరాదాయవర్గాల నిజ వేతనాల క్రమాణం నానాటికీ దిగజారిపోతూ వుంది. ఈ పరిస్థితి తట్టుకొనేందుకు వారు కరువు భత్యం కలిగి వుంది.

ఈ దశలో కొన్ని చోట్ల కార్మికులు సగటు రూపంలో సౌకర్యాలకోసంగాక హక్కుదాన్యం సరవరాకోసం గూడా ఆందోళన చేశారు. బార్బిల్‌లోని ఎన్నాయక్ గనుల కార్మికులు, కొచ్చిన్‌లోని కార్మికులు అలాంటి సౌకర్యాలు పొందించుకున్నారు.

త్రైపాక్షిక సమావేశంలో అఖిల భారత వివిధ వస్తువుల ధరల సూచికల్లో 8 పాయింట్ల మేరకు పెరగడాలు వున్నట్లు ఒప్పుకోవలసి వచ్చింది. కాస్త్రీయంగా తమ కరువుభత్యంలో కొంత మొత్తం అదనంగా రాబట్టుకున్నారు. దివిలీస్ నెంబర్ తీరవలసినా ఉద్యోగులకు గూడా యీ సౌకర్యం వర్తింప జేయబడింది.

ప్రభుత్వ రంగంలోవున్న సెంట్రల్ యాంటి బయోటిక్స్ పనివారు మెహెర్ ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు ఎక్కిన మేనేజిమెంటును సమ్మెద్వారా లొంగదీయగలిగారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు 1964 జనవరినుండి తలకు రు 25 చొప్పున తాత్కాలిక భృతి ఇవ్వడానికి మేనేజిమెంటు అంగీకరించింది.

1964 జనవరి నుండి కేంద్ర ప్రభుత్వం కొన్ని నగరాలను అప్‌గ్రేడ్ చేసింది. తద్వారా ఆ నగరాలలో పని చేసే కేంద్ర ఉద్యోగులకు ఇళ్ల అద్దెం అలవెన్సు, సిటీ కాంపెన్సేటరీ అలవెన్సులు పెరిగాయి.

వేతనాల విషయంలో మూర్మగోవా, కలకత్తా ట్రామ్స్, బాటాషూ కంపెనీ, మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీలలో కొన్ని అవార్డులు ఒప్పందాలు జరిగాయి. బెంగుళూరులో ప్రభుత్వ అధ్వర్యాన నిర్వహింపబడుతున్న టెలిఫోన్ పరిశ్రమ కార్మికులకు కూడా మధ్యవర్తి తీర్పువలనా

శ్రీ టి. యల్. నరసింహారావు

తాత్కాలిక భృతి లభించింది.

ఈ దశలో కొన్ని చోట్ల కార్మికులు సగటు రూపంలో సౌకర్యాలకోసంగాక హక్కుదాన్యం సరవరాకోసం గూడా ఆందోళన చేశారు. బార్బిల్‌లోని ఎన్నాయక్ గనుల కార్మికులు, కొచ్చిన్‌లోని కార్మికులు అలాంటి సౌకర్యాలు పొందించుకున్నారు.

త్రైపాక్షిక సమావేశంలో అఖిల భారత వివిధ వస్తువుల ధరల సూచికల్లో 8 పాయింట్ల మేరకు పెరగడాలు వున్నట్లు ఒప్పుకోవలసి వచ్చింది. కాస్త్రీయంగా తమ కరువుభత్యంలో కొంత మొత్తం అదనంగా రాబట్టుకున్నారు. దివిలీస్ నెంబర్ తీరవలసినా ఉద్యోగులకు గూడా యీ సౌకర్యం వర్తింప జేయబడింది.

ప్రభుత్వ రంగంలోవున్న సెంట్రల్ యాంటి బయోటిక్స్ పనివారు మెహెర్ ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు ఎక్కిన మేనేజిమెంటును సమ్మెద్వారా లొంగదీయగలిగారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు 1964 జనవరినుండి తలకు రు 25 చొప్పున తాత్కాలిక భృతి ఇవ్వడానికి మేనేజిమెంటు అంగీకరించింది.

1964 జనవరి నుండి కేంద్ర ప్రభుత్వం కొన్ని నగరాలను అప్‌గ్రేడ్ చేసింది. తద్వారా ఆ నగరాలలో పని చేసే కేంద్ర ఉద్యోగులకు ఇళ్ల అద్దెం అలవెన్సు, సిటీ కాంపెన్సేటరీ అలవెన్సులు పెరిగాయి.

వేతనాల విషయంలో మూర్మగోవా, కలకత్తా ట్రామ్స్, బాటాషూ కంపెనీ, మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీలలో కొన్ని అవార్డులు ఒప్పందాలు జరిగాయి. బెంగుళూరులో ప్రభుత్వ అధ్వర్యాన నిర్వహింపబడుతున్న టెలిఫోన్ పరిశ్రమ కార్మికులకు కూడా మధ్యవర్తి తీర్పువలనా



తొలి సోషలిస్టు విప్లవరాజ్యసంస్థాపకులైన సోవియట్ ప్రజలు మాస్కోలో మేదినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

వివిధ కేంద్రాలలో అమలుజరిగే కరువుభత్యం రేట్లలో వివరీతమైన వ్యత్యాసా లుంటున్నవి.

పశ్చిమబెంగాల్‌లో ఇంజనీరింగ్ పరిశ్రమ సమ్మెద్వారా రాష్ట్రవ్యాపిత ఆందోళన జరిపి 1964 అగస్టులో తాత్కాలికంగా నెలకు రు10 చొప్పున కరువుభత్యం హెచ్చింపు పొందినారు. అస్సాంరాష్ట్రంలోనూ అదేమోతాదులో 11 పరిశ్రమల్లో కరువుభత్యం పెంచబడింది. ఆ రెండు రాష్ట్రాల్లో నూ ప్రభుత్వాలు యీ హెచ్చింపును అమలు జరిపేటందుకు దేశ రక్షణ నిబంధనలను వినియోగించాయి.

సూచికలతోజతపరిచి కరువుభత్యం చెల్లించే పద్ధతి అమల్లో వున్న పరిశ్రమల్లో యేటో ఒక రూపంలో కరువుభత్యం పద్దరాలు జరుగుతూ వున్నవి. సిమెంటు, చెక్కెర మొదలైన పరిశ్రమల్లో ఇలాంటి యేర్పాటు వుంది.

బ్యాంకింగ్, జీవిత పరిశ్రమలో పని చేసే వారికి సూచికల్లో తేడా కనుగొన జరిగిన పరిణామంగా 8 పాయింట్ల మేరకు కరువుభత్యం పద్దరాలు జరిగింది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా దాస్ కమిషన్ సిఫార్సుల వలన కరువు భత్యం పెరిగింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు యీ దశలో కరువు భత్యం కోసం పెద్దగా ఆందోళనోద్యమాలు నిర్వహించారు.

పశ్చిమ బెంగాల్ మరికొన్ని రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులూ, కేంద్ర ఉద్యోగులూ, ఇతర మధ్యతరగతుల వారితో కలిసి ఐక్యపోరాటాలు నిర్వహించారు.

ఈ దశలో దేశమంతటా ఉపాధ్యాయులు గూడా నిరంతర ఆందోళన జరిపి, కరువు భత్యం రేట్లలో పెంపుదలసాధించుకో గలిగారు.

కరువుభత్యం రేట్లను, జీవన వ్యయ సూచికలలో జతపరచాలనే సూత్రాన్ని 1963 డిసెంబరులోనే స్టాండింగ్ లేబర్ కమిటీ అమోదించింది. 1964 జూలైలో జరిగిన త్రైపాక్షిక కార్మిక మహాసభ ఈ సూత్రాన్ని పునరుద్ఘాటించింది. అయినా ప్రభుత్వం దానిని అమలుజరిపేటందుకు ఎలాంటి నిర్దిష్టమైన చర్యా తీసుకోలేదు.

ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో సర్వత్రా కరువుభత్యాన్ని, జీవనవ్యయం పెరుగుదలతో జతపరిచే సమన్యపైనా, సూచికల పెరుగుదలకు పూర్తిగా పరిహారం (ఫుల్ న్యూట్రలైజేషన్) సాధించేటందుకు కార్మికోద్యమం కృషి చేయవలసి వుంది.

కేంద్ర ఉద్యోగుల డి. ఏ. సమస్య పరిశీలించేటందుకు యేర్పాటయిన దాస్ కమిషన్, పూర్వపు పేకమిషన్‌పార్శ్వాలా పూర్తిగా కార్మిక ప్రయోజనాలకు విరుద్ధంగా వుందని నిర్ధారణ చేసింది. ఆ సూత్రాన్ని మార్చడం అవసరమని చెప్పింది.

సూచికలసమస్యపై పోరాటం

వినిమయ వస్తువుల ధరల, జీవనవ్యయ సూచికలలో జరుగుతున్న జంతకోణాలు, దగాలు గురించి బొంబాయిలోనూ, అహ్మదాబాద్‌లోనూ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఇతర నాయకులు, కరువుభత్యం, బోనస్ సమస్యలపైనే జరిగాయి.

1963 అగస్టు 20 వ తేదీన 'బొంబాయి బంద్' జరిగింది.

ఈ బంద్ అనేది దేశ స్వాతంత్ర్యానికి దరిమిలా మన కార్మికవర్గం వ్యక్తపరచిన ఒక కొత్తపదం. ఒకకొత్త పోరాటరూపం. బంద్ అంటే అచ్చంగా కార్మికుల జనరల్ సమ్మె మాత్రమేకాదు. కార్మికవర్గం నాయకత్వాన శ్రామిక ప్రజలంతా పాల్గొనే ఐక్యపోరాటం అది జనరల్ సమ్మె. అందులో చాలా ప్రధానమైన పాత్ర వహిస్తుందనేది నిజమే. తోడ్తో అన్ని తరగతుల ప్రజలూ అన్ని రకాలకార్యకలాపాలనూ నిలిపివేయడం అనేది అందులో విశేషం.

బొంబాయి బంద్ పలితంగా సూచికలలో జరుగుతున్న మోసాలపైదర్యాప్తు జరిపేటందుకు లంకడ్‌వాలా కమిటీ అనే పేర మహారాష్ట్ర ప్రభుత్వం ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది. ఈ సూచికల దగా వ్యవహారాన్ని తొలిపొరగా బయటపెట్టి ఈ బంద్‌పోరాటానికి పిలుపిచ్చింది ఏ ఐ టి యు సి యే. తదుపరి అహ్మదాబాద్ కార్మికులుగూడ తమబొంబాయి సోదరుల అనుభవాన్ని అనుసరించారు. ఆ రాష్ట్రంలో కూడా సూచికల దర్యాప్తుకోసం నిపుణుల కమిటీ యేర్పరిచింది.

అప్పటికే బోనస్ కమిషన్ యేర్పాటై సంవత్సరం పైగా కావచ్చింది. కమిషన్ నివేదిక వెలువడటంలో జరుగుతున్న జాగు, ధరలు, కరువు భత్యం సమస్యం ఒత్తిళ్ళ కార్మిక వర్గాన్ని తీవ్రంగా కలత పెట్టసాగాయి. బొంబాయి, బంద్ అనుభవం కార్మిక వర్గం ఐక్య కార్యాచరణ అవశ్యకతను మరింత విస్పష్టం చేసింది. నూతన ఉత్తేజాన్ని, ఆత్మ విశ్వాసాన్ని కలిగించింది.

బ్యాంకులు, సూనెపరిశ్రమ, ఎగుమతి దిగు

(మిగతా 6 వ పేజీలో)

రాణి - వాణి సంభాషణ

రాణి :- వాణీ చాలా రోజులకు వచ్చావే !
నీవు చేసిన మేలు యెప్పటికి మరువలేము.

వాణి :-అవునా ! నేను చేసిన మేలేమిటి ?

రాణి :-మేలేమిటా ? నీవు మరచిపోయినావు. నీ సంగతి ప్రకారం మేము అశోకా కాండల్ వుడ్ పౌడర్సు వెంటనే తెప్పించుకొని క్రమముగా ఉపయోగించు చున్నాము. అప్పటినుంచి మనుజగుల్లడుగానీ, దర్మం పెల్లుబగానీ, దర్మం మండుడుగానీ యేమీలేవు. నేనని బాధ తెలియనేలేదు.

వాణి :-అదీ సంగతి. అందుకనే నాతమని చెప్పాను. మే మంతా నీదినే వాడుచున్నాం.

రాణి :-అది కాదే, ఇంతకొద్దినవారంతా యేమి పెండు రాసుకొన్నారని ఒకటేగోల.

వాణి :-తదుపరు స్నానానంతరం పొడరు వేసుకుంటే పాయుత్రం వరకు పరిమళం వదలదు. అశోకాకాండల్ పౌడర్సు (Asoka Sandel Powders) గుణమే కాదు, మంచి పరిమళమును కలిగినవి, ఇప్పుడు అందరూ వీటినే ఉపయోగించడం మొదలుపెట్టారు.

రాణి :-అందుకే కాబోలు. మొన్నను నంపితే, డుకాణాదారుడుఅయిపోయాయనిచెప్పారు అంత డిమాండు యేర్పడింది కాబోలు. కంపెనీకే వ్రాస్తాను, అడ్రసు చెప్పు.

వాణి :- విజయా కెమికల్స్
పరశువాకం, పెపేరీ, మద్రాసు-7

మ్యాన్స్‌ఫీల్డ్
కండ బలంగల టైర్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

ట్రక్ టైర్ నుంచి మీకు ముళ్ళంగా కనపించింది ఏమిటి? భద్రత్వం, భద్రతం...కండబలం! మ్యాన్స్‌ఫీల్డ్ కొనండి...కండ బలం గల టైర్. □ ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి తయారుచేయబడుతుంది. ప్రమాణమను పరిధి యుండుటవల్లను, అంతిమపైన కోరదశవరకు అధిక జీవితము, అధిక భద్రత, అధిక స్థిరపరత, ఎక్కువసార్లు రీట్రెడ్ చేయుట అనుకూలత, అధిక అదనపు హామీ శక్తి కలుగజేయుచున్నవి.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు: క్రాస్‌బంధ, 'మల్టి మైలర్', 'సూపర్', కార్టర్లు, 'ట్రక్ ట్రెడ్', జంగా మ్యాన్‌ఫీల్డ్‌లకు మరియు స్కూటర్ సైకిళ్లకు కూడా టైర్లు గలవు ...

ప్రత్యేకంగా రీన్‌ఫోర్స్ చేయబడిన షోల్డర్. అత్యధిక తన్నత, దీర్ఘకాల మన్నిక కోసం. ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరు కున్న నిర్మాణ సుందరి రోడ్డుపరి స్థిరంగా ఇవ్వగలదని.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఎ వారి సహకారంతో మద్రాసు రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మింపబడినవి.

MRF

ఈ పేటెంటుగల టైర్ నిర్మాణ అనుభవం గల కంపెనీ

మరికొన్ని పరిశ్రమల మేరకైనా వేతనాల్లో వ్యత్యాసాలను వద్దు బాటుచేయ వీలైంది. తమ వేతనాల విషయంలో ఒక్కో పరిశ్రమకు చెందిన కార్మికులు తమ కోర్కెలను సమన్వయ పరచుకొని ఐక్యంగా కోర్కెలను రూపొందించుకోగలుగుతున్నారు.

వేజ్‌బోర్డులకు నిర్దిష్టమైన పని విధానం లేదు. వాటి నివేదికల సమర్పణలో చాలా జాగు జరుగుతున్నది. శీ శోటల వేజ్‌బోర్డు చేశారు.

కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగుల వేతనవ్యవస్థనూ, పని పరిస్థితులను దర్యాప్తు చేసేటందుకు పేకమిషన్లు యేర్పాటయినవి.

అవార్డులు; ఒప్పందాలు

ఈ దశలో చేశారు అవార్డు పొందిగింపుకు వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాపిత ఆందోళన జరిపారు. 1964 జూలైలో ప్రభుత్వం యీ అవార్డు కాలపరిమితి పొడిగింపు

అనుగుణమా కరువుభత్యం రేట్లు హెచ్చింపుకోసం పోరాడాల్సి వస్తున్నది.

దరంపై ప్రభుత్వానికి అదుపులేకుండా ప్రణాళికలంటూ అమలు జరుగుతున్న మనదేశంలో కరువుభత్యంకోసం కార్మికులు. ఉద్యోగులు జరిపే పోరాటాలకు ప్రత్యేక ప్రాముఖ్యత యేర్పడుతూ వుంది.

జీవనవ్యయ సూచికలతో జతపరిచి కరువు భత్యం అమలు జరుగుతున్న పెద్దపరిశ్రమ మనదేశంలోకల్లా భారీపరిశ్రమ ఒక్కటే. అందునా

వరుస నెం.	వేజ్ బోర్డు	ఏర్పాటైన తేదీ	నివేదిక సమర్పించిన తేదీ	తాత్కాలిక భృతి
1.	జూట్ (కాటన్) మొదటి వేజ్‌బోర్డు	30- 3-1957	2- 8-1960	
2.	తక్కెర పరిశ్రమ	26-12-1957	7-12-1960	
3.	దాస్ వే - కమిషన్	ఆగస్టు 1959	30-11-1959	
4.	టాగ్లు గనుల అర్బిట్రేషన్ తీర్పు (సింగరేణి. అస్సాంగనులు మినహా)	1959	1960	
5.	బ్యాంక్ ఉద్యోగుల వేతనర్ ట్రిబ్యునల్	ఆగస్టు 1960	మే 1962	
6.	టీ తోటలు	5-12-1960		(రెండవ దఫా) ఉత్తరాది ప్రాంతంలో రోజుకు 7 పైసల నుండి 10 పైసలు దక్షిణాదిలో 7 మొదలు 14 పైసలు
7.	కాఫీ తోటలు	5-12.1960	1965	మైసూరు, కేరళ, మద్రాసు రాష్ట్రాల్లో స్థానిక రు. 10 నుండి రు. 22 వరకు మినహాయింపబడిన కాఫీ తోటల స్థానిక మద్రాసు, కేరళ రాష్ట్రాలలో నెలకు రు. 7.50, లేదా రోజుకు 20 పైసలు (1-7-1964 నుండి 31-12.1964 వరకు)
8.	రబ్బరు తోటలు	7- 7-1961	4- 3-1965	
9.	తుక్కు - ఇనుము	5- 1-1962		1-8-1964 నుండి నెలకు రు. 5 లు
10.	టాగ్లు గనులు	10- 8.1962		1963 లో తొలిసారి రోజుకు 37 పైసలు, లేదా నెలకు రు. 9-75 1965 జనవరి నుండి రెండవసారి రోజుకు 19 పైసలు. లేదా నెలకు రు. 4.87
11.	ఇనుపరాయి - దొలోమైట్	3- 5-1963		రు. 7.50 మొదలు రు. 13 లనెలకు. ప్రభుత్వం తుదితీర్పును 28-8-64 న ఆమోదించింది
12.	వర్కింగ్ జర్నలిస్టులు	12-11-1963		
13.	పత్రికా ఆఫీసులో పనిచేసే ఇతర ఉద్యోగులు	25- 2-1964		1-5-1964 నుండి నెలకు రు. 5 మొదలు రు. 15 వరకు
14.	జూట్ (కాటన్) 2 వ బోర్డు	12- 8-1964		
15.	సిమెంటు (2 వ బోర్డు)	2. 9-1964		
16.	ఇంజనీరింగ్	12-12-1964		
17.	బోర్డు - దాస్	డిసెంబరు 1964		1-10-1964 నుండి కేంద్ర ఉద్యోగుల వలెనే డి. ఏ. రు. 7.50 మొదలు రు. 50 ల వరకు
18.	టీ రసాయనాలు, ఎరువులు	8- 4-1965		

ఈ వేజ్‌బోర్డులద్వారా కొన్ని పరిశ్రమల మేరకైనా వేతనాల్లో వ్యత్యాసాలను వద్దు బాటుచేయ వీలైంది. తమ వేతనాల విషయంలో ఒక్కో పరిశ్రమకు చెందిన కార్మికులు తమ కోర్కెలను సమన్వయ పరచుకొని ఐక్యంగా కోర్కెలను రూపొందించుకోగలుగుతున్నారు.

వేజ్‌బోర్డులకు నిర్దిష్టమైన పని విధానం లేదు. వాటి నివేదికల సమర్పణలో చాలా జాగు జరుగుతున్నది. శీ శోటల వేజ్‌బోర్డు

కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగుల వేతనవ్యవస్థనూ, పని పరిస్థితులను దర్యాప్తు చేసేటందుకు పేకమిషన్లు యేర్పాటయినవి.

అవార్డులు; ఒప్పందాలు

ఈ దశలో చేశారు అవార్డు పొందిగింపుకు వ్యతిరేకంగ

భారత శ్రామిక ప్రజాఉద్యమం

(పేజీ తరువాయి)

మతి వ్యాపారాల జాతీయకరణ. ప్రభుత్వమే ఆహారధాన్యాల వర్తకాన్ని నిర్వహించాలంటూ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు యిచ్చిన నినాదాలు ప్రజాతంత్రవాదులనూ, శక్తులనూ బాగా ఆకర్షించాయి. అఖిల భారత స్థాయిలో ఈ కోర్కెల పాధాన్యత సమస్యలూ కార్యాచరణ అవసరం గుర్తించబడింది.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కరుపుభత్యం, బోనస్, జాతీయకరణ సమస్యలపై బొంబాయిలో 1963 డిసెంబర్ 13-15 తేదీలలో ఒక అఖిలభారత మహాసభ నేర్పాటు చేసింది. ఈ సభలో శ్రామికప్రజల జాతీయ ఆందోళన కమిటీ యేర్పాటయింది.

శ్రామిక ప్రజల కోర్కెలను తెలియజేసే 11 సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను యీ మహాసభ రూపొందించింది.

1964 జనవరి 12, 13 తేదీలలో యీ ప్రణాళికలోని అంశాలను బలపరుస్తూ సభలూ సమావేశాలు, సదస్సులూ జరపాలని మహాసభ పిలుపునిస్తుంది.

అనేక రాష్ట్రాలలో యీ కార్యక్రమం బాగా జయప్రదంగా జరిగింది.

త్రిదశ పోరాటం

జాతీయ ఆందోళన కమిటీ సమావేశం 1964 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరిగింది. బొంబాయి మహాసభ దరిమిలా వచ్చిన సవరణలను యీ సమావేశం సమీక్షించి ఒక త్రిదశ పోరాట కార్యక్రమాన్ని నిర్ణయించింది.

(1) ఫిబ్రవరి 20 22 తేదీల్లో దేశమంతటా మొదటి దశ కార్మిక సంఘాల నాయకుల, కార్యకర్త విరాహార వ్రతాలు, (2) మార్చి 7 వ తేదీన వివిధ ప్యాక్టరీల గేట్లముందు 15 నిముషాలపాటు ప్రదర్శనలు (3) ఏప్రిల్ 6 వ తేదీన పార్లమెంటుముందు జాతీయ సత్యాగ్రహం. తదుపరి యీ తేదీని ఏప్రిల్ 15కు మార్చడం జరిగింది.

మొదటిదశలో దేశమంతటా 50,000 మంది కార్మికనాయకులూ, కార్యకర్తలూ నిరాహార వ్రతం జరిపారు. కార్మికోద్యమం ప్రతిపాదిస్తున్న కోర్కెలు అన్నంగా ఒక్క కార్మికవర్గం స్వంతమేకాదనీ, అనే జాతీయావర్తకు సంబంధించిన కోర్కెలనే వాస్తవాన్ని అన్ని తరగతుల ప్రజలకు ఎరుకపరచేటందుకు ఇది ఎంతగానో దోహదపడింది. కార్మిక వర్గాన్ని, ఇతర ప్రజాతంత్ర శక్తులను సమన్వితం చేసేటందుకూ, జాతీయ సమస్యల విషయంలో కార్మికవర్గం నాయకత్వ పాత్రను వారికి నమ్మచెప్పేటందుకూ, స్వయంగా కార్మికవర్గ ఐక్యతను విస్తరించేటందుకూ యీ ఆందోళన బాగా ఉపకరించింది.

ఈ పోరాటం రెండవదశకూడా విజయవంతంగానే ముగిసింది.

తీరా మూడవదశ, పార్లమెంటు ముందు సత్యాగ్రహం జరగబోయేసరికి మతకలహాలు చెలరేగాయి. కలకత్తా, జంషెడ్‌పూర్, రూర్కెలావంటి పారిశ్రామిక కేంద్రాలు వైరం యీ కల్లోలాలకు గురయ్యాయి. ఫలితంగా ఆ ఉద్యమాన్ని అన్నటికి నిలిపించక విరిచేవి పరిస్థితి యేర్పడింది.

ఫలితాలు

ఈ ఉద్యమం ద్వారా శ్రామిక ప్రజల మౌలికమైన కోర్కెలు తీరకపోయినా ప్రాథమికమైన కొన్ని సత్ఫలితాలు కలిగాయి.

బోనస్ కమిషన్ నివేదిక సమర్పణ జరిగింది.

సూచికలను ద్యోతకం చేసిన నిపుణుల సంఘాలు తమ నివేదికలను యిచ్చాయి. బొంబాయి సూచికల్లో 21 పాయింట్లమేరకూ, అహ్మదాబాదులో 19 పాయింట్లమేరకు దగా జరిగినట్లు నిర్ధారణ గావించాయి. బొంబాయి కార్మికులకు నెలకు రు. 9.50 చొప్పున, అహ్మదాబాద్‌లో రు. 7.50 చొప్పున కరువుభత్యం పెరిగింది. ఢిల్లీ, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో బొంబాయి పద్ధతిలోనే నిపుణుల కమిటీల యేర్పాటు జరిగింది. వంటాబ్ బోర్డు పరిశ్రమలో ఓంప్రథమంగా కరువుభత్యాన్ని సూచికలతో జతపరచడం జరిగింది. స్వల్పంగా వెలుబాటు పెరిగింది.

అయితే మౌలిక సమస్యలు యథాతథంగానే, అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. ధరల పెరుగుదల నిలవరించబడలేదు. సూచికల సంస్కరణ సమూలంగా జరగలేదు. బ్యాంకుల జాతీయకరణ, ఆహార ధాన్యాల ప్రభుత్వ వర్తకం కోర్కెలు మిగిలే పోయాయి. గోరుచుట్టుపై రోకటిపోటు విధంగా ప్రభుత్వం బోనస్ కమిషన్ సిఫార్సులను పెట్టుబడిదారీవర్గం ఒత్తిడికి లొంగి వారి ప్రయోజనాలకు అనుగుణంగా తారుమారు చేసింది.

బంబ్ పోరాటాల వెల్లువ

కార్మికవర్గం మరోపారి కార్యాచరణకు ఉపక్రమించింది. జూలై – ఆగస్టు మాసాల మధ్య కేరళ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, పశ్చిమబెంగాల్, రాష్ట్రాలలోనూ, హైదరాబాద్, కోయంబత్తూర్ వంటి నగరాలలోను తిరిగి మరోపారి "బంద్"లు జరిగాయి.

జాతీయ ఆందోళనాకమిటి ఏలుబడి సమస్యరింది వివిధ రాష్ట్రాలలోనూ, వివిధ ప్రాంతాలలోనూ జరిగిన ఈ ఐక్య కార్యాచరణలలో కేంద్ర సంస్థల మధ్య సమన్వయం చెప్పుకోతగినంతగా లేకపోయినా, క్రింది స్థాయిలో వివిధ కేంద్ర సంస్థలను అనుసరించే కార్మికులు కలసి వచ్చారు. ఈ పరిణామాన్ని దృష్టిలో వుంచుకొనే అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 'భారత్ బంద్' నినాదం మివ్వటానికి తగిన తరుణం ఆసన్నమయినదనీ, ఏ ఏ విధ కేంద్ర కార్మికసంస్థలు, స్వతంత్రంగా యే కేంద్ర సంస్థకూ సంబంధం లేకుండా విడిగా వుంటున్న కార్మిక సంఘాలు, ఉద్యోగుల సమాఖ్యలను ఒక వేదికపైకి సమీకరించడం అవసరమని నిర్ణయించింది.

రాష్ట్రీయ సంగ్రామ సమితి

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అవగాహన వరైనదేనని వివయాన్ని జాతీయ స్థాయిలో సంగ్రామ సమితి యేర్పాటు నిర్ధారణ గావించింది.

1964 అక్టోబరు 14 న అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హింద్ మజ్దూర్ సంఘాయత్ కేంద్ర సంస్థల ప్రతినిధులు, మరో అరు పరిశ్రమల వారి కార్మికులు, ఉద్యోగుల సమాఖ్యల ప్రతినిధులూ కలిసి రాష్ట్రీయ సంగ్రామ సమితిని యేర్పాటు చేశారు.

ఈ సదస్సులోనే అరు కోర్కెల ప్రణాళిక ఆమోదించబడింది. జాతీయ ఆందోళన కమిటీ 11 సూత్రాల ప్రణాళికలో ప్రధాన అంశాలన్నీ ఇందులో చేర్చబడ్డాయి. సంగ్రామ సమితి "భారత్ బంద్" అవగాహనమీదకూడా ఆమోదించి, అందుకు పన్నాహాలు జరపాలని నిర్ణయించింది.

సంగ్రామ్ సమితి ప్రణాళిక

1. ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టాలి.

2. బైతాంగానికి గిట్టుబాటయ్యే విధంగా వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయం జరగాలి.

3. బ్యాంకులను జాతీయం చేయాలి.

4. సర్వత్రా కరువుభత్యాన్ని జీవనవ్యయ సూచికలతో జత పర్చాలి; దగాకోరుగానూ, లోపభూయిష్టంగానూ వున్న సూచికలను సమూలంగా పునర్వ్యవస్థీకరించాలి.

5. న్యాయమైన, హేతుబద్ధమైన బోనస్ చట్టం యేర్పాటు కావాలి.

6. అత్యవసర పరిస్థితినీ, దేశ రక్షణనిబంధనలను రద్దుచేయాలి. డిటెన్యూలను విడుదల చేయాలి

మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లలో యిప్పటికే సంగ్రామ సమితి రాష్ట్రశాఖలు ఏర్పాటైనాయి. ఇతర రాష్ట్రాలలో గూడా యిందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈ కృషిని యింకా తీవ్రతరం చేయాల్సి వుంటుంది.

భారత బంద్ విజయవంతం కార్మికవర్గ ఐక్య కార్యాచరణ యేమేరకు సాధించబడుతుందనే దానిపైనే ఆధారపడి వుంటుంది.

ఐ. యన్. టి. యు. సి. యిందుకు పూర్తిగా విముఖంగా వుంది. హింద్ మజ్దూర్ సభ, రైల్వే మెన్స్ ఫెడరేషన్ మరికొన్ని ప్రధానమైన, బలమైన పారిశ్రామిక పెద్ద సంఘాలు యీ సమితిలో చేరలేదు.

భారత్ బంద్ సఫలం కావాలంటే హింద్ మజ్దూర్ సభ, మరికొన్ని ముఖ్యమైన అఖిల భారత సమాఖ్యలను, సమితిలోనికి తీసుకొనిరాగలగాలి. లేదా కనీసం వాటిలో కార్యాచరణ సమన్వయమైనా సాధించబడాలి.

భారత్ బంద్‌వంటి దేశవ్యాపిత కార్యాచరణ సాధ్యం కావాలంటే రాష్ట్రీయ సంగ్రామ సమితి, నిర్మాణ వ్యవస్థ చాలా పెంపొందాలి.

మరో అంశాన్నిగూడా దృష్టిలో వుంచుకోవాలి. అదేమంటే, ధరలు, తిండిగింజల సరఫరాలో ఇబ్బందులు, అన్ని రాష్ట్రాలలోనూ, అన్ని ప్రాంతాలలోనూ ఒకేరీతిగా లేవు. ధరల పెరుగుదల యథాతథంగానే వున్నా తిండిగింజల సరఫరా స్థితి చాలా ప్రాంతాలలో, తాత్కాలికంగానే అయినా కొంత కుదుటపడినట్లు కనిపిస్తుంది.

ఈ అంశాలన్నింటినీ దృష్టిలోవుంచుకుంటూ భారత్ బంద్ నినాదాన్ని వాస్తవ రూపం దరింపజేసేటందుకు కార్మికోద్యమం కృషి చేయాల్సివుంది.



మే దినోత్సవాన ప్రపంచ ప్రజల నివాళు లందుకొంటున్న రోదసి విజేతలు మూర్తీభవించిన కళాఖండం

ముడిఫిలిం కేంద్రసలహా సంఘం సిఫార్సులు

ముడి ఫిల్మాలకు సంబంధించిన కేంద్ర సలహా సంఘ సమావేశం ఏప్రిల్ 22 న ఢిల్లీలో జరిగింది. ముడి ఫిల్మాలను నిల్వచేసే సినిమా నిర్మాతలకు ఫిలిం కొరత లేకుండా చేయటానికి పకాలంలో లైసెన్సులు మంజూరు చేసి, స్టాక్సు విడుదలకు సిఫారసు చేసింది.

రేడియో, సమాచారశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. పి. భగత్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశంలో ప్రదర్శనకు తగిన చిత్రాలను తయారు చేయటానికి, విదేశాలకు పంపటానికి సౌకర్యంగా తయారయ్యే చిత్రాలకు ఎగుమతుల అభివృద్ధి ఎగుమతి క్రింద కాపీలను తయారు చేయటానికి, ముడి రంగు ఫిల్ము సున్న రూపాయలలో డబ్బు పుచ్చుకోవటానికి వాప్పుకొనే దేశాలనుంచి సంపాదించి విడుదలచేసే విషయంగూడా ఈ సమావేశంలో చర్చింపబడింది. ఈ విషయాన్ని కూలంకషంగా చర్చించటానికి దీన్ని ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించడమైంది. చలనచిత్ర నిర్మాతలు తమ చిత్రాలను ఎగుమతిచేయడం ద్వారా ఆర్జించుకున్న విదేశమారక ద్రవ్యంతో ముడిరంగు ఫిల్మును దిగుమతి చేసుకోవచ్చని ఈ సమావేశంలో తెలుపబడింది. ఈ విషయంలో ప్రభుత్వానికి ఏవిధమైన అభ్యంతరము లేదు. దీన్నిచివరకే అనుమతించారు.

దేశంలో దిగుమతిచేసుకునే ముడి ఫిల్మాల పాడవుబట్టి వాటిమీద మాటికి 10 శాతం సర్చార్జి విధించబడగలదని యిటీవల వెలువడిన ప్రకటన విషయంలో చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధులు ఆందోళన వ్యక్తపరచారు. ఇలా సర్చార్జి విధించడంవలన భారత చలన చిత్రాలు విదేశమారక ద్రవ్యాన్ని అధికంగా ఆర్జించలేక పోతాయని వారు అభిప్రాయపడ్డారు.

హాకీ క్రీడపై భారత చలన చిత్రానికి బహుమతి

ఇటలీలోని కోర్టినా ది అంపెజ్జోలో 1965 మార్చి 1 నుంచి 6 వ తేదీవరకూ జరిగిన 21 వ అంతర్జాతీయ క్రీడల చలన చిత్రోత్సవ పోటీలో "మన జాతీయ క్రీడ, హాకీ" అన్న భారతదేశ చలన చిత్రానికి బహుమతి లభించింది. భారతదేశంతో సహా 20 దేశాలు ఈ పోటీలో పాల్గొన్నాయి.

జాతీయ క్రీడలశిక్షణ సంస్థపై డాక్యుమెంటరి

భారత ప్రభుత్వ ఫిల్మ్స్ డివిజను నిర్మించిన "జాతీయ క్రీడల శిక్షణసంస్థ కార్యకలాపాలు" అన్న డాక్యుమెంటరీ చిత్రం ఏప్రిల్ 23 న దేశవ్యాప్తంగా విడుదల అయింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడా శకలులకు శాస్త్రీయ పద్ధతులలో శిక్షణ యివ్వడానికి భారత ప్రభుత్వం పాటియాలాలో నెలకొల్పిన సైనంస్థ కార్యకలాపాలు ఈచిత్రంలో పొందుపరిచారు.

'రాజభక్తి'

శివశక్తి మూవీస్ వారి జానపద చిత్రానికి 'రాజభక్తి' అని నామకరణం చేశారు. ఈ చిత్రం యిప్పుడు నాలుగింట మూడు వంతులకు పైగా ముగిసింది. ఇందులో కాంతారావు యోధపాత్ర, ఏ. వి. సుబ్బారావు, రాజశ్రీ, వాణిశ్రీ, ఉదయలక్ష్మి, నాగభూషణం మొదలగువారున్నారు. కథ, సంభాషణలు · ఆదుర్తి సరసింహమూర్తి, సంగీతం : కోదండపాణి వాయ: వెంకట్, కళ: కృష్ణారావు. విడుదల తన్నీరుడియా.

సత్యశ్రీ వారి 'ప్రేమించుచూడు' చిత్రం యొక్క రీరికార్డింగు సంగీత దర్శకులు యం. సేణు పూర్తిచేస్తున్నారు.

విజ్ఞులైన తల్లిదండ్రులు కుటుంబ నియంత్రణకై కౌంటాబ్
గర్భనిరోధక మరుగుమాత్రలనే వాడుతారు.
వారకం అతి శేరళ, నమ్మకమైనవి, చౌకకు చౌక.
ఇండియా ప్రభుత్వం అధికారపూర్వకంగా అనుమతించినవి.
వాడక విధానం వివరంగా పెట్టెలోపలి కాగితంలో పేర్కొనబడింది.
స్మిత్, స్టాన్‌స్ట్రీట్ & కం., లిమిటెడ్
హైదరాబాద్ . విజయవాడ



వేసంగిలో సునాయాసంగా నడవడానికి
బాటా సాండల్సు, చెప్పులు స్టైయిలులో ఏ సీజను కా సీజను మారుతూ మీకు నచ్చేలాగు తేలిగ్గా, సదుపాయంగా చేయబడుతున్నాయి. ఒకసారి తొడిగిచూస్తే చేతలోని సదుపాయం, హాయి తెలుస్తుంది. ఈ జోళ్ల రకరకాల స్టయిల్సు మిమ్మల్ని మీరే ఆకర్షిస్తాయి. మీకు నచ్చినవాటిని బాగా సరిపోయిన జోళ్లనే ఎంచుకోగలుగుతారు.



జాన్‌సన్

కాశ్మీర్ సుందర ప్రకృతి నేపథ్యంగా ఎంతో వినోదంగా తయారైన "జాన్‌సన్" మాంచి ఖుషీగా నడుస్తుంది. తారాదత్, కాశ్మీరును దృశ్యీకరించిన పద్ధతి ఎన్నుకొన్న కోణాలు ఈస్ట్‌మన్ కలర్‌లో "అద్భు" అనిపిస్తాయి.

షమ్మీకపూర్ హీరోఅంటే కథ అడగనక్కరలేదు దానికితోడు హీరోయిన్, నృత్యంలో పేరున్న రాజశ్రీ అంటే, ఆయన హాస్యం, ఈమె లాస్యం కాశ్మీర్ ప్రకృతిలో ఎలాపుంటుందో ఆలోచించండి.

కథ ఏమీ పెద్దదికాదు సుందర్ శ్రీవాత్సవ్ (షమ్మీకపూర్) కోటీశ్వరుడు లాలాజీ (నృత్యేశ్వరకపూర్)కి రెండవ అబ్బాయి, స్పోర్ట్సులో మంచి ఉల్లాసవంతుడు, పెన్సిన్ పోటీల్లో పాల్గొనేందుకు కాశ్మీర్‌కు సుందర్, తన మిత్రుడు చింతూ (రాజేంద్రనాథ్)తో వెళ్ళాడు. అదే పోటీల్లో పాల్గొనేందుకు వెళ్ళుతున్న అమ్మాయిల జట్టుతో రైలు ప్రయాణంలోనే ప్రణయారంభం కూడా జరుగుతుంది. ఆ జట్టునాయిక స్వప్న (రాజశ్రీ)ని మన అబ్బాయిగారు ప్రేమించారు.

ఇకచూడండి ఆకాశ్మీర్‌లో ఆటలతో, పాటలతో, నృత్యాలతో, డాల్ సరస్సు విహారాలతో,

నిర్మాణం; రూహి ఫిలిమ్సు
సంభాషణలు, దర్శకత్వం } టిప్పినోనీ
వాయ : తారాదత్
పాటలు : శైలేంద్ర
సంగీతం : శంకర్, జైకిషన్
నిర్మాత : హరదీప్
కళ : శాంతిదాస్
నృత్యం : హీరాలాల్
నేపథ్యగానం: లతామంగేష్కర్, రఫీ, ఆశాభోస్లే, మన్నాడే, సుమన్.
విడుదల : విజయా
నటీనటులు : రాజశ్రీ, షమ్మీ కపూర్, నృత్యేశ్వరకపూర్, రహమాన్, శ్యామా, రాజేంద్రనాథ్ మొదలగువారు

చింతూ కోతి చేష్టల హాస్యంతో నవ్వించి నవ్వించి ఇంటర్వల్‌వరకు బలేఖుషీ చేస్తాడు.

ఆ తర్వాత కొద్దిగా కథ వుంటుంది, లాలాజీగారి పెద్దబ్బాయి మహేంద్ర సీమ (శ్యామా) అనే అమ్మాయిని ప్రేమించాడు. ఆమె గర్భవతి అవుతుంది. ఆమెను మహేంద్ర వెళ్ళగొట్టేసి కలకత్తాలో మజాలతో కాలం గడుపుతుంటాడు. అన్నను దక్కబర్చాలని సీమతో పయనిస్తున్న సుందర్‌ను స్వప్న అపార్థం చేసుకొంటుంది. అయితే అన్నను సరిచేయటంలో సుందర్ నెగ్గుతాడు. దాంతో హాయిగా సరిపోదని స్వప్నతో సంబంధాన్ని వదలుకుంటున్నలాలాజీ, ఇద్దరుఅబ్బాయిలనూవాళ్ల ప్రేమించుకొన్న అమ్మాయిలను పెండ్లి చేసేస్తాడు కోండ్రా అని పర్మిషన్ ఇచ్చేసేసరికి తో కథ అయిపోయింది.

కన్నులు విప్పుమిట్లుగొలిపే విధంగావున్న ధామాగ్రహణం, రాజశ్రీ, తదితరుల వృత్తాల స్కేటింగ్ డ్యాన్సులు షమ్మీచేష్టలు అమ్మాయిలకలు, శంకర్ – జైకిషన్‌ల సంగీతం అన్నిటికీ మూడుగంటలు ఖుషీచేసి పనందుగా యింటికి పంపిస్తాయి.

—యశోధర

"జాసన్ అండ్ ది ఆర్గో నాట్స్"

(పౌరాణిక భూత ద్వీపం)

టాడ్ అర్మ్‌స్ట్రాంగ్– జాసన్‌గాను, నాస్సీ కోవక్ – మీడియాగాను నటించిన సాహసోపేత చిత్రం. జాసన్ అండ్ ది ఆర్గో నాట్స్ ఈ నెల 29 వ తేదీన విజయవాడ శ్రీ లీలా మహల్‌లో విడుదల అయింది. గ్రీసు పురాణగాథ ఆధారంగాతీసిన ఈచిత్రంలో జాసన్ అనే గ్రీసుమోడుడు తన తండ్రి హత్య జరిగిన 20 సంవత్సరముల తర్వాత స్వంత రాజ్యమైన థెస్సాలీకి వస్తాడు. కడవు కాటకాలను నివారించే శక్తిగల బంగారపు గొర్రెతోలును పొందిస్తాడు. ఈ చిత్రాన్ని డార్లెన్ హెల్, స్కిన్నర్ నిర్మించగా, డాన్ చాసి దర్శకత్వం వహించారు. జాసన్ వీరకృత్యాలు ఇందులో ముఖ్యమైనవి.

త్వరలో రానున్న 'ఆకాశరామన్న'

"తోటలోపిల్ల కోటలోరాణి" చిత్ర నిర్మాత యు గౌరీ ప్రొడక్షన్స్‌వారు స్వీకరించి తీస్తున్న మరొక జానపదం 'ఆకాశరామన్న' చిత్రం మేనెలలో పూర్తి పిక్చర్సుద్వారా విడుదల కావచ్చు. కాంతారావు, రాజనాల, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, రాజశ్రీ, విజయలక్ష్మి, వాణిశ్రీ మొదలగువారు నటిస్తున్నారు. కథ, డైలాగులు: సంగీతం: కోదండపాణి: వాయ: వేణు, నృత్యం: ఛోప్రా, దర్శకత్వం: జి. విశ్వనాథ్.

విజయవాడ నాగార్జునసాగర్‌లో ఔట్‌డోర్ షూటింగ్ జరిగాయి.

యూనిట్ మూవీస్‌వారి "తోడూనీడా"లో రామకృష్ణ, జీజాంబరి

సినిమా

"కీలుబొమ్మలు"లో జమున

యథార్థజీవితాన్ని హృద్యంగా తెల్పిన

కీలుబొమ్మలు

గర అడు నెలలో విడుదలైన తెలుగు చిత్రాలలో, స్వష్టంగా చెప్పాలంటే "ఏవాహందంగా" తర్వాత ఇంత కథాబలం గల చిత్రం రాలేదనే చెప్పాలి. కథలంటే యథార్థాన్ని రసవంతంగా వివరించేందుకు అవసరమైన విధంగా అల్లిన ఊహాచిత్రణ, అలా మనం భావించుకొంటే, అలాంటి వాటిలో కొన్ని కొన్ని ఊహాలు, తార్కిక దృష్టికి, హేతువాదానికి నిలబడక పోవడం సంభవం. కాని ఈ కథ యిలాంటి కథగా తోడదు. ఇదిసమాజంలో జరుగుతున్న విషయాలకు ప్రతి రూపమైన రీతిలో సాగిన కథ. అందువల్లనే యథార్థత్వాన్ని చాల హెచ్చుగా సంతరించుకొని అందరినీ ఆలోచనా వలలనుచేసే శక్తికలిగివుంది.

కథా రచయిత్రి పాత్రలను మలచడంలో యథార్థ జీవితానికి సామీప్యంగా వుండటాన్ని విషయజ్ఞులు గుర్తించగలరు. మనుష్యులకు జీవితకాలంలో, ఒకానొక దశలో ఇంద్రియ ధర్మాలపై మనస్సు లగ్నంకాక తప్పదు. అలాంటి మనస్సు, బుద్ధి తలక్రిందులు చేయగలదన్న (గీత 2-67) అనుభవాన్ని గుర్తించకుండా, బ్రహ్మచర్యాశ్రమం నుండి నేరుగా సన్యాసాశ్రమానికి శాస్త్రోక్తమనుకుని వుండటం వట్టి మమ్మువ చూపటం ద్వారా జీవిత సత్యాన్ని అలక్ష్యంచేసే వేదాంతులు చాలమంది,అలాంటి పాత్రే మోహన్.

ఇదే (ఇంద్రియధర్మ) మాత్రం శ్రీలంకా పర్తిస్తుంది, కాని శ్రీ వివాహం అయ్యేవరకు- వయస్సు ఎంత ముదిరినా – శ్రేయ సంబంధం కాదు,లెగిందికే తనవంతప్పుడు సర్వసంగాసకాలంలో వివాహం కొరుకున్న పాంపిక నైపుణ్యం, ఆర్థికస్థితి వల్ల అని దుడుకుబాటు కాపు తల్లిదండ్రుల అలాసన, కన్నీరు చూడలేక పేద దారిలేక పరిస్థితులకు – కొందరి దృష్టికి విధి- "కీలుబొమ్మ" అయితే ఆ వేరం (నేరం అయితే) అపెదేనా సంఘానికి ఏమీ పాత్రలేదా? ఇలాంటి పాత్రే జానకి.

దాన్నే ఆలోచింపజేసింది ఈ కథ.

ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూటర్లు ప్రీమియర్ విలింస్‌వారు విజయవాడలో ఈ నెల 29 న పత్రికల వారికి ప్రీవ్యూ యిచ్చారు.

• • •

మోహన్ (జగ్గయ్య) వేదాంతోరణిలోపడి గృహస్థత్వంపట్ల చిన్నచూపు. ఇంద్రియ ధర్మాల సహజత్వాన్ని గుర్తించనందువల్ల వాటిపై ఏహ్యభావం, అభివృద్ధిచేసుకొంటాడు బ్రహ్మచర్యాశ్రమం నుండి నేరుగా సన్యాసాశ్రమం స్వీకరించాలనే పట్టుదలను పెంచుకొంటాడు. కాని అతనిని పెంచి పెద్దచేసిన పినతల్లి అన్నపూర్ణమ్మ (కన్నాంబ)కు ఈ వైఖరి నచ్చలేదు.

అదేపూరిలో రామశేషయ్య (గుమ్మడి) సాధారణ గృహస్థు. వెనక అనరాలేవాడు. జానకి (జమున) రాధ (వాసంతి) అయిన కూతుళ్ళు. బాగా ఈడొచ్చిన పిల్లలయినా సకాలంలో పెండ్లి చేయలేకుంటారు. దడుపు. సంప్రదాయం కల్గిన కుటుంబమైనా సలాసరంగా కట్నాలు తడిసిమోపెడుగా కొని తెచ్చే సత్తా లేనివాడు గనుక. అతనికీ,అతని భార్య తులసమ్మ (హేమలత)కూ ఆడపిల్లల పెండ్లిండ్లనివయం మహా వ్యసనంగా మారింది.

అన్నపూర్ణమ్మ (కన్నాంబ) ఐశ్వర్యవంతురాలైనా గుణ గ్రహణ పారీణ. అందుకని జానకిని మోహన్‌కు చేసుకొంటానని ఆమె తలిదండ్రులకు మాట యిస్తుంది. అయితే మోహన్ అసలే వివాహ విముఖుడు. జానకి పెండ్లికి అవసరమైనసాయం ఇవ్వడానికిష్టపడ తాదేగాని తాను చేసుకోనంటాడు. విన్నితో వాదించి తీర్థయాత్రల కెళ్లాడు.

లేక లేక కనిపించిన అళ ఇలా నిరాళ కావడంతో రామశేషయ్య తిన్నుడై. తనతో సమవయస్కుడైన శరభయ్య (లింగమూర్తి) అనే ఆయనను జానకికి చేసుకొమ్మనిలోరాడు. ఈ ముసలి పెళ్ళికి కూడ రామశేషయ్య వెయ్యిరూపాయలు అప్పుచేయక తప్పలేదు.

పరిస్థితుల చేతిలో "కీలుబొమ్మలు" గా జానకిని శరభయ్య కిచ్చారేగానిఅతనిపంచ్రుల ప్రలోభం పెల్లుబుకుతుంది. దాంతో ఆ ముసలి పెండ్లి కొడుకు అరిగి పోయాడు. కొన్నాళ్లకు

నిర్మాణం : హైదరాబాద్ మూవీస్
నిర్మాత : ఏ. గంగాధరరావు
స్క్రీన్‌ప్లే : కె. ఎస్. ప్రకాశరావు
దర్శకుడు : ఏ. ఎస్. రావు
మాటలు : డి. వి. నరసరాజు
పాటలు : ఆత్రేయ, కొసరాజు, ఆరుద్ర, నారాయణరెడ్డి
సంగీతం : కోదండపాణి
వాయ : జె. సత్యనారాయణ
కూర్పు : వీరప్ప
కళ : సూరన్న
విడుదల : ప్రీమియర్ పిక్చర్సు
నేపథ్యగానం: ఘంటసాల, పిఠాపురం నాగేశ్వరరావు, సుశీల, జమునా రాణి, జానకి.
నటీనటులు : జగ్గయ్య, గుమ్మడి, జానకి, రాజనాల, హేమలత, జీజాంబరి, చలం, పద్మనాభం, సూర్యకాంతం, లింగమూర్తి, కిరణ్, కన్నాంబ, చంద్రశేఖర్ మొదలగువారు.

అతడు 'హరీ' అనడంతో జానకి 'ఏదవ అయింది. వ్యథతో జానకి తండ్రి కూడ పోయాడు.

పరే లోకం సంగతి అడగాలా! అగ్రామంలోని జమీందారు (చంద్రశేఖర్) అనివరోజానకిని నిమానేని యున్నాడు. బాకీదారులే ఒత్తిడి చేయించారు. నెత్తిపై పీడను వేలం వేయనున్నారు.ఆ స్థితిలోజమీందారుతోలేచిపోవడానికి ఒప్పుకొని జానకి డబ్బు పుచ్చుకొంటుంది. ఆ విధంగా ఇంటిని నిలిపి, జానకి పేరు పుచ్చుకొన్నది.

అంతకు కొద్ది ముందుగానే యాత్రలనుండి తిరిగివచ్చిన మోహన్ విధవ జానకిని చూచాడేగానిచేసేదిమాత్రంఏమీలేదు. సహాయమంటే "డబ్బు" అని మాత్రమే అతనికి తెలిసినట్లుంది.

మోహన్ కురిపిన పంబందంతో రాధ పెళ్ళి జరగాల్సిందే. కాని అమ్మలక్కల పుకార్ల వల్ల అదీ తప్పిపోతుంది.

అస్థితిలో మోహన్ రాధను వివాహమాడి జీవిత యాథార్థ్యాన్ని గుర్తించాడు.

• • •

బెంగాలీ రచయిత్రి శ్రీపతి నిరుపమా దేవి రచన "అన్నపూర్ణా మందిర్" ఆధారంగా నిర్మించబడటమే ఇంత గొప్పగా కథ వుండటానికి కారణం కావచ్చు.

ఇక కథను నడిపిన తీరుకు శ్రీ కె యస్. ప్రకాశరావుగారిని అభినందించక తప్పదు.

వేలకొద్ది డబ్బు అప్పుపెట్టి మొగుళ్ళను కొనియివ్వలేని తల్లిదండ్రులు హఠాత్తుగా పరిస్థితులకు తలవంచవలసివస్తే అందులు వారిని ఏమని తప్పుపట్టగలం? కట్నం అనే దాని మూలంగా పాపిక జీవనంలో ఉప్పతిల్లుతున్న హీనాలను ఇటీవల 'పిటలమీది పెళ్ళి' చిత్రం, ఇప్పటి "కీలుబొమ్మలు" అద్భుతంగా వివరించాయి.

చేరగట్టుకున్న పెద్ద పెద్ద జానాలను పట్టుకు ద్రేస్తాని క్రియలో అనువకారిగామారే వారినిమందలించటం'కీలుబొమ్మలు'లో అదనం. సత్యభామాకృష్ణుడుగానాటకంలో రాజబాబుదరం, రంపాం రమణమ్మగా సూర్యకాంతం, ఆమె భర్తగా రమణారెడ్డి హాస్యంఅందించారు.

నరసరాజుగారి మాటలు కథా వస్తువునూ, కథనశైలినీ అనుసరించి హృద్యంగా నడిచాయి, సంగీతం పరవాలేదు.

జానకిగా జమున అందంగా ఫొటోగ్రాఫ్ అయింది. ఆమె చిలిపి చెల్లెలు రాధగా వసంతి ముద్దుగా వుంది. పెళ్ళి కాని పిల్లగా ఎంత చక్కగా నటించింది. అంతకంటే చక్కగా దుఃఖితురాలుగా, విధవగా జమున పెప్పించింది. మోహన్‌గా జగయ్య, రామశేషయ్యగా గుమ్మడి ప్రశంసా పాత్రులయ్యారు.

—యశోధర

కచ్ వ్యవహారంలో బ్రిటన్ 'శకుని' పాత్ర

వెంటనే యుద్ధవిరమణ, ఉభయపక్షాల సేనల నిష్క్రమణ జరగాలంటూ సూచన

లండన్, ఏప్రిల్ 29

కచ్-సింధు సరిహద్దులలో యుద్ధవిరమణ ప్రతిపాదనల పేరుతో మధ్యవర్తిత్వానికి దిగుతున్న బ్రిటన్ శకుని పాత్ర దరిస్తున్నది

కచ్ ప్రాంతంలోని వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని చూచనలు చేసినదని, ఆ సూచనలను ఆధారం చేసుకొని, ప్రస్తుతం భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నామని బ్రిటిష్ అధికారులు నేడు వెల్లడించారు.

సరిహద్దులలో సంఘర్షణను వెంటనే విరమించాలని, ఆ ప్రాంతంనుంచి ఉభయ పక్షాల సేనలు వయికొలగాలన్న ప్రతిపాదనను బ్రిటిష్ ప్రధాని విల్సన్ మాచిందారని తెలుస్తున్నది. (ఇచుమించు ఇదే. హాదనను పాకిస్తాన్ చేసిన విషయం పాఠకులకు తెలిసినదే.)

బ్రిటిష్ సూచనలకు భారతదేశం సుముఖంగా వున్నట్లు వెలువడుచున్న వార్తలు నిజమేనా అని పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు కామన్వెల్త్ సంబంధాలాఖ ప్రతినిధి సమాధానం చెప్పి నిరాకరించారు.

యుద్ధవిరమణకు బ్రిటను, అమెరికాల ప్రయత్నాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

కచ్ సరిహద్దులో యుద్ధవిరమణ పాటించవలసి బ్రిటన్, అమెరికాలు ప్రయత్నిస్తూనే వున్నవని, అయినా ఆ రెండు దేశాల దౌత్య ప్రతినిధులు విలేకరుల సమావేశాలు నిర్వహించగానే, విలేకరుల ప్రశ్నలకు కార్యదర్శినిగాని, విలేకరుల కార్యదర్శినిగాని, ఇంతవరకు కలుసుకోవడం లేదని అధికార ప్రతినిధి నేడిక్కడ వెల్లడించారు.

కచ్ సరిహద్దుల్లో గ్రామీణ రక్షకదళాల ఏర్పాటు

మెహసానా (గుజరాత్), ఏప్రిల్ 29

కచ్ సరిహద్దులకు సమీపంలోని బనాస్ కాంఠ ప్రాంతంలోని కొన్ని గ్రామాలకు చెందిన 500 మంది గ్రామీణులు నిన్న ఇక్కడ సమావేశమై, పాక్ దురాక్రమణ దుర్యత్నాలు ఎదుర్కొనేందుకు నిర్ణయం తీసుకున్నారు.

ప్రతి గ్రామంలోనూ రక్షకదళాలు ఏర్పరచి, గ్రామంలో పాకిస్తాన్ ఏజెంట్లు పాల్పడే రహస్య కార్యకలాపాలపట్ల అప్రమత్తతతో మెలగాలని సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి పర్యవేక్షణ నాయకుడు శ్రీ జి. జి. మెహతా అధ్యక్షత వహించారు.

పాకిస్తాన్ అతిశయోక్తి

భారత అధికార ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

నిరాన ప్రాంతమని చెప్పబడే 75 మైళ్ళ పొడవునగల ప్రాంతంలో నైరుతి దిశగామా 6 నుంచి 10 మైళ్ళ వరకూ పాక్ సేనలు చొచ్చుకొనిపోవడంవల్ల పాకిస్తాన్ చెప్పడంవూర్తిగా అతిశయోక్తి అని భారతప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకడు నేడిక్కడ చెప్పారు.

పాకిస్తాన్‌దళాలు గత రెండురోజులుగా వద్దు మణగడం మరొక దుర్యాక్రమణ దాడికి సన్నద్ధం కావడానికేనని ఆయన అన్నారు.

మార్చి 26 వ తేదీన జరిగిన పోరాటంలో పాక్ సైనికులకు తీవ్రనష్టం కలిగించిన విషయం భారత సైనికులుగాలు బియార్ బెట్ కొండపైనిలిచి వచ్చాయని కూడా చెప్పాడు. ఈ పోరాటంలోనే 8 పాక్ టాంకులను ధ్వంసం చేయడం 140 మంది పాక్ సైనికులను హతులు గావించడం జరిగిందని అన్నాడు.

మంత్రివర్గ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

కేంద్రమంత్రివర్గ అత్యవసర సమావేశం నేడు సమావేశమై కచ్ సమస్యపై బ్రిటన్, అమెరికాలు చేసిన సూచనలను పరిశీలించిన మీదట యుద్ధవిరమణపై భారత ప్రభుత్వ వైఖరిని కూర్చుకోవలసినదేనని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

సరిహద్దుల రక్షణకు మాజీ సైనికుల సన్నద్ధం

డెహ్రాడూన్, ఏప్రిల్ 28

పాకిస్తాన్ దాడులవల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితుల దృష్ట్యా దేశ రక్షణకు తమ శక్తి సామర్థ్యాలను వినియోగించుకో వలసిందిగా డెహ్రాడూన్‌లోని మాజీ సైనికులు కోరారు.

మాజీ సైనికుల సంక్షేమశాఖ మేజర్ జనరల్ షిమోదత్‌సింగ్ నేడొక ప్రకటన చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రులు ఆయా రాష్ట్రాలలో రిక్రూట్ అవ్వని సైనికోద్యోగులను సమీకరించి, దేశరక్షణకై రాష్ట్రాలలో మాజీ సైనికులు శక్తి సామర్థ్యాలను వినియోగించుకోవాలని అన్నారు.

అమెరికా కపట నాటకం

భారతదేశాన్ని జోకొట్టడానికి మరొక యత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

కచ్ - సింధు సరిహద్దులలో పాకిస్తాన్ జరుపుతున్న పైనికదర్యంను 'ఆత్మరక్షణ'కు ఉద్దేశించినదిగా అమెరికా సమర్థించడం లేదని వాషింగ్టన్‌లో అధికార ప్రతినిధి నిన్న భారత రాయబారి శ్రీ టి. కె. నెహ్రూకు తెలియజేశారు.

ఈ విషయాన్ని నేడు ఢిల్లీలో అధికార ప్రతినిధి జరిపిన పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

అమెరికా సరఫరా చేసిన ఆయుధాలను పాకిస్తాన్ కచ్ సరిహద్దులో జరుగుతున్న సంఘర్షణలలో వినియోగించడం తమ మిత్రత్వం కాదన్న సంగతి పాక్ ప్రభుత్వానికి తెలియజేశామని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి భారత రాయబారికి వివరించారట.

అమెరికన్ ఆయుధాలను పాకిస్తాన్ దురుపయోగంచేస్తే, అమెరికా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తానుచెప్పలేనని భారత ప్రభుత్వ ప్రతినిధి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పేర్కొన్నారు.

ఈ విషయంపై అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చించగలదని తాను ఆశిస్తున్నట్లు ఆ ప్రతినిధి అన్నారు.

నేడు కచ్ సరిహద్దు ప్రాంతాలలో చెదురుమదురుగా కాల్పులు సాగుతున్నవి తప్ప, మొత్తంమీద పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు చెప్పవచ్చునని ఆయన అన్నారు.

బియార్ బెట్ సమీపంలోని పాక్ సైనిక దళం కదలిక కానవస్తున్నదని కూడా ఆయన తెలిపాడు.

మరొక పెద్ద దాడికి పాక్ సేనలు సన్నద్ధం?

బియార్ బెట్ ప్రాంతంలో తాజాపరిస్థితిపై ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

బియార్‌బెట్ రంగంలో భారత బలాలపైకి తరుగుదాడి ప్రారంభించడానికి పాకిస్తాన్ సైనికులు సన్నద్ధమవుతున్న సూచనలు కానవస్తున్నవని నేడిక్కడ ఒక అధికార ప్రతినిధి వెల్లడించారు.

బియార్‌బెట్, పాయింట్ 84 అనేరెండు ప్రాంతాలు ప్రస్తుతం పాక్‌బలాల అధీనంలోనే వున్నవని ఆ ప్రతినిధి ధ్రువీకరించారు.

బిగాకోట్, నర్దార్‌గస్తీ శిఖరాలలోగల భారత బలాల మధ్య గుండె కొట్టడానికి పాక్ సేనలు చూస్తున్న మాట నిజమేనా అని విలేకరులు ప్రశ్నించగా, 'కావచ్చును' అని అధికార ప్రతినిధి సమాధానమిచ్చారు.

బియార్‌బెట్ ప్రాంతంలో పాక్ బలాలపై భారత సైనికులు ఇప్పుడు పెద్దఎత్తున కాల్పులు సాగిస్తున్నారని ఆయన వెల్లడించారు.

బియార్‌బెట్ భారతసేనల అధీనంలో నే వున్నదని, అక్కడ పోరాటం సాగటంలేదని ఆయన వివరించారు.

"ఎక్కడ మనకు సైనిక వ్యూహరీత్యా వీలుగా వుంటుందో, అక్కడ నిలబడి పోరాడాలని' ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

నిరాన గ్రామ సైన ప్రాంతంలో 70 మైళ్ళ పొడవున అరమైళ్ళనుంచి పదిమైళ్ళవరకు తమ సేనలు నైరుతి దిశగా ముందుకు చొచ్చుకుపోయి, ఆ ప్రాంతాన్నంతా ఆక్రమించాయని పాకిస్తాన్ చేస్తున్న ప్రకటన 'అతిశయోక్తులతో' కూడినదని ఆ ప్రతినిధి అన్నారు.

గుజరాత్ ప్రభుత్వంచే రక్షణ చర్యలు

అహమ్మదాబాద్, ఏప్రిల్ 29

రాష్ట్రమంతటా పౌర రక్షక దళాలను ఏర్పాటు చేసేందుకు గుజరాత్ రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక చర్యలను తీసుకుంటున్నది.

భారతదేశం తటస్థ విధానాన్ని విడనాడబోదు

శ్రీ వి. కె. కృష్ణమేనన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

"పదేళ్ళ క్రితం బాండుంగ్ సమావేశం జరిగిన నాటికన్న నేడు బాండుంగ్ స్ఫూర్తి అవసరం ఎన్నడూలేనంతగా వుంది" అని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ నేడిక్కడ జరిగిన ఆఫ్రికా-ఆసియా సంస్థీకరణ పుస్తకం ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తూ అన్నారు. సభకు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ అధ్యక్షత వహించారు. శ్రీ మీనన్ తమ ప్రసంగంలో ఇంకా ఇల్లా అన్నారు.

"బాండుంగ్ సమావేశం జరిగి పదేళ్ళయింది. ఈ పదేళ్లూ ఆ సమావేశంలో రూపొందించిన సూత్రాలనే భారతదేశం అనుసరిస్తూ వస్తూ వుంది. దాని నింత వరకు సవరించలేదు. శాంతియుత సహజీవన విధానాన్నీ, తటస్థతనూ పాటిస్తూంది. తటస్థవిధాన వ్యతిరేకులు ఏం చెప్పినా, భారతదేశం తటస్థ విధానాన్నే అనుసరిస్తుంది."

సభలో ఐక్య అరబ్బు రిపబ్లిక్, ఇండోనేషియా రాయబార కార్యాలయోద్యోగులు కూడ పాల్గొన్నారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఆసియా-ఆఫ్రికా మహాసభ సందర్భంలో మే 8-17 తేదీలలో మహా సందర్శిస్తారు.

విజయవాడలో మే దినోత్సవ కార్యక్రమం

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యాన మే 1 వ తేదీ సాయంత్రం గం. 6 లకు గాంధీనగరం న్యూఇండియా సెంటరులో

బహిరంగ సభ

రాజ్యసభలో కమ్యూనిస్టునేత నాయకులు, భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ భూపేష్ గుప్త, యితర నాయకులు ఉపన్యసిస్తారు.

ఉదయం 7 నుంచి వివిధ పేటలలో, కార్మిక సంఘ కార్యాలయాలపై పతాకావిష్కరణలు జరుగుతాయి.

మధ్యాహ్నం 2 గంటలనుండి గవర్నర్ పేట పబ్లిక్ కార్యాలయం నుండి సైకిళ్ళ ర్యాలీ.

గుంటూరులో 'మేడే' బహిరంగసభ

గుంటూరు, ఏప్రిల్ 30

మే దినోత్సవ సందర్భంగా మే 1 వ తేదీ సాయంత్రం 6 గంటలకు గుంటూరులో త్రేతి యా గ్రౌండ్సులో బహిరంగసభ జరుగుతుంది.

అధ్యక్షులు కనపర్తి నాగయ్య (ఎం. ఎల్. ఎ.) ఉపన్యసకులు: భూపేష్‌గుప్తా ఎం. పి., భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు, పీలం రాజశేఖరరెడ్డి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఎం. ఎల్. ఏ. కానసరవరా ప్రతిపక్ష నాయకులు.

మంగళగిరిలో మళ్లీ బియ్యానికి కటకట

రైసుమిల్లుల మూసివేత

మంగళగిరి, ఏప్రిల్ 29

మంగళగిరిలో బియ్యం దొరకక ప్రజలు కటకట లాడిపోతున్నారు.

ధాన్యం దిగుమతులు లేకపోవడం, మార్కెట్లలో దొరికే ధాన్యంధర గిట్టుబాటు కానందున మంగళగిరిలో రైసుమిల్లులను గత పోయిన వారంనుంచి రైసుమిల్లుల్లో కట్టివేశారు.

దొంగమార్కెట్టులో బియ్యం అరేడు కిలో రూపాయి వరకు వున్నా, అదైనా బియ్యం తగినంతగా దొరకడంలేదు. దీనివల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

లేగుంటపాడు హరిజన నాయకునిపైహత్యాప్రయత్నం

గొడ్డళ్ళు, ఈటెలతో దారికాచి జరిపిన దురాగతం

నెల్లూరు, ఏప్రిల్ 30

నెల్లూరు జిల్లా లేగుంటపాడు భూస్వాముల ముఠా 27 వ తేదీ రాత్రి దారికాచి, పంచాయతీ అధ్యక్షుని యింటికి వెళ్లుతున్న స్వర్గ పెద్దయ్య, మరో నల్గురు కార్మిక నాయకులపై కర్రలు, ఈటెలు, గొడ్డళ్ళతో దాడిచేసి తీవ్రంగా కొట్టారు. శ్రీ పెద్దయ్యను హత్య చేయాలనే సంకల్పంతో భూస్వాముల ముఠా ఈ దాడి జరిపించింది.

ఈ దాడిలో సుమారు 50 లేక 60 మంది పాల్గొన్నారు. గత 20 రోజులుగా రిజర్వు పోలీసు దళం ఊళ్లోనే వుండున్నది.

స్వర్గ సామ్యూల్, పెద్దయ్య, వట్టిరాంశేఖరు వినకలంలో పోలీసులు దాడి జరిపిన ప్రదేశానికివచ్చి, తిరిగి మళ్ళీ కొట్టకుండా అరుచేశారు.

మందాయతీ అధ్యక్షులు, కోవూరు తాలూకా కమ్యూనిస్టు నాయకులు ఆయిన శ్రీ జి రామచంద్రయ్యను, హరిజన నాయకులు శ్రీ స్వర్గ పెద్దయ్యను దుండగులు లేగుంటపాడు భూస్వాములు దాసోలంగా చెలుపుకొన్నారు పోలీస్ అధికారులు, జిల్లాకలెక్టరుకు ఈ విషయమై పదే పదే విజ్ఞప్తులుచేసినా ఇంతవరకు భూస్వాములమీద తగుచర్యలు తీసుకోవటం జరగలేదు పరిణామం ఈ గ్రామంలో పరిస్థితి విషమించుతోంది. ఉద్రిక్తత పెరుగుతోంది.

బర్మాలో బౌద్ధ భిక్షువుల అరెస్టు

చట్టవ్యతిరేక రాజకీయాలలో పాల్గొంటున్నందుకు

రంగూన్, ఏప్రిల్ 29

మతం పేరుతో దుష్ట విప్లవమైన అర్థిక, రాజకీయ కార్యక్రమాలలో పాల్గొంటున్నందుకు బర్మా విప్లవ ప్రభుత్వం నిన్న రాత్రి 92 మంది బౌద్ధ భిక్షువులను అరెస్టు చేసింది.

హోంశాఖ అదేశాలప్రకారం దేశం నలుమూలలా నిన్న పురుషులనుంచీ ఈ అరెస్టులు ప్రారంభమయాయి

మతం మాటున అర్థిక రాజకీయ తిరుగుబాట్లు. ఇతర దుష్ట విద్రోహ వ్యాపారాలూ సాగిస్తున్న కొందరు భిక్షువులు అరెస్టు చేయబడ్డారని హోంశాఖ తన ప్రకటనలో తెలుపుకొంది

"దైవభక్తి కలిగివుండడానికి అన్ని మతాలకూ హక్కువుంది. కాని మతంమాటున రాజకీయాలు నడవబోతే సహించబడదు.

"కొందరు భిక్షువులు మతంమాటున రాజకీయాలు సాగించడమేకాదు, వారిలో కొందరు పెట్టుబడిదారీ అర్థిక తిరుగుబాటుదారులకు తొత్తులుగాకూడవ్యవహరిస్తున్నారు. వారికార్యక్రమాలను విప్లవప్రభుత్వం ఉపేక్షించలేదు."

తన ప్రతిపాదనకే ఎదురు తిరిగిన నరోదమ్ సిహనౌక్

హాంకాంగ్, ఏప్రిల్ 28

కాంబోడియా విషయమై అంతర్జాతీయ సమావేశం ఇప్పుడుజరగడం "అనవసరమనీ అటువంటి సమావేశాలు కిప్పుడు "కాంబోడియా నష్టిపోయింద"నీ కాంబోడియా రాజ్యాధిపతి నరోదమ్ సిహనౌక్ ఇప్పుడు వాదిస్తున్నారు. అందువేత ఆ సమావేశాన్ని ఆహ్వానించేందుకు తాను నిరాకరించారు. ఈ విషయాన్ని పెకింగ్ రేడియో నేడు ప్రసారం చేసింది.

కాంబోడియా తాటస్థ్య రక్షణకై అంతర్జాతీయ సమావేశం జరగాలని మొదట ప్రతిపాదించినది నరోదమ్ సిహనౌక్. సోవియట్ అదుకు అంగీకరించింది. బ్రిటన్‌చేత కూడా ఒప్పించింది.

ఇంత జరిగిన తరువాత ఇప్పుడే సమావేశం అనవసరమని సిహనౌక్ ప్రకటించారు

దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపత్తిలేదనీ, థాయ్‌లాండ్‌తో తన సరిహద్దు సమస్య పరిష్కారమవ్వ పోయిందనీ, అందువల్ల కూడా ఇక అంతర్జాతీయ సమావేశం అనవసరమనీ సిహనౌక్ తన ప్రకటనలో వాదించారు. సరిస్థితి అంతకూడా మారిపోయిందికాబట్టి "ఈ సమావేశానికి కాంబోడియాపట్టుబడదని అన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఆంగ్లో అమెరికన్ ఒత్తిడికి లొంగరాదు

శ్రీ యస్. యం. జోషి ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 29

కాశ్మీరుసమస్యపై కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని స్వతంత్రంగా ప్రకటించాలి. ఈ సమస్యమీద ఆంగ్లో, అమెరికన్‌ల ఒత్తిడికి లొంగేదిలేదని వారికి కచ్చితంగా తెల్పాలని సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. యం. జోషి భారత ప్రభుత్వాన్ని కోరారు.

హిందుమజ్దూర్ సంఘాయ్ భారతీయ సమావేశానికి శ్రీ ఎస్. యం. జోషి నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

హిందు మజ్దూర్ సంఘాయ్ సోషలిస్టు పార్టీ అధ్వర్యంలో నిర్వహించబడుతూన్నది.

శ్రీ ఎస్. యం జోషి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, దేశంలోగల ప్రస్తుత పరిస్థితుల్లో మనం మనమీద తన్న ఇతరులమీద ఆధారపడి వ్యవహరించలేమని మనదేశ పార్లమెంటు త్వంమీద జరిగే ఈ దాడులను ఏకీయ మంతంగా ఎదుర్కొనాలని భారత ప్రజలకు దృఢ సంకల్పులై వున్నారని అనుకున్నారు.

తెనాలిలో బాంబు పేలుడు

తెనాలి పట్టణంలో దాదాపు పంద దుకాణాలు గత సంగళవారం అగ్నిప్రమాదంలో బూడిద అయ్యాయి.

కృష్ణాజిల్లాలో రాజకీయ పాఠశాలలు

విజయవాడ, ఏప్రిల్ 29

"కృష్ణాజిల్లాలో అయా కేంద్రాలలో జరిగే రాజకీయ పాఠశాలలను గురించి శ్రీ దాసరి నాగభూషణరావుగారు ఈ దిగువ వివరాలు ప్రకటిస్తున్నారు:

పామర్రు 9, 10, 11, తేదీలలో గుడివాడ.
" 9, 10, 11, పీసపాడు నందిగామ తాలూకా
" 13 14, 15, జగ్గయ్యపేట.
" 16, 17 18, తేదీలలో నిడమానూరు.
మే 13, 14 15, దివి తాలూకా

ఈ దిగువ సబ్జెక్టు దోరంగ బడును.

1. భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమము.
2. రాజకీయ తీర్మానం, నేటి రాజకీయ పరిస్థితులపై, జాతీయ సమితి ఏప్రిల్ తీర్మానం.
3. విద్యా సమస్యలపై తీర్మానం.
4. విద్యార్థుల సమస్యలపై తీర్మానం.

రెండవ దఫా పాఠశాలలు జూన్ మొదటి వారంలో జరుపబడును. పై పాఠశాలలకు పుస్తకాలు ఇవ్వబడును. శ్రీ యుతులు వై. వి. కృష్ణారావు, దాసరి నాగభూషణరావు, దండ్ర రామలింగయ్య, పాదేళ్ల కోదండరామయ్య, జె. యస్. ఆర్. ఆంజనేయులు గారు, అబ్బూరి వీరారామయ్యగార్లు హేలాపురం పాఠశాలలు జరిగే గ్రామాలలో చుట్టుపట్ల బహిరంగ సభలు జరుగును.

డొమినికన్‌లో అమెరికా సేన ప్రవేశం

జాతీయ శక్తుల అణచివేతకేనని న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ వెల్లడి

వాషింగ్టన్, ఏప్రిల్ 29

డొమినికన్ రిపబ్లిక్‌లో కాస్త్రో తరహా కమ్యూనిజంవ్యాపించకుండా-అధికదళం కోసం అమెరికా సైన్యాన్ని ది పారిస్ న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక నేడు వెల్లడించింది.

అమెరికా అనుకూల పైనికాధికారవర్గాన్ని అధికారం నుంచి బర్తరఫు చేయడానికి తిరుగుబాటు ప్రారంభించిన జాతీయ సైనికులను అణచి వేసుడానికే అమెరికన్ సైన్యం డొమినికన్ రిపబ్లిక్‌లో దిగవలసి వచ్చిందని పత్రిక అభిప్రాయపడింది.

తెహరాన్‌లో సమావేశం

ఇరాన్ రాజధాని తెహరాన్‌లో ఇరాన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆసియా ఆఫ్రికా దేశాల సమావేశం ఇప్పుడు జరుగుతోంది. ఈ సమావేశం ఇప్పుడు ఆఫ్రికా ఆసియా దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు పెంపొందించడానికి ఉద్దేశించినదిగా అమెరికా సరిగణించడం లేదని వాషింగ్టన్‌లో అధికార ప్రతినిధి నిన్న భారత రాయబారి శ్రీ టి. కె. నెహ్రూకు తెలియజేశారు.

ఈ విషయాన్ని నేడు ఢిల్లీలో అధికార ప్రతినిధి జరిపిన పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

అమెరికా సరఫరా చేసిన ఆయుధాలను పాకిస్తాన్ కచ్ సరిహద్దులో జరుగుతున్న సంఘర్షణలలో వినియోగించడం తమ మిత్రత్వం కాదన్న సంగతి పాక్ ప్రభుత్వానికి తెలియజేశామని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి భారత రాయబారికి వివరించారట.

అమెరికన్ ఆయుధాలను పాకిస్తాన్ దురుపయోగంచేస్తే, అమెరికా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తానుచెప్పలేనని భారత ప్రభుత్వ ప్రతినిధి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పేర్కొన్నారు.

ఈ విషయంపై అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చించగలదని తాను ఆశిస్తున్నట్లు ఆ ప్రతినిధి అన్నారు.

నేడు కచ్ సరిహద్దు ప్రాంతాలలో చెదురుమదురుగా కాల్పులు సాగుతున్నవి తప్ప, మొత్తంమీద పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు చెప్పవచ్చునని ఆయన అన్నారు.

బియార్‌బెట్ సమీపంలోని పాక్ సైనిక దళం కదలిక కానవస్తున్నదని కూడా ఆయన తెలిపాడు.

తన ప్రతిపాదనకే ఎదురు తిరిగిన నరోదమ్ సిహనౌక్

హాంకాంగ్, ఏప్రిల్ 28

కాంబోడియా విషయమై అంతర్జాతీయ సమావేశం ఇప్పుడుజరగడం "అనవసరమనీ అటువంటి సమావేశాలు కిప్పుడు "కాంబోడియా నష్టిపోయింద"నీ కాంబోడియా రాజ్యాధిపతి నరోదమ్ సిహనౌక్ ఇప్పుడు వాదిస్తున్నారు. అందువేత ఆ సమావేశాన్ని సమావేశాన్ని నిరాకరించారు. ఈ విషయాన్ని పెకింగ్ రేడియో నేడు ప్రసారం చేసింది.

కాంబోడియా తాటస్థ్య రక్షణకై అంతర్జాతీయ సమావేశం జరగాలని మొదట ప్రతిపాదించినది నరోదమ్ సిహనౌక్. సోవియట్ అదుకు అంగీకరించింది. బ్రిటన్‌చేత కూడా ఒప్పించింది.

ఇంత జరిగిన తరువాత ఇప్పుడే సమావేశం అనవసరమని సిహనౌక్ ప్రకటించారు

దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపత్తిలేదనీ, థాయ్‌లాండ్‌తో తన సరిహద్దు సమస్య పరిష్కారమవ్వ పోయిందనీ, అందువల్ల కూడా ఇక అంతర్జాతీయ సమావేశం అనవసరమనీ సిహనౌక్ తన ప్రకటనలో వాదించారు. సరిస్థితి అంతకూడా మారిపోయిందికాబట్టి "ఈ సమావేశానికి కాంబోడియాపట్టుబడదని అన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఆంగ్లో అమెరికన్ ఒత్తిడికి లొంగరాదు

శ్రీ యస్. యం. జోషి ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 29

కాశ్మీరుసమస్యపై కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని స్వతంత్రంగా ప్రకటించాలి. ఈ సమస్యమీద ఆంగ్లో, అమెరికన్‌ల ఒత్తిడికి లొంగేదిలేదని వారికి కచ్చితంగా తెల్పాలని సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. యం. జోషి భారత ప్రభుత్వాన్ని కోరారు.

హిందుమజ్దూర్ సంఘాయ్, జాతీయ సమావేశానికి శ్రీ ఎస్. యం. జోషి నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

హిందు మజ్దూర్ సంఘాయ్ సోషలిస్టు పార్టీ అధ్వర్యంలో నిర్వహించబడుతూన్నది.

శ్రీ ఎస్. యం జోషి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, దేశంలోగల ప్రస్తుత పరిస్థితుల్లో మనం మనమీద తన్న ఇతరులమీద ఆధారపడి వ్యవహరించలేమని మనదేశ పార్లమెంటు త్వంమీద జరిగే ఈ దాడులను ఏకీయ మంతంగా ఎదుర్కొనాలని భారత ప్రజ ఏకీభావి దృఢ సంకల్పులై వున్నారని అనుకున్నారు.

పాక్ దురాక్రమణను భారత్ సహించదు

డాక్టర్ల, సర్జన్ల సభలో శ్రీ శాస్త్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

పాకిస్తాను తన దూతాగాలను అక్రమించుకోవడాన్ని భారతదేశం సహించి వూరుకోదు అని నేడు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నవ్వర్ జంగ్ హాస్పిటలులో శస్త్రచికిత్సా శాఖకు ప్రారంభం జరుపుతూ హెచ్చరించారు.

"సింధు-కచ్ సరిహద్దులలో నేడు పాకిస్తాను పూనుకొన్న వలెంటిది ప్రపంచంలో మరెక్కడా జరగలేదు. సరిహద్దులాక్రమణ పాత లేదు గనక అంతర్జాతీయ సరిహద్దులనే మార్చి వేయడానికి పూనుకోవడం మరెక్కడా జరగలేదు

"ఈ విధంగా వ్యవహరించి పాకిస్తాను భారత దేశాన్ని ఒక ప్రత్యేక పరిస్థితిలో పెట్టింది. పొద్దస్తమానవరకు యుద్ధంలో చిక్కుకోకుండా వుండాలని భారతదేశంయొక్క అభిప్రాయం ఇప్పటికైనా పాకిస్తాను ఉచిత మయిన ధోరణిని అనుసరిస్తే భారతదేశం దక్కలకు వందిద్దామే. కాని, బలప్రయోగంతో సరిహద్దులు మారుస్తామంటేగాని, ఒకటి దేశాన్ని బలప్రయోగంతో ఆక్రమించుకున్నదుంటామంటేగాని సహించడం సాధ్యం కాదు.

"సరిహద్దులలో బలప్రయోగంవలన పరిణామాలు ఏలా వుంటాయో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆలోచిస్తున్నారో లేదో అను మానంగా ఉంది. పాధ్యతా రహితంగా ఇట్టి వచ్చినట్లు వ్యవహరించే వర్తనులను వెంటనే ఆపాలి. పాకిస్తాన్ అధ్యక్షుడుగా ఆ విషయాన్ని ఆయన గ్రహించడం అవసరం.

అయితే, భారతదేశం ఏలాంటి పరిస్థితి కయినాసరే సన్నద్ధమయి వుంటాయి. అటువంటి పరిస్థితి తటస్థపడితే డాక్టర్లమీద పెద్దభారం పడుతుంది. కనుక మీరంతా వర్తనూ తమ బాధ్యతలను స్వీకరించగలరని నమ్ముతున్నాను.

పరిస్థితిని డాక్టరు వర్తనూ శ్రీ శాస్త్రి విశ్వాసాన్ని హర్షధ్వనులతో వ్యక్తపరిచారు.

పట్టణాలకూ, పల్లెటూళ్ళలో హాస్పిటళ్ళలో సమన్వయం తగ్గించేందుకు మార్గాల నన్వేషించాలని, రోగులసంఖ్య పెరిగిన కొలదీ ఏహాస్పిటలులోనయినా సమన్వయ తగ్గుతుందని అంటూ శ్రీ శాస్త్రి ఇల్లా వున్నవివరాలు:

"గ్రామీణ ప్రాంతాలలో పెద్ద హాస్పిటళ్ళు లేకపోవడం వేరనే హాస్పిటళ్ళలో ఇంత ఒత్తిడి వుంటూంది అందువేత గ్రామీణ ప్రాంతాలలో పెద్ద హాస్పిటళ్ళు తెరవాలి గ్రామాలలో విద్యుదీకరణ త్వరితగతిని సాగుతున్న సందర్భంగా ఇంక ముందు ఆ పనులకు అవుతుంది.

"తర్వాత వైద్యులు కూడ తక్కువే. ఉన్నవారు కూడా గ్రామాలకు వెళ్ళడానికి విముఖత చూపుతున్నారు. అదే సమస్య. గ్రామాలలో సౌకర్యాలు లేకపోవడమూ, అక్కడకు వేస్తే వెనకాముందు చూస్తారు కలిగించే అగౌరవకారణ లేకపోవడమూ కూడ దానికి కారణం.

గ్రామీణ ప్రాంతాలలో కనీసం అరేళ్ళు పని చేయగలమనే చరకుమీద వైద్యవిద్యార్థులు కామనుకికి విద్యార్థి వేతనాల నివ్వడంవలన ఈ సమస్యను పరిష్కరించవచ్చును హెచ్చుమంది వైద్య విద్యార్థులు మధ్య తరగతులకు చెందిన వాళ్ళు. వైద్యవిద్యార్థ్యాపానికికావలసిన అప్పులు తరిచడమ వారి కంత సులువు కాదు. నాకు అటువంటి చరకులకు ఒప్పుకొనే అవకాశం దాని హెచ్చుగానే వుంటవచ్చు.

గోకవరం బస్సుస్టాండులో దారుణమైన బస్సుప్రమాదం

ఇద్దరు డ్రైవర్ల దుర్మరణం

రాజమండ్రి ఏప్రిల్ 29

గోకవరం బస్సు స్టాండులో నిన్న సాయంత్రం ఏడుగంటల వేళ జరిగిన బస్సు ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు

రాజమండ్రి నుండి ఏలేశ్వరం వెళుతున్న బస్సు గోకవరం బస్సు స్టాండులో ఆగినదని, బస్సు డ్రైవర్లు వదులుగు బస్సు స్టాండులో ఆగివున్న బస్సు ప్రక్కనే నిలబడి మాట్లాడుకొంటున్నారని, ఇంతలోకి తుని - రాజమండ్రి లారీ బస్సును నడుపుకొచ్చిన డ్రైవరు అదే డ్రైవర్లమీదుగా బస్సును తోలాడని తెలుస్తున్నది.

డ్రైవరులలో ఒకడు శ్రీ ఏ. అప్పారావు అక్కడికక్కడే దక్కని పోయాడు. మరొక డ్రైవరు శ్రీ వీరరాజు నేడు ఆసుపత్రిలో మరణించాడు.

సోవియట్ పై తిరిగి పెకింగ్ దుమారం

పెకింగ్, ఏప్రిల్ 28

వియత్నామ్‌లో అమె

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 : 50	17 : 00
మూడు మాసాలు	7 75	8 : 50
ఒక మాసం	2 : 65	2 90

మీరు చూశారా? చూడకపోతే నేడే చూడండి!!

రోజురోజూ అనేక రెట్టు ఫీట్లు చూపబడుతున్నాయి

తెనాలిలో (రత్నా టాకీస్ పద్ద)

THE GREAT EASTERN CIRCUS
The pride of Asia

NEAR RATNA TALKIES - TENALI

విదేశాలలో చైత్రయాత్ర జరిపి అనేక మన్ననలను పొందిన సర్కస్

రోజూ 2ఆటలు
సా. 6-4,
రా: 9-45.

ఆదివారం మధ్యాహ్నం 3 గంటల మ్యాటినీకలదు

- విలిబెట్టిన నీసాలపై ఏనుగు ద్వారానున్న తప్పక నడచుట.
- ఎట్టి ఆధారం లేకనే నిచ్చెనమగాలిలో విరిసి దానిపై 4గురుబాలికలు, చేయు వింతననులు
- ఒకస్త్రీ త్రాటిపైనిలి-కాలితో కన్నులను ఎగురవేసినలపైవరు వగా నిడుపుట మీదు చూచి తీరవలసిందే.

ది గ్రేట్ ఈస్టర్న్ సర్కస్

200 మంది సుందర కళాకారులసింహములు, పులులు, ఏనుగులు, ఎల్లు ఎంటు మెయి భయంకర ఆడవిమృగములమిమ్ము 3 గంటల పాటు ముగ్ధులను చేస్తాయి.

రేటు: బాక్సు (సింగిలీటీటీ) రు3/-,1వతరగతిరు.2/-, 2వ తరగతి రు. 1/-, గ్యాలరీ 0-60 పై. (8 సం॥ల లోపుపిల్లలకు కన్సెషన్ రేట్లుకలవు)

రేడియో

ఆదివారం, మే 2
శక 1887 ★ వైశాఖ 12

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం - ప్రసార విశేషాలు: 6-40 అం. వా: 6-45భక్తిరంజని బొమ్మరాజు సీతారామదాసుకృతులు వాడేవాడు: రమణమూర్తి. సూర్యారావు: 6-55 సూక్తి సుధాకర్: 7-00 తె. వా: 7-15 సంగీత క్షణ: 7-30 హై. రిలే: 7-45 సుబ్బ సంగీత్: 8-00 అం. వా: 8-15 ప్రాంజలి: 8-30 పాలవెల్లి: 9-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 వయొలిన్: 1-00 హై. రిలే: 1 40 హిం. వా. 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-00 హై. రిలే. 4-00 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 వస్తుతాంశం: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 విశ్వసంగీతం: 7-45 ఎస్. వి. జగన్నాథాచార్యులు: 8-55 వస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 లయ విన్యాసం: 9-45 లలితసంగీతం: 10-00 వయొలిన్: 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: 6-55 వి. రిలే. 7-00 తె. వా: 7-15 సంకీర్తనం-భక్తిపాటలు: 7-30 అమరవాణి 7-45 పారంగ: 8-00 అం. వా: 8-15 లలితసంగీతం: 8-30 మరాఠీ గీతలు: 9-00 బహ్రోంకేలియే: 9-30 కన్నడ గీతలు: 10-00 వర్గం (కదంబం, హిందీ): 11-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రగీతి: 1-00 రంగవలి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణసూచన, పాడేకో సుగం సంగీత్: 2-10 ఉ. వా: 2-20 బాలవినోదం: 3-00 మాధవీ ప్రొడక్షన్స్‌వారి పాండవవనవాసం (రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, తెలుగు): 4-00 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 వస్తుతాంశము: 6-20 హై. ఎ.వలె: 7-00 తె.వా: 7-15 హై.ఎ.వలె: 7-30 నగరవాణి: 8-00 ఆంగ్లమున: 8-15 చిత్రసీమ: 8-30 ఫి. రిలే: 8-45 విక లాంగ కథువులు (ప్రసంగం): 8-55 వస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా. 9-30 పుస్తకసమీక్ష (ఉర్దూ): 9-40 గ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ): 9 45 నాటిక (ఉర్దూ): 10-15 పారంగ: 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి-జన గణ మన.

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)
8-00 హై. ఎ. వలె: 8-30 పద్మా గోపాల కృష్ణన్: 9-30 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైద్రాబాద్ మాత్రమే)
మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె 2-10 వాద్యసంగీతం: 2-20 హై. ఎ. వలె. 4-00 ప్రసారసమాప్తి.

60.12మీ (4990 కిలోసై)
సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థుల కార్యక్రమం: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 వాద్యగోష్ఠి: 8.00 హై. ఎ. వలె: 9-15 ఆంగ్లమున: 9-30 సంగీతామృతం: 10-30 హై. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
(60.98 మీ (4920 కిలోసై)
ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7.15 సంగీతమంజరి, 8-00 అం. వా: 8-15 వి. ఆర్. గజలక్ష్మి: 9-15 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 10-45 అటవిడుపు: 11-45 కళారంగం: 12-00 హూమరే: 12-30 సూర్యకాంతి (తిరుచినుండి రిలే). 1-00 వాద్యగోష్ఠి: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 మధుర గీతం: 2-10 పిల్లలకు: 3-00 పైరమంగళం ఎస్. లక్ష్మీనారాయణ: 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మద్రాసు ఎ. వలె. 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 టి. ఎ. వైద్యనాథన్: 7-00 తె. వా: 7-15 క్లారినెట్: 7-30 తమిళ ప్రవంగం (తిరుచినుండి రిలే): 7-45 మ. ఎ. వలె: 8-30 వీణ: 8-55 వస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-30 పాశ్చాత్యసంగీతము: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 30

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 29-4-65న అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయబోయు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం		
		100 కి. 75 కి
నంబర్లు:	విజయవాడ	రు. 45 00 33 75
,,	కాకినాడ	45 00 33 75
,,	చిత్తూరు	45 00 33 75
అక్కుబర్లు:	విజయవాడ	39 00 29 25
,,	తాడేపల్లిగూడెం	39 00 29 25
,,	కాకినాడ	39 00 29 25
,,	అముదాలవలస	39 00 29 25
సన్నకృష్ణకాటుకలు:		
	తాడేపల్లిగూడెం	41 00 30 75
సన్నాలు:	అముదాలవలస	41 00 30 75
మొలకొలుకులు:	నెల్లూరు	46 00 34 50
మిల్లు బియ్యం		
నంబర్లు:	విజయవాడ	రు. 74 06
,,	కాకినాడ	74 06
అక్కుబర్లు:	విజయవాడ	63 00
,,	తాడేపల్లిగూడెం	63 00
,,	కాకినాడ	63 00
,,	అముదాలవలస	63 00
సన్నకృష్ణ కాటుకలు:		
,,	తాడేపల్లిగూడెం:	67 76
నంబర్లు:	చిత్తూరు	78 67
సన్నాలు:	అముదాలవలస	67 76
మొలకొలుకులు:	నెల్లూరు	74 06
పేరుశనగ		
కాయలు	విజయవాడ	76 08
,,	నంద్యాల	90 00
,,	ఆదోని	90 00
,,	విజయనగరం	86 67
పప్పు	విజయవాడ	125 00
,,	నంద్యాల	120 83
,,	ఆదోని	120 00
,,	విజయనగరం	129 33
నూనె	విజయవాడ	237 50
,,	నంద్యాల	232 50
,,	ఆదోని	227 50
,,	విజయనగరం	251 11
అపరాలు		
కందులు:	విజయవాడ	రు. 70 00
,,	గుంటూరు	73 00
,,	అముదాలవలస	—
మినుములు:	విజయవాడ	53 00
	గుంటూరు	60 00
	అముదాలవలస	57 00
పెసలు:	విజయవాడ	84 00
,,	గుంటూరు	85 00
,,	అముదాలవలస	83 87
శనగలు:	విజయవాడ	110 00
నూనెలు		
అనంతపురం	తెల్లని	—
నంద్యాల	పప్పని	59 00
బెల్లం		
హిందుపురం	మొదటిరకం	64 50
,,	మూడవరకం	47 50
చిత్తూరు	మొదటిరకం	53 65
,,	మూడవరకం	42 83
జీడిపప్పు		
పేటపాలెం	అమెరికన్‌రకం	రు. 632 00
,,	దేశవాళి	590 00
,,	ఇడ్లలు	663 60
,,	ముక్కలు	422 80
మిర్చి		
వి2 ఒకటవ రకం	గుంటూరు	165 00
వి రెండు 2వ రకం	,,	175 00
వి 2 దర్ల రకం		—
వెయ్యి		
	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	710 00	720 00
కొబ్బరికాయలు (వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ:	—	325 00
రాజమండ్రి:	220 00	290 00
పాలకొల్లు	225 00	290 00
పసుపు		
దుగ్గిరాలలో	కొమ్ములు	రు. 102 50
,,	కాస్పూరు	140 00
,,	దుంపలు	91 00
కడపలో	కొమ్ములు	109 50
,,	దుంపలు	88 00
జనపనార		
విజయనగరం	మొదటిరకం	101 81
	రెండవరకం	98 45
	మూడవరకం	91 09
అముదాలవలసలో	మొదటిరకం	—
	రెండవరకం	95 00
	మూడవరకం	92 00

ప్రాణానికి ప్రాణాన్ని అడ్డంవేసిన మైసూర్ అధ్యాపకుడు అమెరికాలో దుర్మరణం

మద్రాసు, ఏప్రిల్ 28

అమెరికాలోని లూసియానా స్టేట్ యూనివర్సిటీలో లౌకిక శాస్త్ర సహాయ అధ్యాపకుడు శ్రీ అందాని వెంకటరామ్, 8 సంవత్సరాల వయస్సు గల ఒక చెంచిటి, గుడ్డి అమెరికా బాలుని నదీ ప్రవాహం నుండి రక్షించి ఆ ప్రవాహంలో తానే కొట్టుకొని పోయిన విషాద వృత్తాంతం ఇక్కడకు తెలియవచ్చింది. భార్య, ఇద్దరు బిడ్డలు స్నేహితులతో నదీతీరానికి వెళ్ళిన శ్రీ వెంకట్రాం నదిలో బాలుడు కొట్టుకొనిపోతూ కేకలు వేస్తూండటం విని వెంటనే ఉరికి బాలుని యొడ్డుల చేతుల్లోకి నెట్టుబట్టాడు. కాని అతనికి ఈతరాదు. ప్రవాహవేగంలో వెంకట్రాం కొట్టుకొని పోయాడు. ఈయన లౌకిక కాయానికి పెన్సాన్‌లోని హాస్టన్‌లో అంత్యక్రియలు జరిగాయి.

హుస్నాబాదు బ్లాక్ గ్రామాల్లో పోలీసు దౌర్జన్యాలు

కరీంనగర్, ఏప్రిల్ 23

హుస్నాబాదు సబ్‌ఇన్‌స్పెక్టరు వీరారెడ్డి, అతని అనుచుల దౌర్జన్యం గ్రామాల్లో దినదినం మితిమీరి పోతున్నది. అతడు లంచాలకు పేరుమోసిన యస్. ఐ. ఈ మధ్య డి.యస్.పి. వచ్చి అతని లంచాల కేసులు దర్యాప్తు చేయటంవల్ల, ఈ యస్. ఐ. బ్లాకులో కాంగ్రెసు నాయకులను ఉపయోగించుకుంటూ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలపై దౌర్జన్యాలకు పూనుకొంటున్నాడు. కాంగ్రెసు సర్పంచులను, కార్యకర్తలను రెచ్చగొట్టి పార్టీకార్యకర్తలను తన్నండి, చంపండి, వాటన్నిటికి నేనున్నానని ప్రచారంచేస్తున్నాడు. నేటి 14-4-65 అంతక్రితం పేట కాంగ్రెస్ సర్పంచును, తదితర కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టి పార్టీ కార్యకర్తలపై ప్రజలపైన పగలే దాడి చేయించాడు. ప్రచారంగా ఎస్. ఐ. కి వ్యతిరేకంగా లంచాల గురించి డి. ఎస్.పి. వద్ద విన్నపం పెట్టుకున్నవారు యీ దాడికి గురి అయ్యారు. గూండాలు లాఠీలతో పార్టీ కార్యకర్తలను హింసించడం, దీంతో గ్రామ ప్రజాపీకమంతా రెచ్చిపోయి గుండాలకు వ్యతిరేకంగా విలుదేవరకు గుండాలకు పోలీసుల సహాయం రావటం. మొత్తం గ్రామంపైనబడి ప్రజలను నానా హింసల పాల్జేయటం జరిగింది. జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి వెంకటరెడ్డిని, అతని తల్లిని, భార్యను యింటిలో కొరబడి నానా విధాల హింసించటం ఇంటిలోని గొంగళ్లు, జట్టలు చెప్పులు తదితర సామాగ్రితో వెళ్ళడం జరిగింది. 14 వ తేదీ జరిగినమటనలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను 25 మందిని అరెస్టుచేసి 307 క్రింద కేసుపెట్టటం కాంగ్రెసువారిని విడిచిపెట్టడం జరిగింది. (వి. వి.)

అంతర్జాతీయసభకు అడ్డు చెప్పినందుకై సిహనోక్‌కు అభినందన

పారిస్, ఏప్రిల్ 29

కాంబోడియాపై అంతర్జాతీయసమావేశాన్ని నిరాకరించడంలో కాంబోడియా ప్రధాని ప్రిన్స్ నరోదమ్ సిహనోక్ చాల సముచితమైన దృక్పథం తీసుకొన్నారని చైనా ప్రధాని చౌ-ఎన్-లై అభినందిస్తారంటూ నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

ఘనా విదేశాంగమంత్రి కోజో టోట్సియో నాయకత్వాన చైనాకు వచ్చిన మనారాయణవార వర్గం వారికిచ్చిన విందులో చౌఎన్-లై ప్రసంగిస్తూ ఆ అభినందన పలికారు.

కాంబోడియా గురించి సమావేశం జరపడానికి అమెరికా మహా ఉబలాటం చూపుతున్నదనీ, ఆ ప్రయత్నం కాంబోడియా తూర్పాగాల అధికారాలనూ, తాటస్థ్యాన్నీ కాపాడడం కోసం గాక వియత్నామ్ ప్రజలను లొంగదీయడానికే వుద్దేశించబడిందనీ ఆయన తన వుపన్యాసంలో అన్నారు.

ఏది ఎందుకయినా ఒక అంతర్జాతీయ సమావేశంలో సైగాన్‌లోని తమ తొత్తులను దూర్చడానికై అమెరికాచేసే ప్రయత్నాలు సాగనీయరాదని ఆయన అన్నారు.

ఇండోచైనాపై అంతర్జాతీయ సమావేశం ఏది జరిగినా దక్షిణ వియత్నాం ప్రజల తరపున పాల్గొనగల ఆర్హత దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన ఒక్కదానికే వుందని ఆయన అన్నారు.

హైకోర్టు సిగరెట్లు

నిరుపమాన నాణ్యం

తయారు చేయువారు

ది వజీరుసుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్

హైదరాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)

2—5—65 నుండి బందరు - సరస్వతీ టాకీస్‌లో (మ్యాటినీతో ప్రారంభం)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొత్తపల్లి రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చుయంత్రం, విజయవాడ - 1 వద్ద ప్రచురింపబడును ఏటుకూరు బలరామమూర్తి.